THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Thursday, the 11th March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the Clock, Mr. Speaker (the Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS

STARRED QUESTIONS.

Transfer of Hosur, Gudiyatam etc. of Madras State to the Andhra State.

* 276-A.-Q.— Sri B. KRISHNAMURTHI RAO:— Will the Hon. the Chief Minister be pleased to state:

(a) whether the Andhras of Hosur, Gudiyattam, Ponneri and Tiruvalloor taluks of Madras State are anxious that the said areas are to be transferred to the Andhra State; and

(b) if so, the steps taken by the Andhra Government so far?

A—The Hon. Sri T. PRAKASAM:—The people of those areas have been anxious to become members of the Andhra State. They have been agitating for a long time. Some of them have filed memorandum before Justice Wanchoo, when he was inquiring here. Now in each area the Andhras who have been anxious to become members of the Andhra State formed committees, collected evidence and have been pressing forward to represent their case to the Boundary Commission that would be coming down, having been appointed by the Government of India.

తెలుగులో చెబుతున్నాను. మద్రాసు మొదలైన రాష్ట్రములలో ఆంధ్ర రాష్ట్రానికి సరిహద్దులలోనున్న ఆంధ్రులందరు ఆంధ్రరాష్ట్రములో

ప్రాంతాలని చాలా ఆలోచిస్తున్నారు. దానికి తగిన ప్రయత్నం అంతావారు అక్కడ చేస్తూనే వున్నారు. బౌండరీ కమిషనువారు వచ్చినప్పుడు వారితో చెప్పటానికి తగిన సాక్ష్యము అంతాకూడా వారు తయారుచేసు కుంటూ వున్నారు. ఆంధ్ర గవర్నమెంటు ఒక Special Officer ను కూడా ఏర్పాటుచేశారు. ఆయన ముందుగా బళ్లారికిపోయి అక్కడి సరిహద్దు ప్రాంతాలను పరిశీలించి, లెక్కలను సేకరించుతున్నాడు. ఆయన బళ్ళారినుంచి వచ్చిన తరువాత యితర సరిహద్దు ప్రాంతాలకు వెళుతాడు. అక్కడవున్న సరిహద్దు సంఘాలను కలుసుకొని, వాళ్లదగ్గరనుంచి తీసుకో వలసిన సమాచారాన్ని అంతా తీసుకుంటాడు. అటుతరువాత బౌండరీ కమిషను ఎదుట పెట్టటానికి తగిన ప్రయత్నంలో వున్నాడు.

Sri M. HANUMANTHA RAO:— మద్రాసు మొదలైన రాష్ట్రాలలోవున్న ఆంధ్రుల విషయం సరిహద్దు సంఘాలకు వేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అయితే ప్రధానంగా కోటిమంది ఆంధ్రు లున్న తెలంగాణాను ప్రస్తుత ఆంధ్రులను కలిపి ముక్కోటి ఆంధ్రులను విశాలాంధ్రలో ఏకంచేయాలని ఆంధ్రప్రభుత్వం States Reorganisa-tion Committee ముందుపెట్టేందుకు ప్రయత్నిస్తుందా?

The Hon. Sri T. PRAKASAM:-వారందరూ ఎంతోకాలంగా కృషిచేస్తున్నారు. బౌండరీ కమిషనువారు వచ్చినప్పుడు వారి ఎదుట సాక్ష్యములంతా పెట్టి చేయవలసిన కార్యక్రమమంతాకూడా చేస్తారు.

Sri B. KRISHNAMURTHI RAO:- అధ్యక్షా, మద్రాసు రాష్ట్రములో వుండిపోయిన తెలుగు తాలూకాలు ఆంధ్రరాష్ట్రములో చేర్చడముకోసము, మరియు మైసూరు రాష్ట్రంలోవున్న కోలారుజిల్లాలో తెలుగుభాష మాట్లాడేవారు, అందరుకూడా ఆంధ్రరాష్ట్రంలో చేర్పించు కోటానికి బౌండరీ కమీషనువారువచ్చినప్పుడు యీ ప్రభుత్వం బలపరచ టానికి ప్రయత్నిస్తుందా?

The Hon. Sri T. PRAKASAM:— కోలారు, చిత్రల్‌దుర్గ ప్రాంతాలన్నియు ఆంధ్రరాష్ట్రములో తప్పకుండా చేర్చవలసిందిగా బౌండరీకమిషను వారు వచ్చినప్పుడు చెబుతాము. దాన్నిగురించి చేయ వలసిన కార్యక్రమం అంతయు తయారుచేసి, వాటిని సాధించటానికి కావలసిన చర్యఅంతా తీసుకుంటాము.

11th March 1954]

Sri D. RAMABRAHMAM: అధ్యక్షా, సేలంజిల్లాలోని హొసూరు, కృష్ణగిరి, వేంపల్లి ఫిర్కాలలో చాలామంది ఆంధ్రులున్నారు. వారిని గూడ ఆంధ్రరాష్ట్రములో చేర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే —

The Hon. Sri T. PRAKASAM:- సేలం జిల్లాలోని తెలుగు ప్రాంతాలనుగూడా చేర్చుకోవడానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నిస్తుంది. హొసూరు, కృష్ణగిరి, వేంపల్లి వగైరా ప్రాంతాలలో చాలామంది ఆంధ్రులు వున్నారు. అవన్నీ కూడా మన ఆంధ్రలోకి రావలసినవే.

Sri T. NAGI REDDI:—అధ్యక్షా, మైసూరు రాష్ట్రములోని తెలుగు ప్రాంతాలలోని స్కూళ్లలో ఇదివరకు ఎన్నో సంవత్సరాలుగా వుంటున్న తెలుగు భాష యిప్పుడు లేకుండా మైసూరు ప్రభుత్వం చేసింది. ఈ విషయంలో మన ఆంధ్రప్రభుత్వం తగు శ్రద్ధవహించి మనము ఏర్పరచుకొన్న ప్రత్యేక అధికారిని ప్రత్యేకశ్రద్ధ తీసుకొని తగు సాక్ష్యము సేకరించాలని ప్రభుత్వం ఆదేశాన్ని పంపుతుందా?

The Hon. Sri T. PRAKASAM:—మేము వీటినికూడా కమిషను దృష్టికి తెస్తాము. ఈ మధ్యనే బెంగుళూరులో సెంట్రల్ కాలేజీ సెక్షను కళాశాలలోకూడా తెలుగుభాష రద్దుచేయడం జరిగింది.

Sri C. SUBBARAYUDU :— ప్రస్తుతమున్న జనాభా లెక్కలు కొన్ని ప్రాంతాలలో తప్పుగాను, ఆంధ్రులకు అన్యాయము జరిగేటట్టుగా తయారుచేశారని బళ్లారిజిల్లాలోని తెలుగు ప్రాంతాలలోని ఆంధ్రులు చెబుతున్నారు. ఆ జనాభా లెక్కలనే ఆధారంగా తీసుకొంటారా? లేకపోతే అక్కడి ప్రాంతాలలోవున్న ఆంధ్రుల అభిప్రాయాన్ని తీసుకుంటుందా? ప్రభుత్వం అక్కడి ఆంధ్రుల అభిప్రాయం ఏ విధంగా తీసుకొంటుంది?

The Hon. Sri T. PRAKASAM:-ప్రభుత్వం అన్నివిధములా ఆలోచిస్తుంది. అన్నివిధాలా ప్రయత్నం చేస్తుంది. అసలు బళ్లారిజిల్లాలో నూరు ఏండ్లుగా రివెన్యూ లెక్కలు అన్నీగూడా తెలుగుభాషలోనే జరిగినవన్న సంగతి కనబడుచున్నది. చేయవలసిన ప్రయత్నం అంతా జరుగుతుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU :—హైదరాబాదు స్టేటును అంతా విచ్ఛిత్తుచేసి, అందులోవున్న తెలుగు ప్రాంతాలన్నికూడా బౌండరీకమిషనువారి ఎదుట పెట్టటానికి తగిన instructions ఇవ్వయు ప్రత్యేక అధికారికి ప్రభుత్వం యిస్తుందా?

The Hon. Sri T. PRAKASAM :—తప్పకుండా యిస్తుంది.

Sri M. VEERABHADRAM:—ఇప్పుడు మన రాష్ట్రానికి ఈశాన్యమూల సరిహద్దు ప్రాంతాలన్నియు ఆంధ్రరాష్ట్రంలో చేర్పించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? అంటే దక్షిణ బస్తరు ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలు ఆంధ్రరాష్ట్రములోకి చేరవలసివున్నవని బౌండరీ కమీషనుకు నచ్చచెప్పి సాధించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

The Hon. Sri T. PRAKASAM:- తప్పకుండా సాధించటానికి ఆలోచిస్తున్నది. ఈ సంగతులు అన్నికూడా కమిషనువారికి చెబుతాము.

Sri T. NAGI REDDI:—విశాలాంధ్ర ఏర్పడేలోపుగా ఉస్మానియా విశ్వవిద్యాలయములో హిందీని పాఠ్యభాషగా ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. విశాలాంధ్ర యేర్పడిన తర్వాత యే భాష పాఠ్యభాషగా వుండాలో విశాలాంధ్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని, అంతవరకూ హిందీని పాఠ్యభాషగా చేయకూడదని, ఆంధ్రప్రభుత్వం, భారత ప్రభుత్వానికి తెలియజేసిందా?

The Hon. Sri T. PRAKASAM:—ఇదేమీ కొత్తసంగతికాదే. చాలాకాలంగా వున్నసంగతే. ఈ సంగతి ఉభయరాష్ట్రాలవారూ ఆలోచిస్తూవున్నారు. ఇప్పుడు ఎవరూ కూడా ఏమి చెప్పలేని స్థితిలో ఉన్నాము.

Sri T. POTHA RAJU :—పార్టీ రాజకీయాలకు అతీతంగా, అంటే మన శాసనసభ్యులందరు, అన్ని పార్టీలవారు కలసి ఒక్కుమ్మడిగా విశాలాంధ్ర స్థాపనకొరకున్నూ, యితర రాష్ట్రాలలోవున్న ఆంధ్రప్రాంతాలు ఆంధ్రరాష్ట్రంలో చేరుటకొరకున్నూ ఏకగ్రీవంగా ఒకే అభిప్రాయాన్ని బౌండరీ కమిషనుకు తెలుపటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri T. PRAKASAM :— ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది. కాని, ఒకపక్షము తరఫునే పనిచేయడంలేదు.

Sri D. DASARADHARAMIAH NAIDU :— పొన్నూరు తాలూకాలలో పర్యటనచేస్తున్న సమయములో కొన్ని విషయాలలో మనకు కావలసిన రికార్డులు, పుస్తకాలు లేవని తెలిసింది. ఈసంగతి ప్రభుత్వానికి తెలుసునా? అటువంటి రికార్డులు కావలసివున్నట్లైతే, అవి ప్రభుత్వం సప్లయిచేస్తుందా?

The Hon. Sri T. PRAKASAM :— చేయవలసిన చర్య అంతాకూడా ప్రభుత్వం తరఫున చేయబడుతున్నది. అంతేకాక, ఎక్కడెక్కడ ఏఏ రికార్డులు వున్నవో అవన్నీకూడా జాగ్రత చేశాము. వాటిని కమిషనువారికి చూపిస్తాము. మీరుకూడా చేయవలసినపని యేమైనా వుంటే, అదికూడా చేయండి.

Sri R. SIDDANNA GOWD :— మైసూరు రాష్ట్రంలోవున్న తెలుగు ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రములోకి చేర్చవలసిందని ప్రభుత్వం కోరుతున్నప్పుడు, అదేరీతిగా ఆంధ్రరాష్ట్రంలోవున్న కన్నడ ప్రాంతాలను మైసూరు రాష్ట్రానికి యివ్వటానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా?

The Hon. Sri T. PRAKASAM :— ఈ విషయంలో ప్రతి వారికి హక్కువున్నది. సిద్దన్నగౌడుగారికి కూడా హక్కువున్నది. వారి ప్రాంతంలో కన్నడప్రాంతం వున్నది, వాటిని మైసూరులో చేర్చమని చెప్పటానికి వీరికికూడా హక్కువున్నది. ఎవరి యిష్టమువచ్చినట్లు వారు చెప్పుకోటానికి హక్కువున్నది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఇది ప్రధానమైన సమస్య...... (Interruption)

Mr. SPEAKER :— I have already allowed 12 minutes. ఇప్పటికప్పుడే చాలా time ను యీప్రశ్నపై supplementary questions యిచ్చాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ఇది చాల ప్రధానమైన సమస్య. కనుక, తక్కినవారంద

[11th March 1954

రకూ దీనిపై మార్గాలకు అవకాశము కల్పించాలని కోరుచున్నాను. దేశము తేలా యీ Boundary Commission వస్తున్నదంటే, అట్టిదికి స్థలం ఉపేక్షిస్తున్నది. ఇప్పుడు తిరుత్తణిలో అరవలు... (Interruption.)

Mr. SPEAKER :—ఇంత ఉపన్యాసం యెందుకండి. కావలిస్తే, మీరు క్లుప్తంగా ఒక ప్రశ్న వెయ్యండి. (Laughter.)

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— అధ్యక్షా, ప్రభుత్వమువారు బస్తరు ప్రాంతముగురించీ, ఒరిస్సా ఆంధ్రుల దగ్గరనుంచీ, తమిళనాడులోవుండే ఆంధ్రులదగ్గరనుంచీ, బళ్ళారిలోవుండే ఆంధ్రులదగ్గరనుంచీ, అంటే ఆయాప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చమని యింతవరకు యేయే ప్రాంతములనుంచి petitions వచ్చాయి? వాటిని పరిశీలించారా? వాటిపై enquiry చేయుటకు sub-committee ని వేస్తారా? లేక ప్రభుత్వమే స్వయంగా ఒక మెమోరాండము తయారుచేసి యివ్వదలచుకున్నారా? అని తెలుసుకోవగోరుతున్నాను.

The Hon. Sri T. PRAKASAM :— అన్ని ప్రయత్నాలను యీ ప్రభుత్వము చేస్తున్నది. స్వయంగానే తెలుసుకొను వీలున్నంత వరకు తెలుసుకొనడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. అయితే, అన్ని సంగతులు ఆలోచించుకోవాలి. అయితే, వచ్చే Boundary Commission వారివద్దనున్న scope of enquiry యెంతవరకు వుందో, దానికి తగినట్లుగా అన్నిప్రయత్నాలు చెయ్యాలి. ఇదివరకే కమిటీలు యేర్పాటు అయినవి. అంతపని చేస్తున్నారువారు. ఇకముందు కూడా, చేయవలసినదంతా చేస్తాము. వావిలాల గోపాలకృష్ణయ్యగారు వారుచెప్పేదానికి బదులు వారు వారి సంజాయిషీ అంతా ఆ అధికారులకు, కమిటీలకు యిస్తే మంచిది. అన్ని కమిటీలు యేర్పడివున్నాయి. Special Officer కూడా వెళ్ళి పనిచేస్తున్నాడు కాబట్టి, వారి దగ్గర వుండే information supply చేసి, సహాయము చేయవలసినదని కోరుతున్నాను.

11th March 1954]

Extension of Electricity to Kadiri and Penukonda Taluks.

*278-Q,—Sri T LAKSHMINARAYANA REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government have any proposal to extend electricity to Kadiri and Penukonda taluks?

The Hon. Sri N. SANJEEVA REDDI:- The answer is in the affirmative.

Sri T. NAGI REDDI :— ఈ proposal వున్నదని చెప్పారు కదా. దానిని ఆచరణలో పెట్టడానికి ఎంతకాలం సాధ్యమౌతుందని ప్రభుత్వము అనుకొంటున్నది? అందుకు వీలున్నటువంటి గ్రామములు యెన్ని? ఏయే ఫిర్కాలలో వున్నవో తెలిపెదరా ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—Consideration లో వున్నప్పుడు సాధ్యమైనంత త్వరలో ఆ కార్యక్రమానికి పూనుకుంటాము.

Sri S. VEMAYYA:—కదిరి నియోజకవర్గమునుంచి యెన్నికైన Congress Party సభ్యుడు శ్రీ ఎస్. వేమారెడ్డిగారు అక్కడకు electricity extension విషయంలో ప్రభుత్వానికి చాల విజ్ఞప్తులు పంపారు. ఆ విషయంలో వారు యెట్టి చర్యలు తీసుకొంటిరో సభవారికి తెలిపెదరా?

The Hon. Sri N. SANJEEVA REDDI:-కదిరిలో Diesel generating station నెలకొల్పడానికి ప్రభుత్వము నిర్ణయించినది. అంతేకాకుండా, యీ budget లో దానికి కావలసిన ధనము అంతా చేర్చబడినది. దానికి కేటాయించబడిన డబ్బు 7 లక్షల 45 వేలు. ఈ సంవత్సరమే అంటే 1954-55 లో పని ప్రారంభింపబడుతుంది.

Sri B. SANKARAYYA:—ఈ electricity supply చేయడములో agricultural purposes కు యెంతమంది అర్జీలు పెట్టుకున్నా త్వరగా grant చేయడములేదు. అందుచేత యీ agricultural purposes కు యెందు ప్రత్యేకముగా grant చేస్తారా ?

11th March 1954

The Hon. Sri N. SANJEEVA REDDI:—అప్పుడే మీరు కదిరికి ఒక electricity station వచ్చిందని, electricity కి అర్జీలు పెట్టుకున్నట్లు, వాటిని refuse చేసినట్లు, agricultural purposes కు sanction చేస్తారా అని మీరు అడిగితే వీటినన్నింటిని గురించి నేను యెట్లాగ చెప్పడం? Thermal station పెడదామని అనుకొంటున్నాము.

Sri C. SUBBARAYUDU:— ఈ extension యివ్వడములో నూటికి యింత ఆదాయం రావాలన్న నిబంధనలు కూడ అమలు జరిపేటట్లుగా చూడడమువల్ల కొన్ని వూళ్ళకు అవకాశము వుండడములేదు. రాయలసీములోని చిన్నచిన్న గ్రామములకు ఆ నిబంధనల ననుసరించి extension యివ్వడంలేదు. అందుచేత, యే విధంగావుండే గ్రామాలకు ఆ విధంగా ఆ నిబంధనలను అవసరము వచ్చినపుడు సడలించడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా?

The Hon. Sri. N. SANJEEVA REDDI:— అటువంటి నిబంధనలను సడలించడానికి ఆలోచించకపోతే, అంతే సడలించినందు వల్లనే కదిరిలో Diesel generating station పెట్టడానికి ప్రభుత్వము ఆలోచించినది. కాబట్టి యీ సంవత్సరపు budget లోనే దానికి అవసరమైన డబ్బును కేటాయించినది.

Sri T. LAKSHMINARAYANA REDDI :— పెనుగొండలో యిది యేయే ప్రాంతాలలో పెట్టుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది? అక్కడ పెట్టడానికి యీ సంవత్సరము వీలవుతుందా? ఈతూరి కష్టమైతే, రాబోయే budget లో పెనుగొండలో thermal station కట్టడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఒకదాని తరువాత ఒకటి చేస్తాము. ఈతూరి కష్టమైతే, వచ్చే budget లో నైనా యేర్పాటుచేయడానికి ప్రయత్నము చేస్తాము. కనుక వచ్చే యేడు ఆ అవకాశము లభించవచ్చు.

Sri T. LAKSHMINARAYANA REDDI:— కదిరిలో Thermal generating station ప్రత్యేకంగా పెట్టబోతున్నది

ప్రభుత్వంకు మీా Congress శాసనసభ్యులు చెప్పినందునా, లేక ప్రత్యేకంగా ప్రజల అవసరాలను బట్టియా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—తమ మనస్సులో అటువంటి అభిప్రాయమున్నది. అందుకు నేను చాలా విచారిస్తున్నాను. నేను మంత్రింగా వచ్చిన యీ ఆరుమాసల లోపల వచ్చిన proposals కావు యివి. నేను మంత్రికాకముందే, శాసనసభ్యుడను కాకముందే, యిలాంటి proposals వున్నవి.

Sri B. KRISHNAMURTHI RAO:— అధ్యక్షా, మా చిత్తూరు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు తాలూకాలకు తుంగభద్ర ప్రాజెక్టునుంచి electricity తీసుకురావడానికి schemes ఏమైనా వేస్తున్నారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— రాష్ట్రంలో యింకా చాలాచాలా schemes వున్నవి. వాటినన్నింటిని గురించి [illegible] చెప్పలేను. తుంగభద్ర, మాచ్‌ఖండ్ అన్నిటిని గురించి ప్రశ్నలు అడుగుతే, వాటికి కావలసిన సమగ్రమైన information యివ్వలేము. కాని, యిప్పుడు పెనుగొండస్కీముకు గురించి అవసరమైన information మాత్రమే తెప్పించాను. అంతేకాని అన్నిటిని గురించి చెప్పలేము.

Sri P. PUNDARIKAKSHACHARYULU:— ఈ electricity ని extend చేయడములో దగ్గర దగ్గరగా వున్న major panchayats, minor panchayats నుంచి, అంటే వాటిగుండా తీసుకొనిపోవడానికి ప్రయత్నము చేస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— తప్పకుండా చేస్తాము. అక్కడక్కడ దగ్గరగావుండే గ్రామాలన్నిటికీ యివ్వాలనే ప్రభుత్వముయొక్క వుద్దేశ్యము.

Sri R. SIDDANNA GOWD:— Thermal station పెట్టి, పెనుగొండకు electricity supply చేస్తారా? లేక బెంగు

తూగునుంచి, మైసూరునుంచి electric power కొని, పెనుగొండకు supply చేయరా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— కదిరి విషయంలో ఈ రెండూ ఆలోచించబడినవి. మైసూరు కదిరికి దగ్గరగావున్నదనే విషయము ఆలోచించాము. అంతకన్న యీ చిన్నచిన్న stations develop చేసుకోవడం మంచిది. ఆ విధంగా కదిరిలో కూడ thermal station పెట్టడానికి ప్రభుత్వము ఆలోచించింది. కదిరిలో పెట్టినట్లుగా పెనుగొండలో కూడా ఒక డీసెల్ జనరేటింగు స్టేషను పెట్టడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

Sri T. NAGI REDDI:—ఆ Generating station యెన్ని కిలోవాటుల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయడానికి వీలవుతుందో చెప్పెదరా?

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఇప్పుడు 5, 6 గ్రామములకు మాత్రమే supply చేయ వీలవుతుంది. As it develops, we can supply to some more villages. ఇప్పుడు తాత్కాలిక ప్రయత్నంమాత్రమే చేస్తున్నాము. దీనినిబట్టి కొన్ని గ్రామాలకు మాత్రమే supply చేయబడుతుంది. దానిని ఈ సంవత్సరపు budget లోనే include అవుటకు, sanction చేశాము. ఇప్పుడు 6, 7 గ్రామాలకు supply చేయవీలవుతే, అప్పుడు 12 గ్రామాలకు పైన supply చేయ వీలవుతుంది. అందువల్ల అది ఇంకాఎక్కువ చేయడానికి వీలవుతుంది. ఇంకా, కనీసము 7, 8 గ్రామాలకు supply చేయడానికి వీలవుతుంది. As we spend money and put in bigger machinary, we will be able to supply better.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అక్కడ పెద్ద engine పెట్టి యెక్కువ గ్రామాలకు electricity supply చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అక్కడవుండే చిన్న engine తీసుకువెళ్ళి మునగాల పరగణాలలో పెట్టడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— మునగాల పరగణాలలో ఆ చిన్నయింజను పెట్టేటంత దురభిప్రాయము మన శ్రీ వెంకటేశ్వరులుగారికి యెందుకు కల్గిందో నాకు తెలియదు.

11th March 1954]

Assignment of Waste Lands.

* 279-Q;—SRI K VENKAYYA:—Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) whether the Government have any proposal to reconsider G. O. No 615 dated 21-2-1953 and the G.O. Revenue No, 1508 dated 29-5-1953 issued in relation to the assignment of waste lands to the landless poor on collection of market value and to the political sufferers; and

(b) whether a copy of the said G.Os. will be placed on the table of the House?

The Hon. Sri K. KOTI REDDI :—(a) G. O. No. 615, Revenue dated 28-2-1953 and G. O. No. 1508, Revenue dated 29-5 1953 clarify the previous orders of the Government regarding the assignment of lands to political sufferers etc. The question of modification of the existing policy of assignment of lands to the political sufferers is under the consideration of the Government.

(b) Copies of the said G. Os.[a] are placed on the table of the House.

Sri B. SANKARAYYA:— ఇప్పుడున్న G.O. ల ప్రకారం 5 ఎకరాలకు పైనవున్న వాళ్లు ఈ బంజను భూములను ఆక్రమించకూడదనివుంది. దీన్ని అధికారులు అమలుపెట్టడం లేదు. వెంటనే 5 యెకరాలకు పైనవున్న వాళ్ళు చేసే భూములను తీసుకొని పేదవాళ్ళకు ఇస్తారా?

The Hon. Sri K. KOTI KEDDI:— Political sufferers గురించి, landless poor గురించి యిది అమల్లో వుంది. ప్రభుత్వ వుత్తరువులను కలెక్టర్లుకూడ ఆ విధంగా ఆచరిస్తున్నారు.

Sri S. VEMIAH:— ఇప్పుడు valuable lands కు market value యివ్వాలనివుంది. ఈ valuable lands అనేదానికి నిర్వచనం యిస్తారా?

(a) Vide Appendix at Page 4?0 infra.

[11th March 1954

The Hon. Sri K. KOTI REDDI :— ఇప్పుడున్న రూల్సు ప్రకారం చెప్పున్నాను. ఇప్పుడున్న నిర్వచనంప్రకారం wet lands అన్నిను, dry lands లో 100 రూపాయలకు పైన విలువచేసే వన్నిను కూడా valuable lands.

Sri P. SYAMASUNDARA RAO :— అధ్యక్షా, మొన్న బంజరుభూములు పేదలకు యివ్వాలనే తీర్మానం pass అయింది. వాటిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తాం అని చెపుతున్నది. ఈలోపున పెనాలిటీస్ వేయడం, అవి యివ్వకపోతే ఆస్తులు జప్తుచేయడం జరుగుతున్నది. ఈ బంజరు భూములగురించి ఏదో తేల్చేవరకు పెనాలిటీస్ వెయ్యడం ఆపుచేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఆక్షేపణలేని భూములైతే పరవాలేదు. ఆక్షేపణవున్న భూములైతే వాటిమీద పెనాలిటీస్ వేస్తారు. ఇప్పుడు వాట్నిగురించి యేమీచేయడానికి వీలులేదు.

Sri K. VENKAYYA:— Point of order, Sir, నేను కన్నివారాల. నాకు మాట్లాడడానికి యింతవరకు అవకాశం యివ్వలేదు. ప్రశ్న వేసినవారికి ఒక అభిప్రాయంవుంటుంది. కాబట్టి వాళ్ళకు అవకాశం యివ్వాలి అందుచేత అధ్యక్షులవారికి ఈ విషయం నేను చెప్పుకుంటున్నాను.

Mr. SPEAKER :—It is not a point of order several people like him are also waiting for an oppurtunity to put supplementary questions. Let him have some patience.

Sri M. VENKATASUBBA REDDI.— దాదాపు 20 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది కదా? ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు డబ్బుపెట్టి కొనుక్కొనే పరిస్థితిలో లేరు. కాబట్టి ఉచితంగా యిచ్చేదాన్నిగురించి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :—దీన్నిగురించి modifications యేమైనావుంటే చేయడానికి గవర్నమెంట్‌వారి ఆలోచిస్తున్నారు. దానిమీద త్వరలో ఒక తీర్మానం వస్తుంది.

Sri G. RAMA RAO:—కృష్ణాజిల్లాలో పొలుకొండ, సత్రం పాక వగైరా గ్రామాలలో చాలా కాలంనుంచి చేస్తున్నారు [illegible] రాజకీయ బాధితులకు పట్టాలిచ్చారు. [illegible] అట్లా యివ్వడం [illegible] కలిగింది. నాగుదారులను యెవిక్షన్ చేయ ప్రభుత్వం [illegible]. అట్లు యెవిక్షను చేయకుండా పట్టాలు యిచ్చిన [illegible] పొందిన రాజకీయ బాధితులు [illegible], తమను [illegible] 144 సెక్షను అమలుపరచి బదులు అన్యాయం చేయుచున్నారు. [illegible] ఈ విషయంలో యేమైనా clarification న G.O. లో చెప్పడం లేదు. ఇంత అవకతవకగా, illegal గా వున్న [illegible], అట్లా యిచ్చిన పట్టాలు రద్దుచేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI:—ఈ question నాకు అర్థంకాలేదు. ఆక్షేపణకరమైన భూముల్లో కొంతమంది [illegible] వున్నారు. ఆ భూములను వదలకుండా వుండేవాళ్ళకు యెవిక్షన్ నోటీసు యిస్తాం.

Sri G. RAMA RAO:— అధ్యక్షా. ఈ అసెంబ్లీలో [illegible] వంగా భూములు లేనివాళ్ళకు భూములు ఉచితంగా యివ్వాలని తీర్మానం pass అయింది. G.O. No. 615 ప్రకారం market value వసూలుచేయమని వుంది. తరువాత కొంత డబ్బిచ్చి [illegible]ంచాలని ఒక G.O. వుంది. అంటే యిదివరకు ఖర్చుపెట్టివుంటేనే ఆ రాజకీయ బాధితుల విషయం చర్చించబడుతుందని వుంది. అందుచేత ఈ రెండు G.O లను రద్దుచేయడానికి ప్రభుత్వానికి యేమి అభ్యంతరం వుందని అడుగుతున్నాను.

The Hon. Sri K. KOTI REDDI:— G.O. లు మార్చవలసివస్తే మారుస్తాము. Landless poor ఎవరైనావుంటే వాళ్ళ దగ్గర వసూలు చేయవలసిన అవసరం లేదు. Landless poor కాకుండా కొంచెం భాగ్యవంతులు వాళ్ళు చేసిన ఖర్చుక్రింద compensation యివ్వాలని వుంది.

Sri K. VENKAYYA:— ఇదివరకు రాజకీయ బాధితులు భూముల విషయంలో ఖర్చుపెట్టినచో compensation యివ్వాలని

ప్రంది. మొట్టమొదట ఒక సిపాయి జమేదారువుంటే అతను ఖుస్సుపెట్ట డానికి అవకాశంలేదు. అలాంటప్పుడు యిది వైరుధ్యంగా కనిపించదా అని వాటికి మనవిచేస్తున్నాను.

The Hon. Sri K. KOTI REDDI :— ఇదివరకు సిపాయి జమాదారు లేకుండావుంటే అటువంటి భూమి యివ్వడానికి ఏమీ ఆక్షేపణ వుండదు.

Sri G. RAMA RAO :— అయ్యా, మొదట ఈ పట్టాలు ఇచ్చినప్పుడు అక్కడవుండే సాగుదారులను ఆలోచించకుండా చాలాచోట్ల పట్టాలు యిచ్చారు. అక్కడవున్న వాళ్ళకు ఎవిక్షన్ నోటీసు లేకుండా యిచ్చారు. ఇలా కృష్ణాజిల్లాలోవున్న చాలా గ్రామాల్లో జరుగుతున్నది. ఆ విధంగా అక్కడవున్నవాళ్ళకు అన్యాయం జరగడంవల్ల హైకోర్టుకుకూడా పోతున్నారు. అసలు ఎవిక్షన్ నోటీసు లేకుండా ఎవరికీ యివ్వకూడదు. Illegal గా ఇచ్చిన పట్టాలను రద్దుచేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI:-ఎవిక్షన్ నోటీసులేకుండా పట్టాయిచ్చినవి యింతవరకు నానోటీసుకు రాలేదు. అటువంటి సందర్భంలో పట్టా యిచ్చివుంటే ఎవిక్షన్ మాత్రం గవర్నమెంటు చేసేదిలేదు. కోర్టుకు పోవాలని రూల్సులోవుంది. పొలిటికల్ సఫరర్సుకుమాత్రం పట్టాలేకుండా పొజిషన్ యిచ్చివున్నాం. సిపాయి జమాదారు అనుభవిస్తున్నా ఆ విధంగా పట్టాలు యిచ్చారు. ఎందుచేతనంటే అతను అనాధరైజుగా అనుభవించుకుంటున్నాడు. అందుచేత కోర్టుకుపోయి స్వాధీనం చేసోవాలని చెప్పాలి. కోర్టులుకూడా అందుకే పెట్టాం.

Sri B. KRISHNAMURTHI RAO :—అధ్యక్షా, రాజకీయ బాధితులకు, మాజీసైనికులకు I.N.A. ఆఫీసర్లకు, హరిజనులకు బంజరు భూముల పంపకము విషయాలు తీరని గడ్డు సమస్యలు. అవి ఇంకా భయంకర రూపము దాల్చకుండా అత్యవసర సమస్యగా పరిష్కారం చేస్తారా ?

The Hon. Sri. K. KOTI REDDI:—తప్పకుండా పరిష్కార చేస్తాము.

11th March 1954]

Sri P. VENKATASUBBAYYA :—హరిజనులకు యిళ్ళకు యిచ్చే స్థలాలకు మార్కెట్ విలువలో సగండబ్బు వసూలుచెయ్యాలని జి. ఒ. నెం. 1957 లో వుందిగదా. ఒక వేళ వాళ్ళు డబ్బు చెల్లించలేమంటే వారికి డబ్బుయివ్వ నక్కరలేకుండా యిప్పిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI·ఆలోచిస్తాము.

Sri C. SUBBARAYUDU :— ఇప్పుడున్న పరిస్థితేమంటే భూమిని ముందుగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా దానిని తిరిగి ఇతరులకు assign చెయ్యడంవల్ల చాలాచోట్ల తగాదాలు జరుగుతున్నాయి. కాబట్టి సదరు భూమిని యితరులకు assign చెయ్యకముందే unlawful occupier ను తొలగించి దానిని తనస్వాధీనంలో పెట్టుకుంటే ప్రభుత్వానికి ఈచిక్కులు వుండవుకదా. ఆవిధంగా ఇకముందైనా చేస్తారా.

The Hon. Sri K.KOTI REDDI :—ఇది వప్పుకోవలసిందే. ఇదివరలో ఉన్నండి ప్రభుత్వం ఆవిధంగా చెయ్యలేదు. ఇప్పుడు మన ప్రభుత్వం పట్టాలిచ్చేముందు అంతకుముందు ఆక్రమణదారును evict చేయించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఆ తరువాతే దానిని ఇతరులకిచ్చే భారాన్ని వహిస్తుంది.

Sri M. HANUMANTHA RAO : గౌ॥ మంత్రిగారు మొత్తం ఈ బంజర్ల విషయమై ఆలోచనలో వుందన్నారు. ఈరోజున మాముందు యిచ్చిన జి. ఓ. లో మార్కెట్ వాల్యూ వసూలుచెయ్యాలని, political sufferers కు భూములిచ్చే విషయము, టెంపరరీగా పట్టా యివ్వకుండా భూములిచ్చిన విషయం, అన్నీ వున్నాయి. మనం ఇక్కడ మొన్న ఆమోదించిన తీర్మానాన్ననుసరించి ప్రభుత్వం తీసుకురాబోతున్న బిల్లును దృష్టిలో పెట్టుకుని further complications రాకుండా వుండేందుకు వెనుకటి జి. ఓ. లను ఉపసంహరించడం మంచిది. దానిని చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం వెంటనే ఆవిధంగా చేస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI:—ఈ విషయం త్వరలోనే decide చేస్తాము. ఆలస్యం జరగదు.

Sri G. SATYANARAYANA :—రాజకీయ బాధితులకు

మంజూరు చేసిన భూములు సాగుచెయ్యాలనే ఉద్దేశ్యంతో యివ్వబడ్డాయి కాని ఆభూములను సాగుచెయ్యకుండా బీడుగా వుంచిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందా?

The Hon. Sri K.KOTI REDDI:–మూడు సంవత్సరాలలోపుగా సాగుచేసుకోకుండా వుంటే స్వాధీనం చేసుకోవలసినదని rules చెప్తున్నాయి. ఆమార్పు కొంత యివ్వడం అవసరమని ఆవిధంగా చేసి వుంటారు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— మూడవ సర్క్యులు ... ఓ. లో 3వ పేరాలో "Assignments in which patta has been given but possession has not been given. The Government leave it to the assignee to obtain possession of the land where any other is in unauthorised possession. These assignment are also subject to the power of revision under B. S. O. 15—18 అని వుంది

ఇది revision చేసేటప్పటికి కూడా గవర్నమెంటు పవర్ తీసుకొని ఆర్డర్లను రద్దు చెయ్యడానికి హక్కువుంది. ఈవిధంగా తగాదాలు వచ్చిన చోట occupation లేని పట్టాదార్ల పట్టాలు cancel చేసి ఎవరైతే భూమలను ఆక్రమించుకొని వున్నారో వాళ్ళకు పట్టాలు యివ్వడానికి ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri K. KOTI REDDI:—మీరు refer చేసిన B. S. O. ప్రకారం చెయ్యడానికి ప్రభుత్వానికి అధికారం వుంది కాని యిష్టము వచ్చినట్లు అధికారం చలాయించడానికి వీలులేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU:- పట్టా లేకుండా 3 సంవత్సరాలు possession లో వున్న వాళ్ళకు పట్టాలిచ్చి, పట్టాలు పొంది ఎక్కడా భూమిస్వాధీనం కాని పట్టాలు ప్రభుత్వం రద్దు చేస్తుందా?

The Hon. Sri K. KOTI REDDI:—B. S. O. ప్రకారం ప్రభుత్వానికి వీలున్నంతవరకు చేస్తారు.

11th March 1954]

Sri M. RAJESWARA RAO :— బంజరు భూముల విషయంలో ప్రభుత్వంవారు త్వరలోనే assignments చెయ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. కాని యీ లోపుగానే ఆ భూములనుంచి ఆక్రమణలో వున్నవారిని తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి యీ సమస్య పరిష్కారం అయ్యేవరకు యింత వరకు జారీచేయబడిన eviction ఆర్డర్లను ఆపుదల చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఆలోచిస్తాము. మీరు చెప్పారు కాబట్టి.

Sri B. KRISHNAMURTHI RAO :— Point of order Sir, సంవత్సరాల తరబడిని ఈసమస్యపైన ప్రశ్నలు వేస్తూ వున్నాము కదా. మా శాసనసభ్యులు కొందరు మంత్రిగారితో ఈ విషయమై వారి యింటి వద్ద చెప్పుకోడానికి అవకాశం యిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— రాత్రికి రండి. తప్పక మాట్లాడుతాను.

Mr SPEAKER :— Where is point of order in it?

Sri P. PUNDARIKAKSHACHARYULU :— మంత్రిగారింతకుముందు సెలవిస్తూ ఈ G.O. ను మార్పు చెయ్యాలని చెప్పారు. ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా వాటిని వెంటనేరద్దుచెయ్యడానికి ఆలోచిస్తోందా? అటువంటి ఆలోచనవుంటే కాస్తచెప్పండి.

The Hon. Sri K. KOTI REDDI :— సంజాయిషీ అంతా కలెక్టర్ల దగ్గరనుంచి, రెవెన్యూబోర్డునుంచి తెప్పించుకుంటున్నాము. త్వరలోనే ఈ విషయం పరిశీలిస్తాము.

Sri G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, యీ జి. ఓ. ప్రకారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మార్కెట్ వాల్యూ యివ్వమని గ్రామాలలో నోటీసులు యిచ్చారు. కొత్త ఆర్డరు పాసుచేసేలోగా ప్రభుత్వంవారు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు నోటీసులుయిచ్చి డబ్బు వసూలు చెయ్యకుండా చూస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI:— Market value విషయమై అవిధంగానే చేస్తాము.

Sri SAKA VENKATARAO:- మూడు సంవత్సరాలు గనుక రాజకీయ బాధితులకిచ్చిన భూమి ఎవరూ సాగుచెయ్యకపోతే వారి పట్టాలను రద్దుచేసి భూములను స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు. కాకినాడ తాలూకా కోరంగి ప్రాజెక్టుకు దిగువనున్న భూములు శ్రీ మొసలికంటి తిరుమలరావు వగైరాలకు యిచ్చారు. కాని వారు 3 సంవత్సరాలు దాటిపోయినా యింతవరకూ సాగుచెయ్యలేదు. కాని భూములు వారు సాగుచేస్తున్నట్లు కరణం వ్రాస్తున్నారు. వారి భూములు వెంటనే స్వాధీనం చేసుకుంటారా?

The Hon. Sri K. KOTI REDDI:— నాకు తెలిసినంత వరకు సాగుచేస్తున్నారనే అనుకుంటాను. ఒకవేళ చెయ్యకపోతే తిరిగి మీరు మాకు తెలియపరిస్తే తప్పక చర్యతీసుకుంటాము.

Sri K. MALAKONDAYYA:— అయ్యా, యిప్పుడు రాజకీయ బాధితులు హరిజనులేకాకుండా మధ్యగా మరికొందరు వచ్చారు. వారు ప్రభుత్వందగ్గర 40, 50, 90 ఎకరాలభూమి కవులుకు తీసుకుని అసెంబ్లీలో ఈమధ్యజరిగే కర్మకాండచూచి ఆ భూములకు పట్టాలుపొందడానికి ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని భూములకు పట్టాలిచ్చినట్లు కూడా తెలిసింది. ఇంతవరకు కవుళ్ళకు తీసుకున్నవారు ప్రభుత్వందగ్గర కొన్ని నిబంధనలుపెట్టి తీసుకుంటున్నారు. కాని ఆ నిబంధనలను అమలు జరపడంలేదు. వాటిని అమలుజరపకుండా తిరిగి పట్టాలకోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ కవులుదార్లను రద్దుచేసి ఆ భూములను వ్యవసాయ కూలీలకు యిప్పిస్తారా?

The Hon. Sri K. KOTI REDDI:— నాకు తెలిసినంత వరకు నేనెవరికీ యివ్వలేదు. ఎవరికీ యివ్వకూడదు.

Sri BOJJA APPALASWAMY:— బంజరు భూములన్నీ objectionable, unobjectionable భూములుగా విభజించారు. కాని గ్రామాధికార్లు అన్నిభూములు objectionable అనే అంటు

న్నారు. చిరకాలంనుంచి సాగుచేసుకునే భూములుకూడా objectionable అనే అంటున్నారు. 10 సంవత్సరాలనుంచి సాగుచేసుకొని వుంటే కూడా అమాంతంగా యిప్పుడు objectionable ఎట్లా అయిందో చెప్పడంలేదు. అవి దర్యాప్తుచేసి చిరకాలంగా నిరభ్యంతరంగా హరిజనులు సాగుచేసుకునే భూములను వాళ్ళకిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— ఏ భూములు అభ్యంతరకరమైనవో, ఏవికావో బోర్డుస్టాండింగ్ ఆర్డర్లలో నిర్వచింపబడివుంది. Tank bed lands అభ్యంతరకరమైనవని వుంది. ఇంకా పట్టణానికి ఆనుకునివున్న భూములని యిదేవిధంగా 10 categories గా వుంది. ఇవి కానివాటిలో కూడా ఫలానాభూమి అభ్యంతరకరమైనదని చెప్పడానికి కలెక్టరుకు discretion వుంది. లోగా నిరభ్యంతరకరమైనవి యిప్పుడు అభ్యంతరకరమైనవి యెట్లాఅవుతాయని కొందరు అంటారు. ఒకభాగ్యవంతుడు ఒకచోట 100 యకరాల బంజరుభూమి సేద్యంచేస్తూవుంటాడు. ఆయనకు temporary assignment యిస్తారు. ఆ 100 యకరాలలో ఒక బీదవాడు 5 యకరాలు కావాలంటాడు. అదప్పుడు objectionable అవుతుంది. అది యివ్వడానికి వీలుండదు.

Death Occurred in the Central Jail, Rajahmundry.

* 280-Q.—Sri K. PATTABHIRAMAYYA :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state :

(a) whether the Government have enquired into the death of a prisoner on the night of 3rd September, 1953 in the Central Jail, Rajahmundry ;

(b) the causes of the death ; and

(c) the action taken in the matter ?

The Hon. Sri T. VISWANATHAM.

(a) A report about the death was received.

(b) The case was one of suicide.

(c) No action was considered necessary.

ఒక మరణం విషయమై ఒక రిపోర్టువచ్చింది. అది ఆత్మహత్య అని రిపోర్టులోవున్నది. అందుచేత ప్రస్తుతం action తీసుకోవడానికి వీలులేదు. అప్పుడు అక్కడ కాపలావున్న మనుష్యులమీద enquiry జరుగుతోంది.

Sri K. PATTABHIRAMAYYA :— ఒక ఉత్తరం వ్రాసిపెట్టి చనిపోయాడు, ఆ ఉత్తరం చేరిందాండి ?

The Hon. Sri T. VISWANATHAM :— కేవలం మీరు చూసినట్లే చెప్తున్నారు ?

Sri K. PATTABHIRAMAYYA :— ఆ ఖయిదీ చనిపోయే ముందు ఒక ఉత్తరం వ్రాసి గుమ్మానికికట్టేడు. ఆ ఉత్తరం అచ్చటనున్న warders అంతా చూచినారు.. Jail Superintendent గారు కూడా చూశారు. ఆ ఉత్తరం విషయమై తగు enquiry చేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM :— ఇది 4-9-53 న జరిగింది. అది ఆత్మహత్య. ఇది జరిగి 6 నెలలు అవుతోంది. ఆ ఉత్తరం విషయం కనుక్కోమంటే కనుక్కుంటాను.

Sri K. PATTABHIRAMAYYA :— అతనికి ఒక దీర్ఘమైన వ్యాధిఉన్నది. దానికి వైద్యసౌకర్యములు సరిగా చేయకపోవడము కారణం. అసలు అతడు మదప్రాంతీయుడు అతనిది భద్రాచలము. అతని కుటుంబములోనివారు చాలా బాధపడుతున్నారని. వారికి సహాయానికి petition పెట్టుకోదలచి కాగితం అడిగితే దానిని జైలు అధికారులు ఇవ్వలేదు. అందుచేత ఆత్మహత్య చేసుకున్నాడు అన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

Mr. SPEAKER :— This is not a question.

Sri C. RAMALINGAYYA :— జైలు అధికారులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు కల్పించారేమో ఆలోచించి, వారు అలా కల్పించితే వాళ్ళమీద తగుచర్య తీసుకొంటారా ?

11th March 1954]

The Hon. Sri T. VISWANATHAM :—ఆత్మహత్య చేసుకొనే పరిస్థితులు జైలుఅధికారులు కల్పించారంటే [illegible].

Sri G. LATCHANNA :— Jail rules ప్రకారం ఆత్మహత్య చేసుకొనేదానికి అవకాశంలేదు. ఆత్మహత్యకు ఏం కారణమో ప్రభుత్వంవారు తెలియజేస్తారా ?

The Hon. Sri T. VISWANATHAM :— Convicts ఒకపెద్ద తలపాగా యిస్తారు. దానితో ఆత్మహత్య చేసుకొన్నాడు.

Sri M. VEERABHADRAM:ఆత్మహత్యకు ముఖ్యకారణం, ఆతని దీర్ఘవ్యాధికి వైద్యసౌకర్యం లేకపోవడమే అని ప్రభుత్వానికి తెలుసా?

The Hon. Sri T. VISWANATHAM:-ఈ విషయం ప్రభుత్వానికి తెలీదు. మీకు తెలుసును. Doctor ఇతనికి certificate లో దీర్ఘవ్యాధి ఉన్నట్లు యివ్వలేదు. ఇతనిని డాక్టరు చూడడం అయింది. ఇటువంటి వాళ్లని out-patient లుగా ఉంచే వైద్యం చేస్తారు. ఇతనిని ఒకసారి డాక్టరు చూడడం అయినది. తరువాత రెండురోజులకు ఈ విషయం జరిగింది. తరువాత చచ్చిపోయాడని రిపోర్టు వచ్చింది.

Sri D. LAKSHMAYYA:—Jail అధికారులు, Jailers కి తల గుడ్డలను కూడా యిస్తారాండి?

No reply.

Sir VAVILALA GOPALAKRISHNAYYA:— ఆత్మహత్య జరిగిందని అన్నారు. ఆత్మహత్య జరిగిందని చెప్పి దానిని close చేసేస్తూ, తిరిగి దానిసంగతి ఆలోచిస్తామని చెప్పడంవల్ల, ప్రభుత్వానికే ఈ విషయమై అనుమానం ఉందిఅన్నమాట. ఈ విషయమై ప్రభుత్వం సరిగా enquiry చేయిస్తారా?

The Hon. Sri T. VISWANATHAM:—వావిలాల గోపాల కృష్ణయ్యగారు పెద్దవారు అవడంవల్ల ఏమీ అనడంలేదు. ఉత్తరం విషయమై మాత్రమే ఆలోచిస్తామని చెప్పాను. అది ఆత్మహత్యే.

[11th March 1954

Ambulance Cars in the State.

* 281-Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(*a*) number of ambulance cars in the State; and

(*b*) whether they are working now?

The Hon. Sri D. SANJIVAYYA.

(*a*) Four.

(*b*) Two Ambulance Cars are now working while the remaining two are under repairs.

Sri K. V. S. PADMANABHA RAJU :—అధ్యక్షా ప్రతి తాలూకా కేంద్రంలోనూ కూడా ambulance కారులు పెట్టాలి. అలా పెట్టినట్లయితే తాలూకా ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది. ఇలా ప్రభుత్వం ambulance కార్లు తాలూకా కేంద్రములో ఉంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నారా?

The Hon. Sri D. SANJIVAYYA:—అంతా ఆలోచిస్తాముండి.

Sri C. SUBBARAYUDU:—Four Ambulance van లు ఉన్నాయన్నారు. అవి ఎక్కడెక్కడ ఏ జిల్లాలలో ఎన్నెన్ని allot చేశారో తెలియజేస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— ఒకటి అనంతపురంలో పల్లెప్రాంతాలలో medical aid కు పనిచేస్తోంది. రెండవది Mental Hospital, Visakhapatnam లోను 3 వది King George Hospital, Visakhapatnam లోను 4 వది రంపచోడవరంలో (విశాఖపట్టణం జిల్లా) పనిచేస్తున్నది.

Sri S. NARAYANAPPA:—Ambulance motor కార్లు అన్ని హాస్పిటల్సుకు ఉంటే సమపాయంగా ఉంటుంది. అన్ని హాస్పిటల్స్ లోను ఏంబులెన్సు మోటారుకార్లను ఉంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

11th March 1954]

The Hon. Sri D. SANJIVAYYA:— Ambulance కార్లే కాదు. Mobile Hospital కార్లుకూడా ఉన్నవి. అవి [illegible] ఆలోచిస్తున్నాము. కాని ప్రభుత్వంయొక్క ఆర్థికస్థితి దృష్ట్యా [illegible] వాలని చెప్పి మనవి చేస్తున్నాను.

Sri M. VEERABHADRAM:— 4 ఉన్నాయని అన్నారు. అందులో ఒకటి పనిచేయడంలేదన్నారు. ఆ పని చేయనిది విశాఖపట్టణం King George Hospital లోనిదేనా?

The Hon. Sri D. SANJIVAYYA:—దానికి [illegible] Minor repairs ఉన్నాయని జనవరి 18 వ తారీఖున ఒక report వచ్చింది. అప్పుడే repair చేయించమని ఉత్తర్వు లిచ్చాము. ఈ మధ్యనే repair అయిపోయి పనిచేస్తూ ఉంటుంది.

Sri K. KRISHNA RAO:-నెల్లూరుజిల్లా Kovur దగ్గర [illegible] వ్యాధి ప్రతిసంవత్సరం వస్తూ condition గా ఉంటుంది. అందుచేత అక్కడ ప్రజల సహాయముకొరకు Ambulance van లు అక్కడ permanent గా ఉంచడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:—కలరావ్యాధి సంవత్సరం పొడుగునా వుంటుంది. అది seasonal contagious disease. అది 2 సంవత్సరములకు ఒకసారో ఎప్పుడో 8 మాసములు ఉంటుంది. అందుకోసమని అక్కడ permanent గా Ambulance van లు, Fire Service van లు అక్కడి ప్రజలకు relief యివ్వడానికి ఉంచడం నిరర్థకమేమో అనుకుంటాను.

Sri T. NAGI REDDI:— నాలుగింటిలో 2 పనిచేస్తున్నాయి, అన్నారు. మిగతా రెండింటిలో ఒకటి repair చేయించామన్నారు. మిగతా ఒకటి ఎన్నాళ్లనుంచి repair లో ఉంది? ఎప్పుడు మీకు report వచ్చింది? అది ఎన్నాళ్లు repair లేకుండా నిలిపివేయబడింది? అని నేను అడుగుతున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA:— ఆ సమాచారం ఇక్కడలేదు. వచ్చిన తరువాత చెప్తాను.

Adult Literacy Library, Gannavaram,

* 282-Q.—Sri G. YELLAMANDA REDDY :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state :

(a) why the Government do not recognize the Adult Literacy Library, Gannavaram, Kanigiri taluk, Nellore District even after its approval and inclusion in the list of Libraries in the District as per proceedings item No. 10 dated 25-8-1952 of the Local Library Authority, Nellore ; and

(b) whether the Government will be pleased to recognize the same even now ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO.

(a) The Library is already recognised.

(b) Does not arise.

Extension Scheme of Electricity from Rayadrug to Perur Project.

* 283-Q.—Sri S. NARAYANAPPA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the extension scheme of electricity from Rayadrug to Perur Project (via) Kalyanadrug and Kambadur Panchayats has been sanctioned ;

(b) if so when the work will be executed and within what time the work will be completed ; and

(c) what the estimated amount is ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a): The answer is in the negative.

(b): and (c): Do not arise in view of the answer to clause (a)

The Hon. Sri N. SANJEEVA REDDI: కాని వేరేs upplementary questions బాధలేకుండా కొన్నివిషయాలు చెబుతాను:

రాయదుర్గం తాలూకాలో 33 K. B లైను స్థాపించేందుకు ప్రభుత్వం పూనుకుంటోంది. 1954 55 సంవత్సరంలో పూర్తిచేస్తామని అనుకుంటున్నాము. ఆకార్యక్రమం ముగించుకున్నాక కళ్యాణదుర్గం అక్కడ నుంచి విద్యుచ్ఛక్తి రావడం అనే ప్రశ్న సాధ్యం అవుతుంది. మైసూరు నుంచి ఇప్పుడు తేవడమనేది సాధ్యంకాని విషయం. మైసూరుకు దగ్గరలో వున్నంతమాత్రాన అక్కడనుంచి tap చేయడం సాధ్యంకాదు. ఆ ప్రాంతంలో పెద్దగ్రామాలు లేకపోవడంవల్ల ఆదాయం తక్కువగా వుంటుంది. అయినా ప్రభుత్వం కళ్యాణదుర్గం విద్యుచ్ఛక్తి తీసుకువచ్చే విషయం ఆలోచిస్తాం.

Sri S. NARAYANAPPA:-రాయదుర్గంలో 33 K. B. line ఏర్పాటుచేస్తాము అని ప్రభుత్వం సెలవు ఇచ్చారు. త్వరలో విద్యుచ్ఛక్తి సరఫరా చేసే విషయంలో తగినంత పరిశోధనలు త్వరగా జరిపించి investigation పూర్తిచేసి సిద్ధంగా వుంచుతారా?

The Hon. Sri N. SANJEEVA REDDI :—1954-55లోనే పూర్తి అవుతుంది. అంతగా వ్యవధిలేదు కాబట్టి కార్యక్రమం చూసుకొని వీలుఅయినంత త్వరగా వేయడానికి కృషి చేస్తాము.

Loan Applications for fertilizers in Vellore District.

* 284-Q.—Sri S. VEMAYYA :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) the number of loan applications received by the Agricultural Department in Nellore District for fertilizers ;

(*b*) the amount of money paid ;

(*c*) the number of Harijans benefitted in the matter ; and

(d) the amount paid to them (Harijans) in cash and kind ?

The Hon. Sri K. KOTI REDDI :—

(*a*): 6,895.

(b): Rs. 12,64,970 being the value of fertilizers supplied. No cash payment is made.

(c): 233.

(d). Rs. 26,201 being the value of fertilizers supplied.

Sri S. VEMAYYA :— ఇక్కడ cash బదులు manure ఇవ్వడం జరుగుతోంది సకాలంలో ఇవ్వకుండా ఆలస్యం చేసినందువల్ల సస్యాలలో బ్లాకుమార్కెట్లో అమ్మివేయడం జరుగుతోంది. సరిగ్గా manur ఇచ్చే సకాలంలో ఆయా భూములలో వేసిన మాదిరిగా వాటి అజమాయిషీ విషయం ఆలోచిస్తారా?

The Hon. Sri K. KOTI REDDI :—సరిగా ఇవ్వడం లేదనే రిపోర్టులు రానంత వరకు సకాలంలో ఇచ్చారనే అనుకోవాలి.

Sri M. VEERABHADRAM: ఇప్పుడు minimum share capital రు 1 00 లు ఉండాలేకాని రిజిష్ట్రారు తిరస్కరించిన కేసులు వున్నాయి. ప్రభుత్వానికి తెలుసునా?

Deposits for organising New Co-operative Societies.

* 285-Q.—Sri G. YELLAMANDA REDDY :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) whether it is a fact that the Government enhanced the minimum required deposit for organising new co-operative societies from Rs. 100 to Rs. 1,000;

(b) if so, why; and

(c) whether the Government will consider to reduce the minimum from Rs. 1,000 to Rs. 100?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) No, Sir. The fixing of capital in the matter of registration is done by the Registrar and not by Government. There was neither a minimum limit of Rs. 100 previously prescribed by the Registrar nor was it enhanced to Rs. 1,000.

(b) and (c): Does not arise.

11th March 1954]

The Hon. Sri D. SANJIVAYYA:—నాకు తెలియదు. నాకు తెలియచేస్తే విచారిస్తాను.

Sri C. PULLA REDDI:— మంత్రిగారు చెప్పింది [illegible] సభ్యులకు చాలా ఆశ్చర్యంగా వున్నది. మేము కూడా [illegible] కేసులు తీసుకువెళ్లాము. అప్పుడుకూడా వారు [illegible] చెప్పారు. [illegible] యంలోకూడా అలాగే జరిగింది.

The Hon. Sri D. SANJIVAYYA:— నాకు [illegible] ఆశ్చర్యంగా వున్నది. పు [illegible] పరిశీలు [illegible]. Specific గా ఏమైనా తీసుకువస్తే విచారిస్తాము.

Sri G. RAMA RAO:—హరిజనులు చాలాచోట్ల co-op r - tive society లను ఏర్పా[illegible] చేసుకునేటప్పుడు d p sit రు 500 లు వరకు కట్టాలి అని నిర్ణయిస్తున్నారు. హరిజనులు సామాన్యంగా ఇంత సొమ్ము కట్టడం చాలా కష్టం. డిపాజిట్ పిస్తము [illegible] ఏర్పాట్లు చేయడానికి పూనుకుంటారా?

The Hon. Sri D. SANJIVAYYA:— డిపాజిట్ లేదు చెప్పానుగా. Share capital సంఘానికి రు. 5. ను. 1 4 0 ఏర్పాటు చేయాల్సి వుంటుంది. Maximum, minimum అని వేరే ఏమీలేదు.

Sri K. VENKAYYA:— స్థానికంగా అధికారులపై వత్తిడి తీసుకువస్తున్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా రావడం మంచిదికాదని సలహాలు పంపిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA:— ఇప్పుడు నాదృష్టికి తీసుకువచ్చారు కాబట్టి సలహాలు యిస్తాము.

Sri N. SIVARAMI REDDI :కడప జిల్లాలో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు స్థాపించడానికి అదివరకు రు. 50 లు పేరుధనం అవసరమైతే యిప్పుడు రెండువందల రూపాయలు కావాలిఅని అంటు న్నారు. దానిని గురించి ప్రభుత్వానికి ఏమైనా తెలుసునా?

The Hon. Sri D. SANJIVAYYA :— ప్రతిజిల్లా, గ్రామం గురించి చెబుతున్నారు. ఈ విషయాన్ని నేను విచారిస్తాను.

Private candidates for S.S.L.C. Public Examination without School Study.

*286-Q.—Sri G. YELLAMANDA REDDY :—Will the Hon. the Minister for Education and Industries be pleased to State—

(a) whether the Government propose to permit private candidates to sit directly for S. S. L. C. Public Examination without school study; and

(b) if so, when and on what conditions?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :—

(a) at present members of the teaching profession are permitted to appear privately for the S. S. L. C. Public Examination subject to certain conditions; it is not advisable to extend this concession to others.

(b) the question does not arise.

Sri T. LAKSHMINARAYANA REDDI :— చాలా మంది ప్రైవేటు విద్యార్థులు బెనారెస్ పోవలసివస్తోంది. మన యూనివర్సిటీలో అటువంటి అవకాశం కలిగించేందుకు ప్రయత్నం చేయకూడదా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— చాలా విచారిస్తున్నాను. ఈ ప్రశ్న విశ్వవిద్యాలయం పరీక్షలగురించి కాదు. గవర్నమెంటు పరీక్షగురించి. మెట్రిక్యులేషన్ పరీక్ష ఆంధ్ర యూనివర్సిటీలో వున్నది. దానికి ప్రవేటుగా appear కావచ్చు. S. S. L. C. గవర్నమెంటు పరీక్ష. దాని విషయం ప్రశ్నించారు. జవాబు చెప్పాను. గౌరవనీయులైన సభ్యుడు లక్ష్మీనారాయణ రెడ్డిగారిలో confusion prevail అయినట్లున్నదని మనవిచేస్తున్నాను.

Sri T. LAKSHMINARAYANA REDDI :— ఆ ఆంధ్రా మెట్రిక్కు, మద్రాసు మెట్రిక్కు వున్నదని తెలుసును. S. S. L. C. గురించి

11th March 1954]

ప్రవేటుగా వెళ్ళడానికి అనుమతించకూడదా అని అంటున్నారు. Confusion ఏమీ లేదు.

The Hon. Sri S. B. P. PATTABHIRAMARAO :— S. S. L. C. గవర్నమెంటు పరీక్ష, మెట్రిక్యులేషన్ యూనివర్సిటీ పరీక్ష. ప్రవేటుగా దానికి వెళ్ళవచ్చును. S. S. L. C. కి teachers గాక తక్కిన వారు వెళ్ళడానికి వీలులేదని మనవి చేసాను.

Publicity given to daily newspapers by the Government-

* 277 Q.—Sri S. VEMIAH :— Will the Hon. the Chief Minister be pleased to state the "number of daily news papers to which the Government are giving their publicity ?"

The Hon. Sri T. PRAKASAM.

"The number of daily newspapers to which the Government are giving their publicity material are eleven."

"The Government do not have any list of newspapers for giving their advertisements. Advertisements are being relased to newspapers bearing in mind their circulation and also the content of the particular advertisement, the area or class of readers to whom the particular advertisement is directed."

11 దినపత్రికలకు గవర్నమెంటు publicity material ఇస్తోంది. ఇందులో advertisements యివ్వవలసిన పత్రికల list తయారుగావుంచలేదు. Advertisements ఇచ్చినప్పుడు ఆపత్రికల యొక్క సంగతి కనుక్కొని దీనినిబట్టి ఏపత్రికకు ఎక్కువ ప్రచారం జరుగుతోందో ఆలోచించి చేయబడుతుంది.

• Sri PILLALAMARRI VENKATESWARLU :— ఇపుడు మనకు మూడు దినపత్రికలు వున్నాయి- ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర. మూడింటికి సర్క్యులేషను బాగానే వుంటుంది. ఈ మూడు పత్రికలకు ఖచ్చితంగా advertisements, publicity ఇస్తాము అని చెప్పగలరా ?

[11th March 1954

The Hon. Sri T. PRAKASAM:- ఏవిధమైన బేధం లేకుండానే మేము ఏర్పరచుకున్న సిద్ధాంతాల ప్రకారం ఎట్లాచేస్తే బాగుంటుందో ఆలోచిస్తాము.

Sri VAVILALA GOPALAKRISHNIAH :— మన గవర్నమెంటు పత్రికలలో కొన్నింటికి విరాళాలు ఇస్తోందా? విరాళాలు ఇస్తే ఏ పత్రికలకు ఇస్తున్నారో తెలియ చేస్తారా?

The Hon. Sri T. PRAKASAM :— ఇది వెంటనే జవాబు యివ్వడానికి వీలులేని ప్రశ్న. వేరే ప్రశ్నవేస్తే తగినట్లుగా సంజాయిషీ యిస్తాము.

Sri K. MALAKONDAYYA :— ఇదివరకు మద్రాసు రాష్ట్రంలో ప్రస్నప్పుడు Madras Information అని ప్రభుత్వం అచ్చువేసేది. దానిని యిప్పుడు Andhra Information అంటున్నారా? లేక మన రాష్ట్రంలో తీసివేస్తారా ?

The Hon. Sri T. PRAKASAM :— తీసివేసేది ఏదీలేదు. ఎంతమట్టుకు ఎక్కువగా చేయడానికే ప్రభుత్వం అవకాశాలు చూస్తోంది.

Sri G. YELLAMANDA REDDI :— ఏర్పరచుకున్న సిద్ధాంతాల ప్రకారం యిస్తాము అన్నారు. ఏర్పరచుకున్న సిద్ధాంతాలు యేమి ? విశాలాంధ్ర వీటిక్రింద వస్తుందా ?

The Hon. Sri T. PRAKASAM :— విశాలాంధ్ర ఆ సిద్ధాంతాలక్రింద వస్తే వస్తుంది. రాకపోతే రాదు. (నవ్వు)

Sri M. HANUMANTHA RAO :— ఇదివరకు యీ విషయంలో discrimination చూపబడుతోందని భావిస్తూవచ్చాం ఈ నాడు ఆంధ్రదేశంలో అందరికి తెలిసిన దినపత్రికలు విశాలాంధ్ర, ఆంధ్ర పత్రిక, ప్రభా మూడు వున్నాయి. వాటి circulation లో తేడాలు కొద్దిగావున్నా ఆంధ్రప్రజల్లో బాగా ప్రచారంలో ఉన్నవే వాటిలో ఏవిధమైన discrimination కు అవకాశం లేకుండా చూస్తారా ?

The Hon. Sri T. PRAKASAM :— ఇదివరకు విభేదం లేకుండానే చూస్తున్నాము. భేదం చూపించవలసిన విపరీత పరిస్థితులం

ఏ పత్రికవల్లనైనా కలిగినా దానిని లెక్క చేయకుండా ప్రభుత్వం పని చేస్తోంది.

Sri M. VEERABHADRAM:— 11 వ కలు [illegible] యిస్తున్నారు అన్నారు. అందులో విశాలాంధ్ర పత్రికా లేదా? లేక పోతే కారణం ఏమిటి?

The Hon. T. PRAKASAM.— లేదని నేను అనుకోలేదు. ఇదివరకు గనుక లేకుండా వుంటే ఆలోచించి తప్పకుండా పూర్తి చేస్తాను.

Municipal Commissioners and Secretaries to the District Boadrs in the State.

* 287-Q.—Sri S. VEMIAH:—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(*a*) the number of Municipal Commissioners in the State;

(*b*) The number of Harijans out of them;

(*c*) the number of Secretaries to the District Boards;

(*d*) the number of Harijans out of them;

(*e*) the number out of them promoted as Personal Assistants to the Special Officers to the District Boards and

(*f*) whether any of them are fit for the Personal Assistant's post?

The Hon. Sri P. THIMMA REDDY.

(*a*) 35 (Thirty-five)

(*b*) One.

(*c*) Eleven.

(*d*) Nil.

(*e*) Nil.

(*f*) No.

Special Armed Police and Malabar Police in Andhra State.

*288-Q—Sri T. LAKSHMINARAYANA REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government have any proposal to reduce Special Armed Police and Malabar Police in Andhra State?

The Hon. Sri N. SANJEEVA REDDI;—There is no proposal to reduce the Special Armed Police and there is no Malabar Police force in the Andhra State.

The Welfare Fund T. B. Hospital in Nellore.

* 289-Q.—Sri K. KRISHNA RAO :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(*a*) whether it is a fact that the person authorised by the Government to admit patients into the Welfare Fund Tuberculosis Hospital, Nellore, is a private medical practitioner, running a private nursing home for tuberculosis patients in Nellore;

(*b*) the special reasons for entrusting the control over a Government Hospital in clause (a) to a private physician; and

(*c*) whether the control over admission as inpatients in the case of any Headquarters Government Hospitals in Andhra is entrusted to private medical practitioners running nursing homes in the place?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) and (b): Admission of patients into the Government Welfare Fund Tuberculosis Hospital, Nellore is regulated strictly in accordance with prescribed rules. Patients are admitted by the Sanatorium Medical Officer with reference to a waiting list prepared at the out-patient Tuberculosis Clinic, attached to the Government Hospital, Nellore, which is in charge of an Honorary Assistant Medical Officer. The waiting list of patients fit for admission is scrutinised by

the Superintendent of the Tuberculosis Hospital (District Medical Officer). The patients are admitted in the order of priority as and when beds fall vacant. The Honorary Assistant Medical Officer, is no doubt, a private practitioner. But, he works in the hospital, in the capacity of an Assistant Medical Officer attached to it and not as a private medical practitioner.

(c) The answer is in the negative.

First Grade College at Hindupur.

* 290 Q:-SRI T. LAKSHMINARAYANA REDDI:- Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government have any proposal to start a first grade college at Hindupur (Anantapur District) ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO.— The answer is in the negative.

Mr. SPEAKER.—The question hour is over. Now we shall take up the general discussion of the Budget.

GENERAL DISCUSSION OF THE BUDGET FOR 1954-1955 (contd)

Sri K. RAMAMURTHI:—అయ్యా నేను చ సు వ్ర రా ని వాడను. అందుచేత సభలో అల్లరిలేకుండా చేయించవలసిన బాధ్యత స్పీకరువారిదై యున్నదని మనవిచేసుకొనుచున్నాను. సర్వహాశములు అందరికి బోధపడులాగున చేయించవలెనని మనవిచేయుచున్నాను. పప్పల బాపునాయుడుగారు విశాఖపట్నంలో హైకోర్టుగురించి వ్యతిరేకముగా వోటుచేశారని మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే అన్ని విషయాలు బోధపడనందున, బోధపడేలాగున చేయించవలసిన బాధ్యత తమపైన వున్నది. సప్తమహాఋషులవలె మంత్రివర్గం. ఏ ప్రదేశములలో ఎక్కడ రిజర్వాయర్లు పెట్టాలో, ఎవరు తిండిలేక బాధపడుచున్నారో, ఎక్కడ త్రాగడానికి మంచితీర్థం లేక బాధపడుచున్నారో, ఎక్కడ రహదారీలు 20 సం. నుంచి మరామ్మతులు లేక నశించుచున్నవో, ఎక్కడ విద్యలేక వెనుకబడివున్నారో గమనించి తమ విధానాలను రూపొం

Sri K. Ramamurthi] [11th March 1954

[illegible]ంచాలని మనవిచేస్తున్నాను. మరెన్ని మన్యపు ప్రదేశములనుకూడ ఎన్నికైనారు. అక్కడ వున్న అటువంటి ప్రజలయొక్క బాధయేమన [illegible] మొరపెట్టుకున్నారు అక్కడ పరిస్థితిని వృద్ధిచేయడానికి మంత్రివర్గమునకు నావకాశం లేక రాలేదనుకొనుచున్నాను. (మ. సంజీవరెడ్డి గారు' వచ్చినుండి యిప్పుడు క్రొత్తగా ఆంధ్రరాష్ట్రం వుత్పన్నం అయిన తరువాత) ఆంధ్ర ప్రజలను పోషించడానికి మహానీయులు తాపత్రయము తప్పనిసరిగా పడుతున్నందుకు సంతోషిస్తున్నాను. తరువాత [illegible] ఇరికట్టడం కష్టం గనుక దీనిని విడిచిపెట్టడం మంచి [illegible]. ఏజన్సీప్రాంతమునుండి వచ్చినవాడను గనుక అక్కడ [illegible] నాకు తెలుసును. చదువురాని వాడను. విద్య లేని వాడను. నన్ను మన్నించి చిన్నచిన్న విషయాలలో కలుగజేసుకోకుండా ప్రజల కష్టాలు తొలగించాలని మనవిచేస్తున్నాను. భూత భవిష్యద్వర్తమానములు తెలిసిన సభవారికి అనేకవందనములు చేయుచున్నాను. యింతటితో విరమించుకొనుచున్నాను.

Sri G. LATCHANNA:— అధ్యక్షా, బడ్జెటుగురించి అభిప్రాయం ఒక్క మాటలో చెప్పాలంటే, సనాతనంగా వస్తున్న సంప్రదాయం అనుసరించి తయారుచేసిన బడ్జెటుగావుందిగాని! నూతన సిద్ధాంతంగాని, విధానంగాని స్పష్టంగా గ్రహించడానికి అవకాశంలేదు. ముఖ్యంగా యీ బడ్జెటు ఇందరూ వూహించినట్టు లోటుబడ్జెటు అవుతుందని అనడంలో భేదాభిప్రాయంలేదు. విశ్వనాథంగారు ఉపన్యాసంలో 3 కోట్ల రూపాయల లోటువుందని సూచించారు. కాని పత్రికల్లో లెక్కల తారుమారువల్ల 3 కోట్లరూపాయలు చూపించారనీ అసలు లోటు 4 లేక 5కోట్లవరకు వుంటుందని వ్యాఖ్యానాలుచేశారు. బడ్జెటులో యిదమిద్ధంగా వుండే విధానంలేదు. సెంట్రలు గవర్నమెంటువారు social welfare గురించి, developmentగురించి ఏవోకొన్ని గ్రాంట్సు ప్రత్యేకించివున్నారు అని చెప్పబడిందేగాని స్పష్టంగా రాష్ట్రప్రభుత్వం తనయొక్క బడ్జెటులో ముఖ్యంగా గ్రామసీమల అవసరాలకు, విద్యాసౌకర్యాలకు, వైద్య అవసరాలకు రహదారులకు, ఆరోగ్యవసతులకు, సంఘ సంస్కరణలకు యితర సమస్యలకు ఎంతెంత కేటాయించారో చూపలేదు. గ్రామ అభివృద్ధికి స్వతంత్రంసంపాదించిన నాటినుండి పల్లెసీమల పునర్నిర్మాణము కావాలని, స్వరాజ్యంకోసం పోరాటాలు సాగించినవారు [illegible]ల్లో

చెప్పుకొనేవారు యీనాడు ఏవిధాన అవలంభించారో ఒక [illegible] చెప్పబడలేదు. గ్రామసీమలయొక్క పునర్నిర్మాణాన్ని గురించి ఏమాత్రం [illegible] సూచనలు లేకపోవడం చాల శోచనీయంగా [illegible] చేస్తున్నాను.

మరొకవిషయము. ప్రత్యేకంగా మన ఇండియన్ యూనియన్ [illegible] యేరాష్ట్ర ప్రభుత్వములోకూడ నూతన సంవత్సర budget సమావేశానికి గవర్నరుగారి సందేశముపుండాలి అనే సాంప్రదాయము ప్రతిష్ఠల వస్తూవున్నది. ఈనాడు యీ సాంప్రదాయము [illegible] గా యేర్పాటైన ఆంధ్రప్రభుత్వము పాటించకపోవడము వారి ఉద్దేశము. మాకాని గవర్నర్‌గారి సందేశము లేకుండానే నూతన budget సమావేశము ప్రారంభించడము అనే క్రొత్తవిషయము తప్ప మరొక క్రొత్తవిషయము లేదని మనవిచేయవలసియున్నది. యీ budget లోటు తీర్చుకోడానికి మూడుసూచనలు చేశారు. ఒకటి నీటితీరువలమీద పన్నులు హెచ్చించడము, అభివృద్ధిపన్నులు, వ్యాపారపంటలపై పన్నులువేయుడము sales tax చట్టంలో కొంత సవరణచేసి ఆదాయము పెంచుకోడానికి ప్రయత్నించాలని స్పష్టమైంది. అటువంటి సూచనలు చేశారేకాని, ఏ పద్ధతుల మీద యీ పన్ను వేయదలచుకున్నారో వివరాలు ఇవ్వలేదు. [illegible] వాటి సూచనలను ప్రవేశపెట్టడము మాత్రము సరియైన పద్ధతి [illegible], న్యాయముకాదు అని నేను మనవి చేయవలసియున్నది. యీ శాసనసభవారు యీయొక్క budgetను ఆమోదించడానికి తీర్మానించుకున్నప్పుడు ప్రభుత్వ ఆర్థిక మంత్రిగారు budget లోటును పూర్తి చేయుటకు చేయబడిన సూచనలు, ఫలానా పన్నులు అధికము చేయడానికి ప్రభుత్వపుద్దేశము అని, శాసనసభ యీవత్తుకూడ అంగీకరించినదని ముందు ప్రభుత్వమువారు శాసనములు యీ పద్ధతిలో చేస్తే, మీరు ఆనాడు budget ను ఆమోదించినారు కాబట్టి, అపుడు అభ్యంతరము చెప్పడానికి శాసనసభకు అవకాశము ఉండదని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు budget, లోటును పూర్తి చేసుకోడానికి మాత్రము పల్లెసీమలలోవున్న రైతులమీద ప్రత్యేక భారాన్ని వేయుటకు ప్రభుత్వం పూనుకొనడం అన్యాయమని నేను స్పష్టముగా మనవి చేయదలచుకుని [illegible] రైతుల

Sri G. Latchanna] [11th March 1954

తీవ్రమైన ప్రమాదాలకు గురియై యీనాడు గ్రామసీమలలో అశాంతికి దారితీసే అవకాశాలున్నాయి. బడ్జెటులో లోటువచ్చింది కనుక, కంచెమేసిన చేరుగా రైతువున్నాడు కాబట్టి మన budget లోటు తీర్చుకొని మన కార్యక్రమము సాధించుకోడానికి ప్రభుత్వము ఆలోచనలుచేసి యే రూపముగా శిస్తులు, అభివృద్ధిపన్నులు యేపద్ధతులలో వేయుటసబబో ప్రభుత్వంవారు ఆలోచించవలసి యున్నది. వ్యాపారపంట లేవో యీ వ్యాపారపంటలు ఎం తెంతమంది రైతులు-ఎంతెంత పండించుచున్నారో వివరాలు ప్రకటించకుండానే కోటిరూపాయలు భర్తీచేయాలంటే, నేను చెప్పేది క్షమిస్తే, యిది దుర్మార్గమని చెప్పుతాను. తప్పనిసరిగా వివరాలు తెలియజేయకుండా యీ budget లో యివి ఎంతమాత్రము ఉండకూడదని, వివరాలు చెప్పకుండానే సూచనలు చెప్పడము ధర్మము కాదని దానిని ప్రత్యేకించాలని మనవిచేస్తున్నాను. రైతుల సమస్యలను శాసనరీత్యా పరిష్కరించుతామని మంత్రులు తమ పర్యటనలో చెప్పడము, పత్రికలు పెద్దపెద్ద అక్షరాలతో వేయడము జరుగుతున్నది. లక్ష ఎకరాలు మొదలు 10 ఎకరాలుగల భూస్వాములు కౌల్‌దారీ బిల్లువల్ల కౌల్‌దార్లకు శాశ్వతమైన హక్కులు యేర్పడుతాయేమోనను భయముతో భూములనుండి కౌల్‌దార్లను వెళ్ళగొట్టడానికి eviction notic లు యిచ్చారు. కౌల్‌దార్లను భూములనుండి వెళ్ళగొట్టడముచేత వాండ్లు పనిలేకుండ వుండడమువల్ల నిరుద్యోగసమస్య ఎక్కువైంది. ఈ లాంటి ప్రకటనలు చేయుడంవల్ల వాండ్లసమస్య పరిష్కరించడానికి కాదు. ఆర్థిక మంత్రిగారికైతేనేమి, ముఖ్యమంత్రి ప్రకాశంగారికైతేనేమి ఈనాం రైతుల సమస్యలు తెలుసు. Estate Land Act 2 (d) (e) క్లాజులు అసంధిగ్ధమైన భాషలో వున్నప్పటికి యినాం రైతులను వేలకొలదినుంది భూములనుండి పోలీసు కుమ్మక్కులచేత court కుమ్మక్కులచేత తొలగింపబడితే చీమకుట్టినట్టుకూడ ప్రభుత్వము ఆలోచింప ప్రయత్నము చేయక, ఆలోచించుతామని చెప్పడము సరియైన పద్ధతికాదు. వెంటనే కౌలుదార్ల రక్షణకుగాను వారిని భూములనుంచి తొలగించకుండ వుండే రక్షణను యేర్పాటుచేసి యీ సమస్యను పరిష్కారము చేయడానికి శాశ్వతమైన, సమగ్రమైన బిల్లును తయారుచేయుటకు తప్పనిసరిగా, కాలము వృధాచేయక, పూనుకోవాలి. ప్రవీణుల కమిటీవేస్తూ యీ పరిశీలన జరుగుచుండగనే యీలోపున బీదలను యావన్మందిని భూముల

నుండి తొలగించిన తర్వాత ఆ శాసనముచేసి [illegible] దానికిగాను అనాథులైన ప్రజలు [illegible] లేకుండ ఒక Ordinanceను pass [illegible] రైతులకు evictions నోటీసులు [illegible] ముగా చేసుకునే పరిస్థితులు [illegible]తున్నారు. [illegible] ద్వారా యీ [illegible] చాలి. లేకుండా అరాచకానికి [illegible] దీనికి యీ ప్రభుత్వము [illegible] సూచిస్తున్నాను. దానినిబట్టి [illegible] ఇక [illegible] కనీసవేతనాలనుగురించి [illegible] ప్రభుత్వాలలోను ప్రతి సంవత్సరము [illegible] పంటకు ధరలు నిర్ణయించి యెంత [illegible] దార్లకు ఎంత పోవాలో, భూస్వాములకు ఎంత [illegible] స్పష్టపరచడానికి ప్రవీణుల కమిటీవేసి తగిన కార్యక్రమము [illegible] ప్రతిపాదనలమీద తగిన చర్యతీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

ఇరిగేషన్ విషయములో అనేక ప్రతిపాదనలు వున్నాయి. బడ్జె[illegible] విషయంలో ఒకచోట Budget మొత్తంలో కొన్ని [illegible] కాకపోవచ్చును అనిచెప్పబడింది. ఆఖర్చులు [illegible] దానికి adjust చేసుకొనవచ్చునని ఆసూచనలో వుంది. అసలు [illegible] లు ఎంత వరకు అమలు జరుగుతవో లేదో నాకు తెలియదు. వెనుక ఆ budget లో అనగా 1953 54 budget లో, శ్రీకాకుళం జిల్లాకు 60 లక్షలు ఇరిగేషన్ అభివృద్ధిక్రింద ఖర్చు చూపించబడింది. అందులో ఒక కానిగూడ ఖర్చుకాలేదు. ఈడబ్బు ఎక్కడ ఖర్చుపెట్టబడుతున్నదో తెలియదు. జనవరినెలలో ఛీఫ్ ఇంజనీర్ యింకా కొంతమంది పెద్దలు మాజిల్లాలో పర్యటన చేసినప్పుడు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు కొన్ని వేలు రిజర్వులో ముందు కట్టామన్నారు. యీనాడు యీ budget లో యిరిగేషన్ క్రింద ఖర్చుపెట్టడానికి ఏమాత్రం అవకాశం కల్పించ బడలేదు. వీరు ప్రజలకు అన్యాయం చేయటం తప్ప, మరేమిగాదు.

ప్రాజెక్టులను గురించి, ఒకసంగతి చెబుతాను. ఇన్వెస్టిగేషన్ను వగైరాలకు 16 లక్షలు రూపాయీలు ప్రభుత్వం ఖర్చుపెట్టి,

special estimates తయారు చేసి, [illegible] రెడీగావున్న సందర్భములో, [illegible], [illegible] ఈ కట్ట [illegible] చేయాలని, [illegible] ప్రభుత్వ [illegible] నావయములో [illegible]. ఆ investigation estimates తయారుచేయడాల క్రింద 10 లక్షలు ఖర్చుపెట్టి ఒక [illegible] తయారు [illegible]. దానిని ఆర్నెల్లలో పదవేళ మరొక ప్రతి [illegible] చేశారు. అది ప్రజలకు [illegible] వచ్చేటప్పటికి ఎన్ని సంవత్సరాలు [illegible]. ఎప్పుడు అది పూర్తిఅవుతుందో తెలియదు. శ్రీ [illegible] ప్రజలు [illegible] ఈ ప్రాజెక్టులకు ఎప్పుడు [illegible]గలుగుతారో [illegible] నిలుతేని పరిస్థితి ఏర్పడింది ఎస్టిమేట్లు తయారైన [illegible] అమలు పర్చటానికి ప్రభుత్వం పూనుకోలేదో తెలియుటం లేదు. [illegible] అన్యాయమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ప్రొహిబిషన్ విషయములో ఎక్కువగా చెప్పదలచుకోవటంలేదు. [illegible] demands వచ్చినప్పుడు తీసుకుంటాను. శాసనసభలో శ్రీ [illegible] గారు మాట్లాడుతూ, మేము ఒక కమిటీని వేశాము, వారి report రాగానే శాసన సభలో ప్రవేశ పెట్టుతాము అని అన్నారు. ఆ కమిటీ సభ్యులు తమ రిపోర్టును అందజేసినప్పటికీ, దానిని శాసన సభ్యుల ఎదుటికి తీసుకొని వచ్చారా? దానిని యింతవరకు శాసన సభ్యుల యెదుట పెట్టకుండా, గవర్నమెంటు ఆలోచనలో వుందని చెప్పటములో [illegible] లేదని, ఇది సరియైన పద్ధతి గాదని మనవిచేస్తున్నాను. రిపోర్టు [illegible]రాగానే శాసనసభ్యులముందు పెట్టడం ప్రభుత్వంయొక్క [illegible] బాధ్యత, [illegible] కర్తవ్యమైయున్నది. అంతేగాని, ఆలోచిస్తున్నామని చెప్పటములో [illegible]ములేదు. ఈ budget సమావేశము ముగిసేముందుగానే, ఆరిపోర్టు శాసనసభలో ప్రవేశపెట్టవలసిన విధివున్నప్పుడు ఎందుకు యీ ప్రభుత్వము, వెనుక ముందు నాటకమాడుతున్నదో నాకు అర్థముకావటములేదు. విద్యావిధానములో ఒకకమిటీని వేశామన్నారు. ఆకమిటీ [illegible] రిపోర్టునుకూడా ఏగతిపట్టిస్తుందో, మనము చెప్పటానికి వీలులేదు. ప్రొహిబిషన్‌కు పట్టినగతే దానికీ పడుతుందేమో తెలియదు. యూనివర్సిటీల నిర్మాణములగురించి శ్రద్ధచూపుచున్నామన్నారు. దానికి అందరము సంతోషపడవలసినదే. కాని అంతకంటే గ్రామాల మరమ్మత్తులు ప్రధాన లక్ష్యమని పదేపదే చెప్పుచూ ప్రభుత్వం వాటి[illegible] ప్రజలవద్ద

నుండి ఆందోళన, అలజడివస్తున్నప్పటికీ, ఎట్టివర్యలు తీసుకోనక, [illegible] చున్నామని చెప్పుచు కాలయాపన చేయటం జరుగుచున్నది. [illegible] టీలు ఏర్పాటు చేయటానికి డబ్బు వస్తుంది వాటికి సంబంధించిన [illegible] నాలు జరిగి పోతాయి. కాని గ్రామాలలో నిరంతర ప్రజలకు సౌకర్యాలు కలుగజేయటానికి మాత్రం కాలయాపనలు జరుగుచున్నవి. [illegible] విషయములో, మొత్తం అన్నిఖర్చులకు 43 లక్షల రూపాయలు [illegible] జనులకు, కొండజాతులకు funds ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. [illegible] పూర్తివివరాలు లేవు.

షుమారు 15 లక్షల రూపాయీలు ఒక్క—సిబ్బంది క్రిందనే ఖర్చు అవుతున్నది. ఈనాడు గ్రామాలలో హరిజనుల మంచినీటి సౌకర్యాలు గురించి, రహదార్ల సౌకర్యముల గురించి, 3 లక్షల రూపాయీలు మాత్రమే, కేటాయించబడినది. వెంటనే అనుభవానికి కావలసిన పనుల విషయములో మొత్తం షుమారు 7 లక్షలు; మిగతా డబ్బులో education grants కు 10 లక్షలు, సబ్సిడీ ఖర్చులు 10 లక్షలు మాత్రమే వున్నవి. ఈనాడు, యీ వుద్యోగస్తుల రాకపోకల T. A. లకు ఎన్నెన్ని లక్షలు ఖర్చు అవుతున్నదో మాకు తెలియదు.

43 లక్షల రూపాయీలు హరిజన అభివృద్ధిక్రింద కేటాయించారు. యీనాడు అధికారుల జీతములు, కరువుభత్యములు క్రింద, 100 కి 60 వంతులు డబ్బు waste అవుతున్నది. యీ 43 లక్షల రూపాయీల లో 25 లక్షల రూపాయీలు హరిజనుల అనుభవానికి వచ్చేవిధంగా చేయవలెనని మనవిచేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్ర జనాభా తీసుకుంటే, 100 కి 45 మంది పర్సెంటు వీరేవుంటారు. అటువంటివారికి, వారి విద్యాభివృద్ధికిగాను, ప్రత్యేకంగా యెట్టి ఆపీల్సు పెట్టకోడానికి వీలు లేకుండా 2 లక్షలు కేటాయించి వున్నారు. వారి చదువులకు యీ రెండు లక్షలు కేటాయించటం ఏదృక్పథముతో చేయబడింది. యీ budget, వెనుకబడిన జాతుల వారికి అండగా వుందో లేదో తెలియకుండావున్నది. ఇంకా వెనుక బడిన జాతులలో అనేకమంది వున్నారు. [illegible] వారందరికి [illegible] budget గాదని మనవిచేస్తున్నాను [illegible]

Sri G. Latchanna] [11th March 1954

యుద్ధకాలములో కోట్లకొలది రూపాయీలు కరువునివారణకోసం ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో famine కోస్టను తీర్చడానికి కొంత డబ్బు ఎలాట్ చేశారు. ఆడబ్బు ఆక్కడ ఖర్చుపెట్టబడకుండా, ఆ allotment ను శ్రీ విశ్వనాథంగారు ఊడలాగారు. భూస్వాములు స్వాధీనము చేసుకున్న రైతులకు యీనాటివరకు కాంపెన్సేషన్ యివ్వలేదు. వాటినిగురించి ఎన్నోసారులు చెప్పటం జరిగింది. కాబట్టి కరువు నివారణకుగాను ఏర్పర్చబడిన డబ్బుతో, ఆ జిల్లాలో రోడ్లు మరమ్మత్తులు చేయించి, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER:—For the rest of the day, this will be the arrangement for speeches. There are 15 or 16 hon. Members who have given their names. I will allow them 7 minutes each. I want to close the discussion at 4 p. m. and give some time to the hon. the Leader of the Opposition, and the rest of the time to the Hon. the Finance Minister, and at 5-15 p. m. we will close to-day's business.

Sri B. RAMAKRISHNA REDDI:— ఒక్కొక్క సభ్యునికి 10 నిమిషాలైనా ఇవ్వకపోతే, మేము మాట్లాడకుండా విరమించుకోవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER:—చర్చ ప్రారంభమై 2 రోజులైంది. మీచీటి ఈరోజు వచ్చింది. దానికి నేను ఏమిచేసేది, ఇప్పుడు మాట్లాడేవాళ్లు ఎక్కువైనారు.

Sri B. RAMAKRISHNA REDDI:— అసలు 10 నిమిషాలే చాలా తక్కువ. ఇంకా తగ్గిస్తున్నారంటే ఏమి విషయాలు మాట్లాడగలము? కనుక కనీసము 10 నిమిషాలైనా ఇవ్వలేక పోయినట్లయితే, దయచేసి రామకృష్ణారెడ్డిపేరు తీసివేయుండని కోరుచున్నాను. తరువాత demands వచ్చినప్పుడు మాట్లాడుతాను. మరేమిచేసేది.

Mr. SPEAKER:—ఇప్పుడు 7 నిమిషాలు మాట్లాడండి, తరువాత demands మీదకూడ మాట్లాడవచ్చును.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా, తమరు, నాకు, విశ్వనాథంగారికి కలసి 1 గంట 15 నిమిషాలని అన్నారట. అది నేను వినలేదు. అది సక్రమంగాలేదని మనవిచేస్తున్నాను. విశ్వనాథంగారికి ఎంత టైము కావాలో నాకు తెలియదుగాని. నాకు కనీసం 1 గంటైనా కావలెనని మనవిచేస్తున్నాను. ఆ విధంగా నాయంత్రము ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను.

Mr. SPEAKER:— I have no objection to sit till 6 or 6-30, but he wants to go away by the 6 O' Clock train. So we shall sit till 5-30. కనుక 45 నిమిషాలు మీకు, అరగంట వారికి ఇస్తున్నాను.

Sri K. KRISHNA RAO:—ఆర్యా, ఈరోజు ప్రతిపాదించిన బడ్జెటు మూడవ deficit budget అయియున్నది. ఈ విధంగా deficit budgets వచ్చుటకు కారణము abnormal situationవల్లనే గాని normal గా కానేకాదు. ఈ deficit budget ఈరోజు వచ్చినందువల్ల, ప్రభుత్వమే చేయవలసినటువంటి కార్యక్రమము, ప్రభుత్వమే నిర్వహించవలసినటువంటి బాధ్యతలు, ప్రభుత్వము నిర్వహించుకోలేకుండా పోతుంది. ఉదహరణకు, కలరా ఎక్కువగా ఉన్నది గనుక కలరాహెడ్ ప్రతితాలూకా headquarters లోను ఏర్పాటు చేయాలంటే అది కేవలం self help వల్ల జరిగేదికాదు.

Mr. SPEAKER:—I have no objection to sit even till 6 or 6-30, but the thing is that the hon. Minister for Finance wants to go away by the 6 O'Clock train. I can close at 5-30 and give the hon. the Leader of the Opposition 45 minutes and the rest of the time to the Hon. the Finance minister.

(Mr. Speaker then read out in order the names of the members who have sent in their names so that those who are not likely to speak before lunch could go out if they so desired.)

(At this stage Sri G. NAGABHUSHANAM :— occupied the Chair.)

[11th March 1954

Sri K. KRISHNA RAO:—అది కేవలం ప్రభుత్వము నిర్వహించవలసిన పని, ప్రభుత్వముయొక్క బాధ్యతగాని, కేవలం self help వల్లకాదు. ఒక hospital ఒకచోట ఏర్పాటు చేయవలసివస్తే, అది కేవలం ప్రభుత్వంయొక్క బాధ్యతే అయియున్నది. గాని, self helpవల్ల కాదు. ఆ బాధ్యత ప్రభుత్వము నిర్వహించడం లేదంటే, ఆ ప్రభుత్వం బాధ్యతారహితమైన వంటిది అవుతుంది. ఈవేళ deficit budget వచ్చినందువల్ల, ప్రజలకు కావలసిన సౌకర్యములు లేకుండా పోతున్నవి. Medical relief లేకుండాపోతున్నది. కొన్నికొన్నిచోట్ల economic crisis ఏర్పడుతున్నది. ఈ crisis యొక్క ప్రతిబింబము ప్రభుత్వము యొక్క machinery లో కూడ ప్రవేశించింది. N. G. Os, constables అటువంటివాళ్ళకు తగినటువంటి జీతాలు, living wages ఇవ్వలేకుండా ఉంటూయుంది. ఇది కేవలం ప్రభుత్వంయొక్క అసమర్థతే. ఇటువంటి deficit budget ను పూడ్చుకోలేకపోవడం, తగినటువంటి బాధ్యతలను నిర్వహించలేకపోవడం, ప్రభుత్వముయొక్క అసమర్థతనే తెలుపుతుంది. దానియొక్క crisis చాలా deep గా వెళ్ళుతూందన్న మాట. మీరు ఏదో ఒకవిధంగా బడ్జెటు తయారుచేయడము, దాన్ని ఆమోదించినట్లు మేము తల ఊపడం జరుగుతూంది. ఇదేనా మీయొక్క కర్తవ్యము? అట్లుగాకుండా మేముచెప్పేది శ్రద్ధగావిని, మా సలహా లేమైనా తీసుకోడానికి అవకాశముంటుందా లేదా అనేటటువంటి విషయాన్ని మేము ఖచ్చితంగా అడగదలచుకొన్నాము. ఒక బిల్లు ఏదైనా వచ్చినప్పుడు, దానిని సమగ్రంగా పరిశీలించేందుకు ఒక సెలెక్టు కమిటీ అనేది ఉంటుంది. కాని బడ్జెటు విషయంలో ఏదో formal గా cut motions move చేయడం తప్ప, వాటివల్ల ప్రయోజనమేమి లేకుండా పోతున్నది. ఈ బడ్జెటును పరిశీలించేందుకు అసలు మాకు కావలసిన data కూడ ఇవ్వడంలేదు. ఇప్పుడు 1954-55 సంవత్సరపు బడ్జెటు ఇచ్చినారంటే, దానితోపాటు 1952-53 accounts వివరాలు ఇవ్వవలసి యుంటుంది. మరియు 53-54 revised estimates కూడా ఇవ్వవలసి యుంటుంది ఇవేవి ఇప్పుడు ఇవ్వలేదు. ఈ బడ్జెటు figuresలో కొన్ని variations ఉన్నాయి. వాటికి explanations కూడా ఇవ్వలేదు. ఇటువంటి బడ్జెటును మా నెత్తిమీద పెట్టినట్లయితే, దానిని పూర్తిగా అంగీకరించండి అని చెప్పుతున్నారో [illegible] అర్థంకావడంలేదు.

ఈ బడ్జెటులో చాలా ఎక్కువ variations కన్పిస్తున్నవి. ఉదాహరణకు, ఉమ్మడి రాష్ట్రములో అక్కడ మాకు ఒక budget ఇచ్చారు. ఆ budget లో వచ్చినటువంటి receipts, ఇప్పుడు ఈ బడ్జెట్లో ఇచ్చినటువంటి receipts తో compare చేసి చూస్తే, చాలా variations అగుపిస్తున్నాయి. ఉదాహరణకు, ఇప్పుడు land revenue లో 19,84000 తగ్గిపోతుందన్నమాట. అదేవిధముగా Court fees క్రింద వచ్చే మొత్తంలో, 30 లక్షలు తగ్గిపోయింది. తరువాత Entertainment tax లో 9 లక్షలు తగ్గిపోయింది. Motor taxation లో 3,59,000 తగ్గిపోయింది, tobacco taxation లో 8,36,000 తగ్గిపోయింది. General sales taxes లో 18,000 తగ్గిపోయింది. agriculture క్రింద 21 వేలు తగ్గిపోయింది. మొత్తంగా చూచినట్లయితే, 1,61,32,100 రూపాయలు receipts లో తగ్గించారన్నమాట. ఇది మేము నమ్మడానికి వీలులేదని చెప్పుతున్నాను. ఈ విషయంలో మాకు తగిన సంజాషీ ఇవ్వవలసి యుంటుంది. ముఖ్యంగా land revenue తరం అనేది చాలా constant గా ఉండేటటువంటిది. అటువంటిది ఏవిధంగా తగ్గించారో అర్థం కావడంలేదు. ... abolition of Zamindari వచ్చిన తరువాత land revenue మీద రావలసిన డబ్బు జాస్తికావలసియుంటుంది. కనుక అది తగ్గించడానికి కారణము ఏమిటో తెలియకుండా ఉంది. అదేవిధముగా, water rate on productive projects. దానిమీద, ఇంతకుముందు 87,87 000 వస్తూఉంటే, ఇప్పుడు 98,17,000 అయింది. In case of projects for which no Capital accounts are kept—విషయంలో 40,67,000 43,53,100 వరకు హెచ్చింది. కాని యీ విధంగా రెండు పద్దులలో, నుండి వసూళ్ళ estimate లు హెచ్చినా, unproductive projects విషయంలోమాత్రం రు 5,04,200 లు నుండి, రు 1,79,600 లకు తగ్గింది. యీవిధంగా ఎట్లు తగ్గిందో అర్థం కావడము లేదు. ఇదేవిధంగా ఇతర taxes మూలకంగా ఇంకా ఎక్కువ receipts రావలసియున్నది. కనుక total revenue ఇంకా ఎక్కువకావలెనే కాని తగ్గడానికి కారణములేదు.

కనుక ఈ బడ్జెటు విషయంలో నేను సూచించేదేమిటంటే, ఇక ముందు, ఒక బడ్జెటు తయారుచేసేటప్పుడు, ఈ అసెంబ్లీ సభ్యుల మీద ఒక [illegible]

Sri K. Krishna Rao] [11th March 1954

Estimates Commitee ని తీసుకోవలసి యుంటుంది మీరు తయారు చేసే receipts గాని, demands గాని, ఏవైనా గాని, దానికి grounds ఈ Estimates Committee pass చేస్తేనేగాని, వాటిని పెట్టడానికి వీలులేదు. ఇది కొత్తగా చెప్పేటటువంటి సూచనగాదు. ఇదివరకు Madras Assembly లో గోపాలరెడ్డిగారు Finance Minister గా ఉండినప్పుడు, Mohamed Ismail గారు యిదేపాయింటు raise చేశారు. యీ విషయం విశ్వనాధంగారికి తెలిసివుండవచ్చు. కనుక ఆ విధంగా చేయవలసిందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వమునకు సామర్థ్యము లేదంటే, అది ప్రభుత్వముయొక్క అసమర్థత వల్లనే అని చెప్పవలసియున్నది. మరొకకారణం కన్పించదు ఉమ్మడి రాష్ట్రంలో agricultural receipts, 63 లక్షలు చూపించారు. ఆంధ్ర వారిది ఇప్పుడు 43 లక్షలే అంటే, ఈ 20 లక్షలు ఎందుకు తగ్గిందో మేము అడగవలసి యుంటుంది. మీరు ఎందువల్ల దీనిని తగ్గించే పరిస్థితి ఏర్పడింది. ఏవిధంగా ఈ receipts తగ్గాయి అనేదానికి సంజాయిషీ ఇవ్వవలసి యుంటుంది. Agricultural Department వారు, రైతులకు కావలసిన selected seeds, manure మొదలైనటువంటివి, వారికి కావలసిన సామగ్రి ఇప్పించలేకపోవడం వల్లను, వారికి తగిన సహాయం చేయలేక పోవడంవల్లను, ఆ ప్రతిఫలము ఈ receipts లో ప్రతిబింబిస్తున్నదని చెప్పవలసియున్నది. Agricultural Department నిజంగా రైతులకు అనుకూలంగా, వారికి సహాయకరంగా ఉండినట్లయితే ఈవిధంగా agricultural receipts తగ్గడానికి అవకాశం ఉండదు మొత్తంపైన ఈ deficit budget ఏర్పడడంలోను, ఇంత తక్కువ receipts ఏర్పడడంలోను, deficit వచ్చిందని ఏదోవిధంగా దానిని పూడ్చడానికి పన్నులు వేయడంలోను, మాకు అనుమానాలున్నాయి. దీనికి ప్రభుత్వము తప్పక సంజాయిషీ ఇవ్వవలసి యుంటుంది. వీటికి సరియైన explanations ఇవ్వాలి.

Variations కు తగిన explanation కనపరచలేదు. నేను చెప్పిన Appropriation Estimates Com-mittees యిప్పుడు లేవు. అది యేమియూ లేకుండానే development projects ఏవేవో చేస్తామని చెప్పి, ఖర్చులను సరిచేసే విధానం ఒకటి కనబడుతున్నది.

11th March 1954] Sri K. Krishna Rao

Mr. Chairman, Sir, I want that I should be given five more minutes. I requested the Speaker before he left his seat and he gave his consent to it.

Mr. CHAIRMAN:—The speaker told me not to give any extension of time to anybody. However, you can have two more minutes.

Sri K. KRISHNA RAO:—

ఈనాడు tank improvement schemes విషయంలో చాలా అన్యాయము జరుగుతున్నదని మనము తెలుసుకోవలసి వుంటుంది. ఈ schemesను, ముఖ్యంగా జమీందారీ ఏరియాలలోవుండే tanks విషయములో, యిదివరకు ఏవిధంగా ఖర్చుపెడుతున్నారో చూస్తే, అంతకు ముందు అంటే 1950-51 సంవత్సరములో ఎంత ఖర్చుచేసిందిన్నిచూస్తే, ఒకకోటి అయిదులక్షలు ఖర్చుపెట్టినట్లు తేలుతున్నది. మనము వుమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు 1953-54 సంవత్సరంలో, యీ సొమ్ములో నలభైలక్షలు తగ్గించారు. అయినప్పటికిని యీ స్కీములలో normalగా జరగవలసిన పనులు యేమిజరగలేదు. ఈ schemes క్రింద దరిదాపు ఒక కోటిరూపాయలు ఖర్చుచేస్తే, అదికూడా చాలా తక్కువనే అంటాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడు మన తెలుగు జిల్లాలకు యీసొమ్ములో 21 లక్షలుమాత్రమే కేటాయించారు. ఈ బడ్జెటులో చూస్తే, యీ 21 లక్షలుకూడా చాలకుండా పోతూ వుంటే, యిప్పుడు అది 7 లక్షలకు దించారు. ఈ 7 లక్షలు ఏవిధంగా సరిపోతుందో ప్రభుత్వం గుర్తించిందాఅని ప్రశ్నిస్తున్నాను. ఈ tank improvement schemes ను absolutely necessary గా పాటించవలసిన అవసరమున్నది. జమీందారీ ఏరియాలలోవున్న గ్రామాలు చూస్తే అక్కడ ఎటువంటి మంచిభూములున్నవో, యిప్పుడు అవన్నీ ఎంత neglected condition లో వున్నవో, మీరే గ్రహించగలుగుతారు. గోదావరి, కృష్ణా, పెన్నాల క్రింద పెద్దపెద్ద irrigation systems వున్నవి. వీటికి ప్రతిసంవత్సరము minor repairs, maintenance charges అనేవి జరుగుతున్నవి. ప్రతిసంవత్సరము యివి జరిగితీరాలి. కాకపోతే యీ స్కీములన్నియు మూలపడి పాడైపోతవి. ఇప్పటికి మూడు సంవత్సరములనుంచి యీ Projects

అప్పుగూడా ఇచ్చినవి పెన్నులేకుండ వెనుకబడివుండడము జరుగు తున్నది. ప్రభుత్వము ఏవో కొత్తకొత్త ప్రాజెక్టులు తలపెట్టదలచుచున్నది. కొన్నైతే ఆపడమువల్ల పాతవి neglect చేయబడుచున్నవి. కొత్త ప్రాజెక్టులు ఇచ్చియు కట్టబడలచినట్లు ప్రజలకు చూపించి ప్రజలను మభ్య పెట్టడము జరుగుచున్నది. ఈ కారణములవల్ల యీ బడ్జెటును అంగీకరించ టానికి వీలులేదు.

నాకు టైము అయిందని చెప్పి చేర్మనుగారు యింతవరకు నాకు time యిచ్చినందుకు ఆ నాకు నాఅభివందనములు అర్పిస్తూ, నావుప న్యాసమును ముగిస్తున్నాను.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU:— అధ్యక్షా, ఈ బడ్జెటులోని విషయాలనుగురించి మాట్లాడడానికి నాకు ఈరోజు అవకాశమిచ్చినందులకు అధ్యక్షులవారికి నాకృతజ్ఞతను అర్పిస్తు న్నాను. ఈ బడ్జెటునుగురించి సభ్యులు చాలామంది విమర్శించుచున్నారు. కాని అంతే కాదు మాకు ఇది లోటుబడ్జెటు అని విమర్శించుటకు అవ కాశము యేమాత్రము లేదు. కారణమేమిటంటే మనకు రాష్ట్రము కొత్తగా లభించింది. మొట్టమొదటిసారి దీనికి లోటుబడ్జెటు వుండక తప్పదు. ఇంతమాత్రాన ఈవిధంగా విమర్శించడం న్యాయంకాదు. కొంత కాలము పోతేగాని ఈలోటు సర్దుకొవటానికి వీలుండదు.

మద్యపాన నిషేధ విషయములో (శ్రీ) కొంటి రామమూర్తి గారి అధ్యక్షతన ఒక కమిటీని వేశామని ఆర్థికమంత్రిగారు తెలవిచ్చారు. ఆ కమిటీ పెదపెద్ద మహానుభావులతో యేర్పడిందనిన్నీ, వారి రిపోర్టు వచ్చిందనిన్నీ, ప్రభుత్వం ఆలోచిస్తున్నామని కూడా చెప్పారు. ఫిబ్రవరి 15 వ తేదికి ఆ రిపోర్టువచ్చినదని తెలుస్తున్నది. ఇంకను దాన్నిగురించి ఆలోచించుచున్నామని చెప్పడము సరికాదు. మాకు యింకా పూర్తి రిపోర్టు అందజేయబడలేదు. ఈ రిపోర్టుయొక్క సారాంశమునుబట్టి మన బడ్జెటులోని లోటును భర్తీచేసుకొనటానికి వీలవుతుందని ఆశిస్తున్నాము. ఈ మద్యపాన నిషేధమునుగురించి నా అభిప్రాయమును యిదివరకే మనవిచేసియున్నాను. కమిటీవారి రిపోర్టుననుసరించి ప్రభుత్వము మద్య పాన నిషేధమును పూర్తిగా scrap చేయకపోయినా, కనీసము కొన్ని మార్పులనైన చేయుమని నాఅభిప్రాయము. ఆవిధంగానైనను బడ్జెటు

లోటు కొంతవరకైనను భర్తీచేసుకోవడానికి అవకాశము కలుగుతుందని ఆశిస్తున్నాము.

మిత్రుడు గున్నయ్యగారు మాతోపాటు, ప్రకాశం జిల్లా [illegible], విశ్వనాథంగారు, లచ్చన్నగారలతో మా విశాఖపట్టణమునుంచి ముగ్గురు మంత్రులు ఏర్పడ్డారని పొంగిపోయారు. [illegible] లచ్చన్నగారు [illegible] నామమాత్రంగా ఉద్దరయ్యారు. ఈ యిద్దరికితోడు మా డిప్యూటీ ముఖ్య మంత్రి సంజీవరెడ్డిగారు మాకు అనుకూలంగా వున్నారని అనుకున్నాము. కారణమేమిటంటే, మొన్న మా విశాఖపట్టణములో శ్రీ సంజీవ రెడ్డిగారు పర్యటనచేసే సందర్భములో మా విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకుగాను ప్రభుత్వం ఒక కోటిరూపాయలు ఇచ్చి [illegible] లకుగాను కేటాయించామని తెలవిచ్చారు. అందువల్ల [illegible] అనుకూలంగా వున్నారని అనుకున్నాము. ఈ సందర్భములో, "మా వారికి ఉద్యోగము అయితే, మా యిల్లు ఏదో అవుతుంది" అనే సామెత నాకు జ్ఞాపకమునకు వస్తున్నది. ఆ విధంగానే యీ కోటిరూపాయలు మా జిల్లాలకువస్తే, యిక మాజిల్లాలు ఏమవుతవో అని [illegible] ణము చేసుకోవచ్చునని అనుకుంటాను. కాని, వారు [illegible] సెంట్రల్ గవర్నమెంటుకు మా జిల్లాలలోని ప్రాజెక్టులను [illegible] సిఫార్సుచేసి యున్నామన్నారు కాని తెలిసినదేమంటే [illegible] ఏమిటంటే, యీ ప్రాజెక్టుల విషయంలో detailed investigation జరగకపోవడమువల్ల వాటి పరిశీలనకు సెంట్రల్ గవర్నమెంటుకు ఎస్టిమేట్సు పంపించారని తెలిసింది. గత సంవత్సరములో మా విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలు అన్నిపార్టీలలోను గొప్ప political field కావడము వల్ల, దానికి ప్రాధాన్యత వచ్చిందేకాని ప్రాజెక్టులు మాత్రము రాలేదు. మా విశాఖపట్టణం జిల్లాలో గెడ్డ, దాలగుమ్మి అనేవి రెండు ప్రాజెక్టులు వున్నవి. Detailed investigation కాకపోవడమువల్ల, యీ ప్రాజెక్టులు త్రోసివేయబడ్డవి. Detailed investigation జరిగితే వచ్చియుండేవి. ఇవికాకుండా యింకా కొన్ని కొత్తస్కీములున్నవి. ఇకముందైనాయినను వాటిని investigate చేయించి కట్టిస్తారని ఆశిస్తున్నాను. [illegible]

మా జిల్లాలో నర్శీపట్టణం తాలూకానుంచి చోడవరం తాలూ

Sri Raja Sagi Suryanarayana Raju] [11th March 1954

కాకు మత్స్య నాగవల్లి ప్రాజెక్టు అని వున్నది. ఈ ప్రాజెక్టు రెండు డాములున్నవి. రోడ్డు సౌకర్యాలుగూడా లేవు. ఈ డాములకు వున్న కట్టలు రెండుకూడా 1920 సంవత్సరములో సిశిథిలమై పోయినవి. అప్పటి నుంచి యిప్పటివరకూ, ఆకట్టలను రిపేరు చేయించనేలేదు. వర్షాకాలములో మనుష్యులు రావటానికి పోవటానికి చాలా యిబ్బందులు పడుచున్నారు. ఇప్పటికైనా, ప్రభుత్వం తగుశ్రద్ధతీసుకొని ఆ డాములకున్న కట్టలు రెండున్నూ రిపేరు చేయించినట్లయితే, ప్రజలకుచాలా సౌకర్యం ఏర్పడుతుంది.

తరువాత తాండవనది మీద 3 ప్రాజెక్టులు వున్నవి. ఒకదానికి detailed investigation అయింది, మరి రెండింటికి కాలేదు ఇందులో ఒకటి తీసుకొని కట్టించినట్లయితే చాలాసంతోషిస్తాను. ప్రజలకు క్షామం చాలవరకు తగ్గుతుంది. మిగతవున్న రెండు ప్రాజెక్టులకున్నూ త్వరలో detailed investigation కూడా జరిపించి, ఇంజనీర్ల recommendation ప్రకారము యింతవరకు investigation పూర్తి అయిన దానిని త్వరలో ప్రభుత్వం కట్టిస్తుందని ఆశిస్తున్నాను.

హరిజనాభివృద్ధి విషయములో, నేను చాలా రోజులనుండి వాళ్ళకు యిళ్ళస్థలాలు యివ్వమని చెబుతూవున్నాను. వాళ్ళ విషయములో యేమాత్రం ఆలస్యం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Development schemes విషయములో క్రిందటి సంవత్సరము మే నెలలో వురట్ల అనే గ్రామానికి డైరెక్టరుగారు వచ్చారు. ప్రజలుగూడ contribution యిస్తే, ప్రభుత్వం discretisnary grant యిస్తారని చెప్పారు. అప్పటికప్పుడే ప్రజలవద్దనుంచి 3 వందల రూపాయలు contribution క్రింద వసూలుచేశారు. Stamp duty కూడా వసూలు చేసి కట్టారు. ఇది జరిగి యిప్పటికి ఆరుమాసాలు అయింది. ఆ విషయములో ప్రభుత్వం యేమి చర్యతీసుకున్నదిన్నీ తెలియదు. ఈ development schemes విషయములో మా నియోజకవర్గము రెండు బ్లాకులుగా చేశారు. ప్రభుత్వం యిస్తానన్న 4 వందల రూపాయలు త్వరలో sanction చేసి ఈ స్కీములను త్వరలో జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, నేను శెలవు తీసుకుంటున్నాను.

11th March 1954]

Sri T. LAKSHMINARAYANA REDDI:— అధ్యక్షా, ఈరోజు budget ప్రత్యేకంగా యితర రాష్ట్రములవారు ఆంధ్రరాష్ట్ర budget ను చూచి నేర్చుకోవలసినదిగా వుంటుందని ఆశించాము. కాని విశ్వనాథంగారి వంటి పెద్దమనిషి వచ్చినతరువాత యింకా కొంచెము బాగుంటుందని ఆశించాము కాని, వారివెనుకవున్న శక్తులు లాగడంవల్ల యీ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి యేవిధంగా యీ budget వుపయోగం లేనట్లుగా తయారుచేయబడినది. ప్రత్యేకంగా యీనాడు దేశములోని పరిస్థితులను తీసుకుంటే, ఈ budget మనదేశంలో నానాటికి పెరుగుతూ వుండే నిరుద్యోగసమస్యను పరిష్కరించి, పోగొట్టడానికి అవకాశము కల్పించలేదు. నిరుద్యోగం తీసుకుంటే, అటు పట్నవాస లోవుండి చదువుకున్నవారిలోనూ, యిటు ప్రత్యేకంగా గ్రామాలలోవుండే రైతుల మధ్య నిరుద్యోగం యెక్కువగా ప్రబలమైపోతున్నది. ఈ ప్రభుత్వం వారిసమస్యలను తీర్చలేదు. అంతేకాకుండా, రాయలసీమలో వున్నటువంటి పరిస్థితులను పరిశీలించినట్లయితే, రాయలసీమ ప్రజలనుగాని, రైతులనుగాని ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వము యేవిధమైన చర్యలు తీసుకొనలేదు. రాయలసీమలో యీనాడు క్షామముతో బాధ పడుతున్న పేదరైతాంగానికి, చాలా వేగంగా అధికాహారోత్పత్తి చేయుటకు అనుకూల పరిస్థితులను ప్రభుత్వము కల్పించడములేదు. అందువల్ల రాయలసీమ యెంతో చాల దుర్భిక్షంగావున్నది. ఈనాడు రైతులు అప్పులుతీసుకొని వాటిని తిరిగి తీర్చేస్థితిలోలేరు. వారియొక్క ఆస్థి పాస్తులను కోల్పోవుచున్నారు. ఈ సంవత్సరం వారు యిట్టి ఆర్థికదుస్థితి వలన సర్వస్వము పోగొట్టుకొంటున్నారు. ప్రభుత్వము వారి interests కాపాడుటకు ఒక బిల్లును తీసుకొనివచ్చుటకు పూనుకోవడంలేదు. అందు చేత ప్రజలు యేవిధంగాను సేద్యంచేయడానికి అనుకూల పరిస్థితులు, సదవకాశాలు లేకపోబట్టి, వారు అధికాహారోత్పత్తి చేయలేకపోతు న్నారు. క్షామదేవతబారినుండి, తమ ప్రాణాలను కాపాడుకొనలేక పోతున్నారు. అందువల్ల, రైతులకు పనిలేకుండా పోతున్నది. వ్యవసాయములో గిట్టుబాటు లేకుండాపోవడంవల్ల, పల్లెలలో చాలా మటుక్కు నిరుద్యోగమునకు కారణమగుచున్నది. నానాటికి ఈ నిరుద్యోగము యెక్కువగుచున్నది. ఈనాడు అటు ప్రభుత్వము ప్రజ లకు పని కల్పించకున్నది, యిటు రైతు పనికల్పించలేకుండా వున్నాడు.

[illegible] పరిస్థితిలో లేదు. నాటికి ఆదా [illegible] ఇట్టి పరిస్థితులలో అత్యవసర [illegible] విఫ [illegible] పూనుకొంటున్నాను. అందువల్ల రైతులను [illegible] శీఘ్రముగా ఒక [illegible] కోరుచున్నాను.

[illegible] ప్రత్యేకంగా రాయలసీమలో రైతు [illegible] subsidy scheme క్రింద [illegible] లేని కోట అధికారులలో [illegible] ఎక్కువగా త్రవ్వించి నీటి సప్లయి [illegible] సంవత్సరములుగా తీవ్ర [illegible] పూర్తి చేయుటకు వాయిదా [illegible] శ్రీ కోటిరెడ్డిగారిని ప్రభుత్వ సహాయము [illegible] నాటివుద్యోగులు వారి వుత్తర [illegible] తెలియదు.

[illegible] రాయలసీమలోని రైతుల యొక్క దుర్భర పరిస్థితులను [illegible] దృష్టికి తీసువచ్చినట్లయితే, కమ్యూనిస్టులు విప్లవంతీసుకు [illegible] కాని నిజంగా యీనాడు ప్రభుత్వంకు అండగా నిలిచి [illegible] పైన [illegible] విప్లవం తీసుకువస్తున్నారని నేను చెప్తున్నాను.

అంతే కాకుండా యింకా చాలవిషయాలు వున్నవి. Land [illegible] మూడు సంవత్సరములు శిస్తును ఒకేసారి కట్ట [illegible] ఇదంతా కట్టుటకు చాలాకష్టంవుందని చెప్తున్నాను. [illegible] తులదృష్ట్యా ఆలోచించినట్లయితే, మీ పుస్తకాలలోను, [illegible] files లోను, రైతులు, కూలీలు బాగు పడేదిగాని, [illegible] పడేదిగాని, స్వంత సేద్యము చేసేదిగాని, [illegible] వహించడంగాని, రాయలసీమ ప్రజలు [illegible] ప్రభుత్వం చర్యలు తీసుకొనుటకాని జరుగకుండి, యిట్టి [illegible] పరిస్థితులు యెక్కువ కాలమువుంటే, మనరైతులు అధో [illegible] పాలవలసివస్తుంది. అట్టితెరివారు ప్రభుత్వముపై ఒత్తిడి శీఘ్రముగ [illegible].

ఇక మన agriculture department [illegible] యొతో అధ్వాన్నంగా వున్నది. నిజంగా, మన Hon [illegible] గారు రాయలసీమ వాసులు కనుక, వారు Poli[illegible] [illegible] శ్రద్ధ. అది agriculture department పై [illegible] రైతాంగము యొక్క శ్రేయస్సు పైనే, యీ [illegible] పోషించుటకు వీలుంది. ఆ కొంతకాలం ప్రజలవలెనె [illegible] రసాయనిక ఎరువులను, రైతులు మా దేశంలోని రైతులవలె [illegible] [illegible] డెమాన్‌స్ట్రేటర్లు రైతులకు మార్గదర్శకులుగా [illegible] ప్రోత్సహించాలి.

ప్రత్యేకంగా నిరుద్యోగ సమస్య తీసుకుంటే, చేనేత [illegible] తీసుకుంటే, వారి పరిస్థితులు రాష్ట్రంలో చాలా హీన [illegible] [illegible]వారు co-operative society చేనేత వారికి [illegible] యోగ పడుచున్నది. ఈ విషయంలో ప్రభుత్వము ప్రత్యేక [illegible] కొని ఆ చేనేతవారు ఆత్మ హత్యలు చేసుకోకుండా ప్రయత్నించాలని ఆశిస్తున్నాను. బొంబాయి మొదలగు ఇతర రాష్ట్ర [illegible] యిచ్చుటకూడ చేనేతపనివారికి, వారు [illegible] [illegible] ఖర్చుతో ఎక్కువగా చేయలేకపోతున్నారు కాబట్టి, ఒక [illegible] ఒక మిషన్ మొదట సొసైటీల ద్వారా [illegible] supply చేసి నట్లయితే, చేనేత పారిశ్రామికులు బాగుపడ [illegible]రని అనుకున్నాను. అందుచేత ప్రభుత్వము చేనేత వారిని బాగుపర్చడానికి వారికి, యీ యంత్రములు వుపయోగపడడానికి [illegible] చర్యలు తీసుకొంటారనే వుద్దేశ్యంలో యీ విషయమును [illegible] ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

పెనుగొండలో water supply scheme నేను చదువుకొనే టప్పుడు 23 సంవత్సరముల క్రితం అంటే 1930 వ సంవత్సరంలో ప్రభుత్వం ప్రారంభించడానికి ప్రయత్నం చేసినది. ఆ water supply scheme sanction అయినదని అంటారు. కాని, యీ నాటి వరకు యెప్పుడు రాయలనాటి కాలములో త్రవ్వించిన బావులు మాత్రమే వున్నవి. క్రొత్తబావులులేవు. ఈవిధంగా ప్రభుత్వం ప్రజలను తొందుకు

మళ్ళీపెట్టజూస్తున్నారో అర్థంకాకుండా వుంది. అందుచేత యిప్పుడైనా ప్రభుత్వము యీ water supply scheme విషయంలో తప్పకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

ఇక వుపాధ్యాయుల విషయంచూస్తే, మా అనంతపురం జిల్లాబోర్డు వారు గత మూడుమాసాలుగా జీతాలు యివ్వకపోతే, ఆవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, వారు జోక్యంకలుగ జేసుకోనగా, ఆ వుపాధ్యాయులకు జీతాలు యిచ్చారు. వారికి యికమీదట నెలవారిగా జీతాలు యెప్పటికప్పుడు యిచ్చేటట్లుగా చేయాలని కోరుతున్నాను.

Irrigation తీసుకుంటే, రాయలసీమలో తలపెట్టిన స్కీములకు Central Government తయారైవుంటే మన ప్రభుత్వము సరియైన చర్య తీసుకోలేదు. తుంగభద్రా ప్రాజెక్టు పూర్తిచేసి, దానినుండి రాయలసీమకు ఎగువకాలువను త్రవ్వించవలసినదని యెన్నో సార్లు చెప్పినా, దానిని గురించి ప్రభుత్వము యెక్కువగా interest తీసుకొని move చేయలేదు. తుంగభద్రా హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్సు (Tungabhadra Hydro Electric Power Projects) త్వరలో ముగిస్తే, ఆ electricity సహాయంతో గ్రామాలలో చాలా భావులు త్రవ్వుకొని, వ్యవసాయమునకు వుపయోగించు కొనుటకు, అధికాహారోత్పత్తికి అవకాశము కల్గుతుంది. రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతము కాబట్టి, వారు electricity గ్రామాలలో పెట్టించుకొని, agriculture కు యిప్పుడు వుండే యిబ్బందులను తీర్చుకోగలరు. ఈ తుంగభద్ర ఎగవ కాలువవలగూడా రెండుమూడు లక్షల ఎకరాలు సాగు ముఖ్యంగా జరుగుతుంది కనుక, దానిని త్వరితంగా పూర్తిచేయ పూనుకుంటారను కుంటాను. అయితే, ప్రత్యేకంగా యీనాడు మాదగ్గర డబ్బు లేదని ప్రభుత్వము చెప్పవచ్చు. దానికి వారనేక కారణాలు చెప్పవచ్చు కాని శ్రీ విశ్వనాథంగారు ధైర్యంగా చేయదలస్తే వారు composite State లో opposition party లో వున్నప్పుడు చెప్పిన మాటలు, తిరిగి యీనాడు కూడా యీ డబ్బుకొరత తీరుటకు పునరుద్ఘాటించవచ్చు. వారప్పుడు యీ విధంగా చెప్పారు. "I think Prohibition must be cancelled.

అనాడు వారు యిచ్చిన statement యీనాడు వారు

ధైర్యంగా నిలబడి చెప్పరంటే, ఈ Prohibition [illegible] వచ్చే ఆదాయం ప్రజలకు [illegible] Prohibition రద్దుచేయడం [illegible] తుందని వారు గమనించడంలేదు. [illegible] ఆలోచించినట్లయితే, యీ Prohibition [illegible] వచ్చేడబ్బును యీ projects కు గాని, [illegible] ంచుకోవచ్చు కనుక, Prohibition [illegible] కొన్ని క్రొత్త పన్నులకు రేయడానికి పిలుపిచ్చకుండా [illegible] తయారుచేసి వుండవచ్చు

ఈనాడు మనం [illegible] నా నియోజకవర్గంలో బుక్కపట్నం చెరువు [illegible] చెరువు. అటువంటి చెరువుకు Mysore Government [illegible] చేస్తున్నది. అదుచేత, శ్రీ విశ్వనాథంగారు [illegible] యీ చెరువుకు నీరు వదలేటట్లుగా సంప్రదింపులు చేయు [illegible] రని ఆశిస్తున్నాను. ఎక్సిక్యూటివ్ యింజనీరుగారు [illegible] హామీ యిస్తారని ఆశిస్తున్నాను.

రాయలసీమ ప్రాంతము కరువు ప్రాంతము. [illegible] ఈ ప్రభుత్వము వేయదలచిన పన్నులను భరించలేరు. [illegible] new taxation proposals ఉపసంహరించు కోమని [illegible] న్నాను. రాయల సీమవారి కష్టములను తొలగించమంటే, అందుకు ప్రభుత్వము పూర్తిగా ఆలోచించ వలసినదని అంటున్నాను. ఈ new taxation proposals తెస్తే, ప్రతిపక్షం వాటిని తప్పకుండా oppose చేసి తీరుతుందని నేను హెచ్చరిస్తున్నాను. ఆనాడు విశ్వనాథంగారు బెటర్ మెంట్ బిల్లుయొక్క సెలక్టు కమిటీలో వున్నారు. వారు betterment levy అనవసరం అని అన్నారు. ఈ కరువు ప్రాంతంలో betterment levy కి తావు లేదు కనుక, ఈ నూతన పన్నులను విధించే అవసరము లేదనే విషయ మును ఈ budget ను తయారుచేసిన శ్రీ విశ్వనాథంగారికి చెప్తూ, ఈనాడు రాష్ట్రప్రజల అభివృద్ధికి కృషిచేస్తారని ఆశిస్తూ, నేను యింత టితో విరమిస్తున్నాను.

Sri G. SATYANARAYANA:—మన ఆంధ్రరాష్ట్ర మొదటి బడ్జెట్‌ను మన మొదటి ఆర్థికమంత్రి విశ్వనాథంగారు ప్రవేశపెట్టిన తర వాత దాన్ని పరిశీలించినట్లైతే ఈ సంవత్సరం సంపూర్ణమయ్యే అ[illegible] వెడుతున్నట్లు కనిపిస్తున్నది. ఈ మొదటి బడ్జెట్‌లో [illegible] కోటిరూపాయలు అదనంగా [illegible], [illegible] 3 కోట్ల రూపాయలు లోటున్నట్లు తను ఉప న్యాసంలో చెప్పారు. [illegible] బయటపడ్డానికి రైతాంగం మీద [illegible] వ్యాపారవర్గాలమీద. [illegible] అభివృద్ధి [illegible] వేయాలని ఆలోచనలో ఉంది. ఈ [illegible] చెప్పారు. ఈ allot చేసిన మొత్తం అంతా [illegible] ఖర్చుపెట్టకపోవచ్చునని చెప్పారు. ఖర్చుపెట్టకుండా ఉండాలనే ఉద్దేశంతో ఉంటే దాన్ని మనం ఎందుకు allot చెయ్యాలో తెలియకుండా ఉంది. మనం ముందుగా ఖర్చు పెట్టవలసింది ఖర్చుపెట్టి [illegible] తీసుకోడం బాగుంటుందని తెలుస్తు న్నది. ఇంతేకాకుండా ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు ప్రభుత్వంలో రెడ్ టేపిజమ్ ఎంత విపరీతంగా పెరుగుతున్నది తెలుస్తున్నది. దాన్ని అరికట్ట డానికి ప్రయత్నించేస్తే గవర్నమెంట్ ఇంతకంటె ఎక్కువ సమర్థంగా తక్కువ ఖర్చుతో పని సాగించుకోడానికి వీలవుతుంది. ఉదా హరణకు చెపుతాను 1947 వ సంవత్సరంలో కాగితాలు ఏలూరు తాలూ కాకు సంబంధించినంతవరకు మొదట ఇరిగేషన్ క్రింద వేంపాడు, కొక్కిర పాడు మొదలైన గ్రామాల్లో స్కీమ్ను ఉంటే ఇన్‌వెస్టిగేషన్ చేసిన తర వాత ఇన్నాళ్ళకు తీసుకోకుండా అది ఇంకా కాగితాల్లోనే ఉంది. కాని గవర్నమెంట్‌లో సంవత్సరాలకొద్ది కాగితాలు తిరిగిపోతున్నాయి. జాప్యం పెరిగిపోతోంది. నవమాసాలు నిండిన తరువాత మాతృగర్భంనుండి శిశువు బయటపడుతోంది. గాని, ఈ డిపార్టుమెంట్సులో ఎన్ని సంవత్సరాలయినా కాగితాలు పెరిగినా గర్భం పెరిగిపోతుంది. కాని శిశువు బయట పడ్డం లేదు. అందుచేత ఇవి సరిచేయడానికి కొంత ఆపరేషన్ చేయవలసిఉంది. ముఖ్యంగా గవర్నమెంట్ డిపార్టుమెంట్స్‌లో ఒక కాగితం పెడితే అది బయటకు వచ్చేదిలేదు. పైన జిల్లాకలెక్టరు ఆఫీసు ఉంటుంది. క్రింద తహ సీల్‌దార్ ఆఫీసు ఉంటుంది. మధ్య డెప్యూటీ కలెక్టరు ఆఫీసుపెట్టారు. ఇది మధ్య పోస్టాఫీసులుగా అక్కడ ఎందుకో అర్థంకాకుండాఉంది. ఈ

రెడ్ టేపిజంమీద విశ్వనాథంగారు అనేకసార్లు మాట్లాడారు. [illegible] కపసం దీన్ని తుడిచిపెట్టడానికి [illegible] ప్రయత్నం [illegible] మాత్రం బడ్జెట్‌లో మాకు కూడ [illegible]. [illegible] ఉన్నప్పుడు విశ్వనాథంగారు ప్రొహిబిషన్‌మీద [illegible] దానివల్లవచ్చే ఆదాయంవల్ల [illegible] గలుగుతాం. అంతేకాకుండా [illegible] కమిటీ ఇచ్చిన రిపోర్టును పరిశీలిస్తున్నాం అని [illegible]. దానిమీద తర్జనభర్జనలు జరుగుతున్నాయి. [illegible] ఆ కమిటీ రిపోర్టు [illegible] జరగడానికి [illegible] రాకపోతే బ్రహ్మాండమైన అపవాదు [illegible] చెపుతున్నారు. అదేవిధంగా శ్రీ [illegible] ఉన్నారు. బంజరు భూములవిషయం చెప్పవలసి వస్తే [illegible] ప్రాంతాల్లో గవర్నమెంట్ భూములు [illegible] అక్కడ గ్రామాల్లోఉన్న [illegible] భూములను [illegible] ఇవ్వకుండా ఎక్కడనుంచోవచ్చి [illegible] సాగు చేసేవారికి వందలకొద్ది ఎకరాలు ఇవ్వడం జరుగ[illegible] ఇచ్చిన temporary assignments [illegible] ఉన్న పేదరైతులకు ఇవ్వాలని కోరుతున్నారు. [illegible] విషయాలు చూస్తే పశ్చిమగోదావరిజిల్లాలో [illegible] టెంటెంటూ ఇద్దరూకూడా మధ్యవర్తులుగావుండి, [illegible] మానులకు మధ్యవచ్చిన తగాదాలను పరిష్కరించారు. [illegible] కుంటుండగా, వారు ఇచ్చిన సూచనలను యజమానులు వ్యతిరేకిస్తే యజమానుల తరఫున పనిచేయాలని మీరు ఇక్కడనుంచి సూచనలు పంపిస్తున్నారంటే జిల్లాలో ఉన్నటువంటి శాంతిభద్రతలను కాపాడే బాధ్యత జిల్లా అధికారుల మీదఉందా? లేక. ఇక్కడ ఉన్న మంత్రులమీద ఉందా? లేనిపోని ప్రతిష్టలకుపోయి అక్కడ కమ్యూనిస్టుపార్టీవాళ్ళకు అంతగా ఉన్నటువంటి వాళ్ళమీద వారంట్లుఇచ్చి, కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులమీద దాడిచేసి, సోదా చెస్తున్నారంటే అర్థం ఏమిటి? పాకిస్తాన్ అమెరికా చేసుకొన్న ఒడంబడికను వ్యతిరేకిస్తూ ఒక మీటింగ్ పెడితే దాన్ని వ్యతిరేకిస్తు మీటింగులు పెట్టడానికి వీలు లేదనిచెప్పి, ఇతర రాజకీయపార్టీలకు ఖూను తగాదాలు వస్తాయని 144 వ

స్పెషల్ జాకేష్టా నరసాపురం మేజిస్ట్రేటు ఒక ఉత్తరువు ఇచ్చాడు. మీటింగుల దగ్గర అల్లరిచేసేవాళ్లను అనుపాజ్ఞలలోపెట్టే బాధ్యత ఆ మేనేజ్మెంటుకు లేదా? ఇలాగే ఇంకొక ఉదాహరణ. బెజవాడ మునిసిపల్ చైర్మన్ మీద 26 మంది సభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానం తెస్తే 22వ తేదీ మీటింగ్ పెడితే ఆ మీటింగ్ జరగడానికి వీలులేదని, ఇక్కడనుంచి మంత్రులు కొందరు కల్పించుకుని స్టే ఆర్డర్లు పంపించారంటే అర్థం ఏమిటి? ప్రభుత్వం ఇలాచేస్తే సక్రమంగా ఉంటుందా? ఇలాంటిపనులు జరగకుండా చూడవలసిన మంత్రులే మీకు సహాయం చేస్తున్నారు. అలాగే కానూరు లంక వ్యవహారం. ఇది ఆనాటి శ్రీ కోటిరెడ్డిగారికి సంబంధించిన వ్యవహారమే. 340 ఎకరాల లంక భూమి కొత్తగా గోదావరినదిలో ఏర్పడింది. ఇది గవర్నమెంట్ సంపాదించిన లంక. క్రింది ఉద్యోగుల పలుకుబడిని ఉపయోగించి వాళ్ళ పేర వ్రాయించుకొని ఎలమర్రు జమీందారు అచటి కానూరు, పెదపూడి రైతాంగంయొక్క కడుపుకొడుతుంటే మీరు చూస్తూ ఊరుకుంటున్నారా? (కోటిరెడ్డిగార్ని ఉద్దేశించి:—మీరంటే గవర్నమెంటు. మీరుకాదు.) అందుచేత అక్కడ అలో లక్ష్మణా అని ప్రజలు ఏడుస్తున్నారు వాళ్ళకిమ్మని చెపుతున్నారు. జనవరి 15 వ తేదీన వీరా సుబ్బయ్య భార్య నరసమ్మ అనే ఆమె చీరలాగి లంగానుకూడా పట్టుకొని లాగికొడితే ఆమె తన మానాన్ని కాపాడుకోడానికని ఎవరింట్లోనో ఇంకొకర్ని ఇంట్లో పడితే, ఆ ఇంటాయనకూడా కొట్టారంటే ప్రభుత్వం సాగుతుందా? ఇదంతా శాంతి భద్రతలను కాపాడటానికే సాగుతున్నారా మీరు- ఇంకో కొత్త వెంకన్న అనే అతన్ని హరిజనుడనే మిషపై కొడితే దానిమీద నేను హరిజనుడను కాదు కాపువని అంటే వెళ్ళవా నువ్వు కాపువాడివా! మాలవాడవుకాదా అని చెప్పి తిరిగి కొట్టారంటే హరిజనులకు రక్షణ ఎక్కడ ఉంది?

అందుచేత విశ్వనాథం పంతులుగార్కి ఒక విజ్ఞప్తి. మీరు క్రొత్త పన్నులు తీస్కొచ్చి వేస్తే అది రైతాంగం సహించదు. 1936 వ సంవత్సరంలో రూపాయకు 3 అణాలు అదనపు పన్నులువేస్తే ప్రకాశం పంతులుగారి ఆధ్వర్యాన ఎలాంటి రైతు యాత్రలు జరిగాయో, ఎంత బ్రహ్మాండమైన పోరాటం సాగిందో అదే విధంగా రైతాంగం తమమీదికి ఈ కొత్తపన్నులు రాకుండా చేయడానికి చర్యతీసుకొంటారని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

The House then adjournd for lunch.

After Lunch-2 P. M.

Sri B. RAMAKRISHNA REDDI :—[illegible] ప్రభుత్వపార్టీలో వున్నాను. [illegible] అత్యవసర పరిస్థితులలో కలసి [illegible] ప్రజలకేదో [illegible] అభిప్రాయంతో వచ్చాము. కాని ఈ 5 మాసాలుగా [illegible] లను మూస్తే కొంత నిరాశ కలుగుతోంది. [illegible] మేలుచేయగలిగిన [illegible] ఆదాయవ్యయ [illegible] యిదొక blank cheque మాదిరిగావుంది. ఈ బడ్జెటు [illegible] రెడ్డిగారు తయారుచేసినదానివలెను, [illegible] వలెను వున్నదిగాని ప్రజాప్రభుత్వం యేర్పాటు [illegible] వీలులేదు. మా రాష్ట్ర రాబడి 22 కోట్లు [illegible] యిచ్చారు. దీనికి రెండింతలడబ్బు [illegible] పొందగల 10 [illegible] గాని, అంతకుపైనగాని [illegible] పొందడానికి అవకాశం [illegible]. [illegible] మాన్యాలకు ఒకరూపాయి, 0 12 0 శిస్తువుంది. [illegible] ప్రదేశంలో మూడవవంతు యున్నవి. అవి [illegible] స్వాధీనం [illegible] 5 రెట్లకు పెంపకంచేస్తే, శిస్తు 3 కోట్లవరకు రాబడిని [illegible]. మైనాగములు కొందరు ధనవంతుల చేతుల్లోవున్నాయి. [illegible] స్వాధీనం చేసుకుంటే రాబడిపెరుగుతుంది. [illegible] రాబడి దానివల్ల కొంతవస్తుంది. ఈవిధంగా రాబడిని [illegible] 10 కోట్ల వరకు పెంపుదల చేసుకుంటే చిన్నచిన్న [illegible] దానిని వినియోగించవచ్చు. ప్రతిజిల్లాకు 1 కోటి [illegible] వినియోగిస్తే 3 ఏండ్లలో 3 కోట్లు ఒక్కొక్క జిల్లాకు ఖర్చుపెట్టి [illegible] సహాయం చెయ్యవచ్చు. ఆ ప్రకారంగా రాబడిని పెంచుకోకుండా ఈ వున్న 22 కోట్లలోనే అన్నిపనులు జరగాలంటే కష్టం. Land reformsను గురించి వీరుచేసింది యింతవరకు పూరగాయ [illegible] కన్పించడంలేదు. ముందుముందు యేమిచేస్తారో కూడా వీరుచెప్పలేదు. వెనుక స్వరాజ్యోద్యమ సమయంలోను, కరాచీ కాంగ్రెసులోను, ఆ తర్వాత ఎన్నికల ప్రణాళికలలోను మేము ప్రజలకు అదిచేస్తాము, యిది చేస్తాము అని చెప్పుకున్నారు. పోరంబోకులనుగురించి వెంటనే ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాని ఈ పోరంబోకులు అన్నియిచ్చినా 100కి ఒక్కరికికూడా మనం సహాయం చెయ్యలేము. కాబట్టి ఒక్కొక్క కుటుంబానికి 20 యకరాలకంటె ఎక్కువ ఉండకూడదని యేర్పాటుచేసి మిగతా

భూమిని స్వాధీనంచేసుకొని ప్రజలకు పంచిపెడితే నూటికి 80 మందికి సహాయం చెయ్యగలుగుతాము.

కర్మాగారములను జాతీయంచెయ్యాలి. దేశంలో Prohibition ఎత్తి వెయ్యాలనే అభిప్రాయం సర్వత్రా కనపడుతోంది. దీనిని వెంటనే తొలగించమంటే తొలగించకుండా ఒక కమిటీని వేశారు. ఆ కమిటీకూడా దీనిని యెత్తివెయ్యాలని రిపోర్టుయిచ్చినా, మీరింకా ఆలోచిస్తున్నాము అంటున్నారు. మనకు దీనికి పెట్టడంవల్ల రాబడి 3 కోట్లవరకు తగ్గిపోయింది. Prestige కోసం దీనిని నిలుపుకుందామంటే దీనికి ప్రజాపార్టీ తప్పక protest చేస్తుంది. ప్రభుత్వం పడిపోయినప్పటికి మేము లెక్క చెయ్యము. దీనిని తొలగించాలనే మేము కోరుతున్నాము. ప్రభుత్వం ఖచ్చితంగా Prohibition తొలగించాలని నిర్ణయించుకుని మాకు తెలియజెయ్యాలి.

సిబ్బందిలో corruption పెరిగిపోయింది. కలెక్టర్ల దగ్గరనుంచి లంచాలు పుచ్చుకోవడం మామూలైపోయింది. దీనిని తగ్గించడానికేవిధమైన యేర్పాట్లు చెయ్యలేదు.

Sri G. SURYANARAYANA :— అధ్యక్షా, మనరాష్ట్రపు బడ్జెటును ఆర్థికశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు 3 కోట్లు తరుగుతో ప్రతిపాదించారు. ఈ లోటును పూడ్చడానికి ప్రభుత్వం 3 పన్నులను విధించబోతూంది. ఒకటి నీటితీరువా పన్నును హెచ్చించడం, రెండవది వాణిజ్యపంటలపై పన్ను; మూడవది development tax అభివృద్ధిపన్ను; చివరకు ఈ మూడుపన్నులుకూడా రైతులపైననే విధించడము జరుగుతుంది. దేశమునకు వెన్నెముకవంటి రైతుపైన, ప్రపంచాన్ని పోషించుచున్న రైతులపైన ఈ పన్నులు విధించుచున్నారు. 10 ఎకరములు, పది ఎకరముల లోపుగల రైతులుపైననే ఈ పన్ను ఎక్కువగా విధింపబడుతున్నది. 10 ఎకరములు, అంతకు లోపువున్న రైతుల ఆర్థికపరిస్థితిని ప్రభుత్వం గుర్తించినదని అనుకోలేను. వారి ఆర్థికపరిస్థితి చాలా అధ్వాన్నముగా వుంటున్నది. ఏమీ బాగుగాలేదు. ఈనాడు ప్రపంచాన్నే పోషించుచున్న, దేశమునకు వెన్నెముకవంటి రైతుపైననే పన్నులు పదేపదే విధించడం చాలా శోచనీయం. ఈవిధమైన పన్నులు

పెంచకుండా sales tax ను కొంచెం వృద్ధిచేసినట్లయితే బాగుగానుండెడి. ఇపుడు ప్రజాసామాన్యముయొక్క, రైతులయొక్క ఆర్థిక స్థితులు బాగుగాలేవు వారియొక్క ఆర్థికస్థితిని గమనించకుండా అధిక పన్ను లను వారిపై విధించుట చాలా విచారకరమైన విషయము. ఇక ఈ రోజున హరిజనుల పరిస్థితి మన ఆంధ్రరాష్ట్రంలో ఏమీ బాగుగా లేదు. ప్రత్యేకంగా మా విశాఖపట్నం జిల్లాలోని హరిజనుల పరిస్థితి ప్రభుత్వం గమనించక పోవడానికి నేను చాలా విచారిస్తున్నాను. వారికి అచ్చట బంజరు భూములనుయిచ్చి వారికి భూవసతి కల్పించాలని కోరుతున్నాను. విజయనగరం ఎస్టేటులో దాదాపు 56 లక్షల ఎకరముల బంజరు భూములున్నవి. ఈ భూమిని వారికివ్వాలని అచ్చట హరిజనులు ప్రభుత్వమునకు అనేకసారులు విజ్ఞప్తులు, మెమోరాండములు సమర్పించుకొనియున్నారు. కాని యింతవరకు ఆభూములను హరిజనులకు యిచ్చేవిషయమై ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోనందుకు నేను చాలా విచారిస్తున్నాను. అక్కడ విజయనగరం ఎస్టేటులోని బంజరుభూములను పెద్ద భూస్వాములు, కొన్ని వందలు ఎకరములు ఉన్నవారు స్వాధీనం చేసుకొని సాగుచేసుకొనుచున్నారు. ఈబంజరు భూముల విషయమై హరిజనులు ఎన్నిసార్లు విజ్ఞప్తులు పంపుకొన్నా ప్రభుత్వం గమనించకపోవడం చాలా విచారకరమైన విషయము. హరిజనులకు బంజరు భూములను సాగుచేసుకొనుటకు యివ్వవలయునని మనవిచేస్తున్నాను. ఈ హరిజనుల పరిస్థితి నానాటికి క్షీణ దశకు వస్తున్నది. ఈ హరిజనుల కష్టములను దృష్టియందుంచుకొని, హరిజనోద్ధరణకు ప్రభుత్వం తగుచర్యలు తీసుకొనవలయునని మనవిచేస్తున్నాను. ఇపుడు మనరాష్ట్రంలో హరిజనులు చాలామంది నిరుద్యోగులై ఉన్నారు. S. S. L. C. వరకు చదువుకున్న హరిజనులకుకూడా ఉద్యోగములు దొరుకుటలేదు. చాలా చోట్ల చాలామంది ఉద్యోగస్థులు అస్పృశ్యతను పాటించుచున్నారు. వారు వీరిని ఆఖరికి జవాన్లు పనికికూడా తీసుకొనుటలేదు. అధికారులు అస్పృశ్యతను పాటించడంవల్ల, వారు హరిజనులకు ఉద్యోగాలిస్తే వారు యింట్లోకి రావాలి, కాఫీ తెచ్చిపెట్టాలి. అందుకు పనికిరారు అనే ఉద్దేశముతో వారికి ఉద్యోగములిచ్చుట లేదు. అందువల్ల హరిజనులకు ఉద్యోగములు దొరకక నిరుద్యోగులై పోతున్నారు. దీనంతటికి అస్పృశ్యతను చాలామంది పాటించడమే కారణము. అందువల్ల అస్పృశ్యతను నిర్మూలించాలని నేను కోరుచున్నాను. హరి

Sri G. Suryanarayana] [11th March 1945

జనాభివృద్ధికి ప్రభుత్వం తగు కార్యక్రమమును ఏర్పాటుచేసి తగు చర్యలను తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వారికి తత్ క్షణమే బంజరు భూములను ఇప్పించి వారికి భూవసతి కల్పించాలి.

Mr. SPEAKER:— ఈ విషయమై అధమపక్షం 20 మంది సభ్యులు మాట్లాడారు. దానినే repeat చేస్తే ఏలాగ?

Sri G. SURYANARAYANA:— నేను ఎప్పుడు మాట్లాడినాసరే 2 నిమిషాలు ముందుగానే bell కొడుతున్నారు. చాలా విచారిస్తున్నాను. హరిజనులయొక్క అభివృద్ధికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి. వారికి వైద్య విద్యాసౌకర్యములను కల్పించవలయునని మనవిచేస్తున్నాను. వారికి సాగుచేసుకొనుటకు, బంజరుభూములను, ఇండ్ల నివేశన స్థలములు మంజూరుచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

Sri K. MALAKONDAYYA:— అధ్యక్షా! మన ఆర్థిక శాఖా మంత్రిగారు మన రాష్ట్రపు తొలుదొల్త సంపూర్ణమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను చూచినతరువాత నాకొక అనుమానం వచ్చింది. శుభం పలకరా పెళ్ళికొడకా అంటే పెళ్ళికూతురు ముండెక్కడ చచ్చింది అన్నాడట. ఆలాగ, ఆంధ్రరాష్ట్రం వచ్చింది. ప్రజానీకం అంతా వారికేదో మేలు కల్గుతుందని అనుకుని ఎదురుచూస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రం రావడం వారికి ఆశాజనకంగాఉంది. తీరాచూస్తే ప్రప్రథమమైన ఈ బడ్జెట్‌లోలోటు. ఈ బడ్జెట్ ప్రజానీకానికే మీమేలు చేకూర్చేదిగా కనబడడంలేదు. మన ఆంధ్రరాష్ట్రం ఏవిధంగా, ఎప్పటికి అభివృద్ధిలోకి వస్తుందో తెలియదు. మొత్తంమీద ఈ బడ్జెట్‌ను చాలా జాగ్రత్తగా చదివిచూస్తే మనదేశం తిరిగి బ్రిటిష్ ప్రభుత్వం పరిపాలనలో ఉన్నప్పుడు ఉన్నస్థితికి వచ్చింది. ఈ బడ్జెట్‌లో కేటాయింపులు, అన్నీ ఆ కాలంలో ఉన్నట్లే ఉన్నాయి. ఆంధ్రప్రభుత్వం వచ్చిన తరువాత, ఆ బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనకు, మన ఆంధ్రప్రభుత్వ పరిపాలనకు తేడా నాకేమీ కనబడలేదు. ఉదాహరణకు 1935 వ సంవత్సరంలో, 1938 వ సంవత్సరము మొదలగు బడ్జెటులలో Police Demand క్రింద, మద్రాస్ రాష్ట్రం మొత్తంమీద బ్రిటిష్‌వారు పరిపాలిస్తున్నపుడు, 4 కోట్లు రూపాయలు కేటాయించబడినది. తరువాత 6 కోట్లు

కోటి రూపాయలవరకు పెరిగింది. ఆరోజున మనం [illegible] పాల్గొని, దేశస్వాతంత్ర్యముకొరకై [illegible] ప్రయోగింపబడే పోలీసు నిర్బంధం [illegible] చాల తక్కువగా పోలీసుఖర్చు ఉండేది. [illegible] వారికొరకై ఆంధ్రప్రభుత్వం ఎక్కువ ఖర్చుచేస్తున్న [illegible] మనకు స్వాతంత్ర్యం వచ్చిన [illegible] ఈ పోలీస్ Demand క్రింద 6 [illegible] ఖర్చుపెట్టా [illegible] మును మనం వాలిస్తూవున్నా ఆ పోలీస్ Demand క్రింద [illegible] మాత్రం తగ్గలేదు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత ఆ [illegible] ఉపయోగించడం జరుగుతోంది. పోలీస్ department [illegible] నానాటికి హెచ్చుతోంది గాని తగ్గడంలేదు. [illegible] వచ్చినతరువాతకూడా ఆఖర్చు తగ్గలేదు. మనకు [illegible] వచ్చినా మన బడ్జెట్‌లో ఏమాత్రం మార్పులు ఉండడం లేదు. [illegible] కొత్తమార్పులు వస్తాయని, వారికేవో సౌకర్యములు [illegible] ప్రభుత్వం కల్పించనున్నారని ఆంధ్రప్రజానీకం ఆశతో ఎదురు చూస్తున్నారు. కాని ఈ బడ్జెట్‌లో ప్రజానీకమునకు సౌకర్యములు కల్పించి, [illegible] అభివృద్ధికి తోడ్పడే పథకములేమీ లేవు. బడ్జెట్‌లో ఏమీ మార్పులు లేవు. ఈ బడ్జెట్‌లో నున్న ప్రతీ demand కూడా ఈ విధంగానే ఉన్నది. ఉదాహరణకు చేనేత పారిశ్రామికుల విషయంచూస్తే, ఈ విషయంలోకూడా ప్రభుత్వం తగు సౌకర్యములను, సహాయమును వారికి కల్పించలేదు. మన ముఖ్యమంత్రిగారు ఇదివరలో చేనేతపారిశ్రామికులకు కొంతసహాయం potential గా యివ్వడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. వారికి సరిగా నూలు దొరకక పనిఉండడంలేదు. ఒకవేళ వారు వస్త్రములను తయారుచేసినా వాటికి మార్కెట్‌లో అమ్మకం ఉండదు. ఇప్పుడు చేనేత పారిశ్రామికులు చాలా దుస్థితిలో ఉన్నారు. వారిలో చాలామంది నిరుద్యోగులై ఉన్నారు. వారికి ఒకమాసంలో పనికలగాలంటే మొత్తం రాష్ట్రంపైన 4 వేలో, 5 వేలో బేళ్ళు నూలు అవసరం ఉంటుంది. గుంతకల్లులో చేనేత పారిశ్రామికుల సహకార సంఘములవారు ఒక నూలు మిల్లును స్థాపించారు. వారికి నూలు కొరత తీరిపోతుంది అన్నారు. ఈ గుంతకల్లులోని నూలు మిల్లులో తయారయ్యే నూలు మొత్తం 4 వందలో 5 వందలు బేళ్లకన్న ఎక్కువ ఉండదు. మనరాష్ట్రం మొత్తంమీదవున్న చేనేత

Sri K. Malakondayya] [11th March 1954

పారిశ్రామికులకు ఒక్కొక్క నెలకు 4.5 వేల బేళ్ళు అవసరం ఉంటుంది. నాటికి ఈ గుంతకల్లు మిల్లులో తయారయ్యే నూలు ఎంతమాత్రం చాలదు. వారికి ఇంకా అదనంగా నూలును ప్రభుత్వము సప్లయి చేయవలసిన అవసరం ఉంటుంది. దానికి మరొక నూలుమిల్లు అవసరమని నేను భావిస్తున్నాను. వారు నేసే సెస్సుగాని cess fund గాని సక్రమంగా వినియోగించబడడంలేదు.

Harijan uplift తీసుకుందాము. దానికి 53 లక్షల రూపాయలు వరకు కేటాయించారు. ఈ 53 లక్షలలోనే బావులకుగాని ఇళ్ల స్థలాలకుగాని సప్లయి చేస్తామని చెబుతున్నారు. గుంటూరులో రాష్ట్రం మొత్తంమీద ఒకే హరిజన హాస్టలు వున్నది. అందులో ఇప్పుడు 70, 80 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రు 15 లు కంటె ఇవ్వలేకపోతుంది. అదే విధంగా ఇండ్లస్థలాలుగాని, బావులుగాని ఎంతవరకు పరిష్కారం అవుతున్నాయో నాకు అర్థంకావడంలేదు. నాలుగు సంవత్సరాల నుంచి లెక్కలు తీసుకుంటే ఒంగోలు తాలూకాలో 4 బావులకు మరమ్మతులు చేయించారు. ఇండ్లస్థలాల విషయంలో ఒక ఉదాహరణ చెబుతాను. కరవది అని ఒక గ్రామమువున్నది. 23 సంవత్సరాలనుంచి ఇండ్లస్థలాలు కావాలి అని అర్జీలు పెట్టుకున్నారు. అనేక విజ్ఞప్తులుచేసారు. ఇంతవరకు ఏ రూపంగావున్నదో తెలియదు. 15 సంవత్సరాలనుంచి కొప్పోలు గ్రామంలో మూడుమూళ్ల దారికి హరిజనులు ప్రయత్నంచేస్తుంటే ఇంతవరకు ఇచ్చినవారు పోలేదు. మా టంగుటూరు గ్రామంలో 4, 5 సంవత్సరాలనుంచి డెవలప్‌మెంటు డిపార్టుమెంటు వారు బావి కట్టిస్తామని చెప్పారు. పల్లెలలోని వాళ్ళు బావి త్రవ్వుకున్నారు. ఇంతవరకు రాతికట్టడం ఏమీలేకుండావున్నది. ఈ విధంగా హరిజనుల విషయంలోగాని బంజరు భూముల విషయంలోగాని ప్రభుత్వముచేసే ఆలస్యము చెప్పడానికి వీలులేకపోతున్నది.

Sri D. DASARADHARAMAIAH:— అధ్యక్షా, ఈ 1954-55 సంవత్సరపు బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను. మొత్తం ఆంధ్రరాష్ట్రంలోవున్న 11 జిల్లాలలో

1950-51 Crop report [illegible] ఆదాయం వస్తుందో లెక్క వేస్తే, శ్రీకాకుళం 78, చిత్తూరు 72 [illegible] 68 వచ్చింది [illegible] జిల్లాలు 100 [illegible] బడివున్న నెల్లూరుజిల్లా గురించి ఈ [illegible] విచారకరం. నెల్లూరు జిల్లాలో [illegible] సోమశిల ప్రాజెక్టును యింకా చేర్చ [illegible] విషయం. ఈ బడ్జెటులో [illegible] విద్యను సంబంధించిన వరకు యూనివర్సిటీలకు [illegible] కేటాయించడం అభివృద్ధికరమైన విషయం [illegible] ప్రాథమిక విద్యకు ఎటువంటి సదుపాయాలు [illegible] ప్రాధాన్యమిస్తూ, ప్రత్యేకమైన [illegible] వాలకపోడం విచారకరం. ఆ వంటి credit [illegible] కాకుండా ప్రజాసామాన్యానికి [illegible] సౌకర్యాలు [illegible] వ్రాయపడి వారి అభివృద్ధికోసం పనిచేస్తే చాలా [illegible] విషయం. రాష్ట్రంలోవున్న పరిశ్రమలన్నిటిని జాతీయం చేయడంలో తప్పులేదు కాని పరిశ్రమలను జాతీయం చేసి అభివృద్ధి [illegible] ఎవరి అభివృద్ధికోసము పాటుపడాలి అని విషయమైన [illegible] న్నామో, వారిమీద త్రాగుడుపన్ను వేస్తే, ఆ త్రాగుడుపన్ను [illegible] వృద్ధి సాధించాలి అని చెప్పడం చాలా విచారకరమైన విషయం [illegible] పరిశ్రమలు జాతీయం చేయాలి. త్రాగుడుకూడా అరికట్టాలి. ఎవరో కొంతమంది దొంగతనంగా త్రాగుతున్నారంటే దానిని అరికట్టాలి. డబ్బు కావలిస్తే foreign liquors దిగుమతిచేయించే మనుష్యులమీద వేయవచ్చు కాని కేవలం పల్లెటూళ్ళలోవుండే పేదవారిజనులమీద ఈ సుంకం రుద్ది ఆ పాపపు డబ్బు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలి అని చెప్పడం, దానికోసము సత్యాగ్రహాలు చేస్తామనడం న్యాయంకాదు. ఏ ప్రాంతాల ప్రజలు Prohibition అమల్లోనికి వచ్చాక ఎలాబాగు పడాలనే విషయం ప్రతిసోదరుడికి తెలుసును. పల్లెటూళ్ళలో కనీసం 50% బాగుపడాలని తెలుసును. ఎలాగాఅంటే నాతోవస్తే చూపిస్తాను. వక్కడైనా ఎలా బాగుపడ్డారో తెలియచేస్తాను. బంజరు భూములను పేద లకు పంచాలనే పోరాటం వాళ్ళమీద పన్నులువేసి వసూలుచేసి అభి వృద్ధికరమైన పనులు చేయాలనటం దానిమీద ఉపన్యాసాలు చేయడం

నిజంగా విచారకరమైన విషయం. తరువాత ఆర్థికమంత్రి విశ్వనాథంగారు లోటును భర్తీచేయడానికి రైతులమీద పన్నులు వేయాలి అనిఅన్నారు. Betterment tax, Surcharge tax ఈ రెండు విషయాలు మద్రాసు ఎసెంబ్లీలో వచ్చినపుడు వాటిని Select Committee కి పంపి పరిశీలించినకాని వేయకూడదని చెప్పిన విశ్వనాథంగారు ఈనాడు పన్నులు అధికంగా వేయాలి అనిచెప్పడం, వాటినిగురించి దర్యాప్తు చేయకుండానే బడ్జెటులో చేర్చడం నిజంగా విచారకరమైన విషయం. రెండు సంవత్సరాల క్రితం ఈ సంవత్సరానికి ఏమైనా రైతులో తేడావచ్చిందా ? నీటితీరువ హెచ్చుదల విషయంలో విశ్వనాథంగారు పునరాలోచన చేస్తారని ఆశిస్తాను. Betterment tax విషయంలో ఒకముఖ్య విషయం మనవి చేస్తారు. ఈ సంవత్సరం క్రొత్తగా మీరు నీరు యిచ్చినంతమాత్రాన భూమిపై Betterment tax కట్టే position లో రైతు లేడు. ఈనాడు నీరు క్రొత్తగా సరఫరాచేసినా 6 సంవత్సరాలవరకు భూమిలో ఏమీ పండదు అని వ్యవసాయం తెలియని విశ్వనాథంగారికి తెలియకపోవచ్చుకాని, వ్యవసాయం తెలిసినవారందరికి తెలుసును. Betterment tax 6 సంవత్సరాలు అనంతరం వేయవచ్చునేకాని, కాలువ త్రవ్వించి నీరు యిచ్చినంతమాత్రాన అసలే పెట్టుబడిపెట్టలేని రైతు betterment tax కట్టే స్థితిలోలేడు. ఈ విషయంలో Select committee కి పంపికాని ఒక నిర్ణయం చేయవద్దని కోరుతున్నాను.

Sri K. V. RAMESAM:— అధ్యక్షా, నేను 2, 3 రోజుల నుంచీ చర్చలు వింటూనేవున్నాను. దీనివల్ల మేదైనా ఫలితం వున్నదా? అనేక సూచనలు చేస్తున్నారు. దానివల్ల యేదైనా గట్టి మార్పు అవుతుందా అని సంశయం వస్తున్నది. వెనుకటి సమావేశంలో కొన్ని సూచనలు చేశాను. ఏదీ అమలుకాలేదు. ఇటువంటి సందర్భములో విపరీతమైన ఫలితం వస్తుందా అని అనుమానంగావున్నది. అయినప్పటికీ బడ్జెటుసమావేశంలో కొన్ని సూచనలు చేయవలసివున్నది కాబట్టి సూచిస్తున్నాను. ముఖ్యంగా జిల్లా civil court లో ఒక ఆందోళన వున్నది. జిల్లా మున్సిబుకోర్టు jurisdiction 3 వేలనుంచి 5 వేలవరకు పెంచమని ప్రతిపాదనవున్నది. అది యింతవరకు అమలుకాకపోవడం అన్యాయం. లా మినిష్టరుగావున్న విశ్వనాథంగారు దీనినిగురించి తగిన

యేర్పాటులు చేయాలి. రెండోది కోర్టుఫీజు యాక్టు గురించి చాల ప్రతిపాదనలు వచ్చాయి. Litigants కు expenses హెచ్చుతున్నాయి. ఉదాహరణకు printing charges మొదలైన ఖర్చులు [illegible] వల్ల యెక్కువ చిక్కులున్నాయి. అప్పీల్లు చేయలేక పోతున్నారు. [illegible] మార్పులు చేయడానికి చాల అవకాశం వున్నది. దానికి [illegible] ఏర్పాటులు చేయవలసినదని [illegible] కోరుతున్నాను. Land reforms [illegible] సూచన చేయదలచుకున్నాను. Estates Lands Abolition Act వచ్చిన తరువాత litigation చాలా పెరిగిపోయింది. ఈ [illegible] అన్నింటిని abolish చేసి యావత్తు భూమిని మార్పు [illegible] రయిత్వారీ చట్టం ప్రవేశపెట్టడము సమంజసము. దీనివల్ల కొ[illegible] సూచించినట్లు income రావడమే కాకుండా, litigation [illegible] చేయవచ్చునని నా అభిప్రాయము. అందుచేత inams ను abolish చేసి రైతులకు రైత్వారీ పట్టాలను యిప్పించాలని మనవి చేస్తున్నాను.

తరువాత waste lands గురించి ఒక విషయం చెప్పాలి. జనసమ్మర్థం వున్న గ్రామాల్లో వున్నటువంటి బంజరుభూములను గురించే విషయమై చాలామంది చెప్పారు. కాని జనసమ్మర్థం లేని [illegible] అడవులను, కొండలను అంటి పెట్టుకొని ఉన్న బంజరుభూములున్నాయి. ఈ భూములు నిరుపేదల కిచ్చినందువల్ల వారేమీ చేయలేక వదలి వేయిపోతుంది. అందుచేత గవర్నమెంట్ capital invest చేసి బంజరుభూములు సాగులోనికి తీసుకువచ్చి పంపకమునకు ఏర్పాటు చేయాలి. నిరుపేదలకు యిస్తే కాపురం దూరంగా వున్న భూములకు వెళ్ళరు. కనుక సాగుచేయలేరు. అందుచేత ప్రభుత్వమే యీ భూముల్ని సాగుచేసి పంపకం చేయడానికి ఏర్పాట్లు చేయించాలని సూచిస్తున్నాను.

తరువాత ప్రొహిబిషను విషయమై అనేక సభ్యులు చెప్పారు. నేను ఒకమాట చెప్పదలచుకున్నాను. డిశంబరులో ప్రొహిబిషను విషయమై ఒక కమిటీని వేసామని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు ఆ కమిటీ తన రిపోర్టును దాఖలుచేసింది. అందువల్ల ఆకమిటీ సిఫార్సులను పరిపూర్ణంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఈ సిఫార్సులను ఆచరణలో పెట్టకపోతే అనేకమంది సభ్యులలో ప్రభుత్వం తన ప్రతిష్ఠను కోల్పోతుందని నాకు

చాల అనుమానంగావున్నది. అందుచేత తీవ్రంగా ప్రభుత్వం ఆలోచనచేసి యీ కమిటీ సిఫార్సులకు అమలుచేయడానికి శ్రద్ధవహిస్తారని నేనుఆశిస్తున్నాను. Final గా minor irrigation policy విషయంలో ఒక మాట చెప్పవలసివున్నది. ఇప్పుడు long range policy, short range policy అనివున్నది. దానిలో ప్రభుత్వం long range policy అనుసరించి పెద్ద ప్రాజెక్టులకు పూనుకుంటున్నది. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో అనేక గ్రామాలకు irrigation facilities లేవు. ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు, సంజీవరెడ్డిగారు యీ ప్రదేశాల్లో పర్యటించి - పుడు విశాఖపట్టణజిల్లా, శ్రీకాకుళంజిల్లా పరిస్థితులు స్వయంగా తనిఖీ చేశారు. అధమపక్షం ఒకకోటిరూపాయలు minor irrigation కు శాంక్షను చేయిస్తాం అని చెప్పివున్నారు. దానివల్ల ప్రజలు ఎంతో ఆశాభావంతో సంతోషించారు. కాని యీ బడ్జెటులో దానిగురించి ఎటువంటి సూచనలూ కానరావడంలేదు. ఏవిధంగా చేస్తారో మాకు తెలియదు. దానిగురించి ఆందోళన తీవ్రంగావున్నది. విశ్వనాథంగారికి యీవిషయాలు అన్నీ స్వయంగా తెలుసు. ముఖ్యంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న estates లో minor irrigation విషయమై allotment చేయాలని కోరుతున్నాను. రెండోది తాలూకా హాస్పిటల్సును గవర్నమెంటు హెడ్ క్వార్టరు హాస్పిటల్సుగా మార్చేటంగుకు చర్యతీసుకోవాలి. ముఖ్యంగా చోడవరం తాలూకా హాస్పటలును గవర్నమెంటు హాస్పిటలుగా మార్చడానికి ఏర్పాట్లు చేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

Sri P. VENKATASUBBAIAH:-అధ్యక్ష మహాశయా, సహకారసంస్థల పరిపాలన విషయమై కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. ప్రస్తుతం సహకార సంస్థల పరిపాలనలోనే audit విలీనం అయివున్నది. Audit శాఖ వేరుగా వున్నట్లయితే auditors చేసే సూచనలు enforce చేయడానికి వీలుంటుంది. పరిపాలనలోనే audit వుంటే Dy. Registrar of Co-operative Societies సక్రమంగా పరిశీలించడానికి వ్యవధిలేకుండా పోతుంది. ఎందుకంటే ఆడిటర్సు పరిశీలించి Dy. Registrar లోపాలను చూపించే విషయంలో భయపడి లోపాలను point out

చేయకుండా వున్నారు అందువల్ల నేటి co-operative stores ఏ స్థితిలో వున్నాయో అందరికి తెలుసు. అందుచేత కోఆపరేటివ్ పరిపాలనా వ్యవస్థనుండి ఆడిటును ప్రత్యేకించాలని మనవి చేస్తున్నాను. తరువాత సహకార సంఘాల విషయంలో సంఘాల number పెంచడమే అభివృద్ధిగా ప్రభుత్వం భావిస్తున్నది. కాని ఆర్థిక స్తోమత అభివృద్ధి చేయ వలసి వున్నది. Cooperative Commonwealth స్థాపించాలని అను కున్నాం. Co-operative సంస్థలు పని చేస్తున్నాయి. ఈ కోఆపరేటివ్ సంస్థలు యేవిధంగా పనిచేయవలసినది. ఉమ్మడి రాష్ట్రంలో ఒక బడ్జెటు సమావేశ వుపన్యాసంలో సూచించాను. దానిని ప్రభుత్వం గుర్తించినట్లు కనబడదు. Dy. Registrars లు వెళ్లడం కొంత కాలం పడుతుంది. గనుక Cooperative Sub Registrarsసంఖ్య పెంచి jurisdiction తగ్గించినట్లయితే defects rectify చేయించడానికి ఎక్కువ అవకాశం వుంటుంది. తరువాత central Cooperative Stores వున్నాయి. ఇవి కంట్రోలు సమయంలో బాగా పనిచేసి reserve funds చేర్చాయి. కంట్రోల్సు తీసివేసిన తరువాత యీ Central Cooperative Stores కు పనిలేకుండా పోయింది. వుప్పు మొదలగువాటిని యీ సెంట్రల్ కోఆపరేటివ్ స్టోర్సు మూలంగా సప్లయికి ఏర్పాటుచేస్తే యీ స్టోర్సుకు పని వుంటుంది.

అదీకాకుండా fertilizers, chemical manures వాండ్లకు monopoly యిచ్చినట్లయితే పని కల్గుతుంది. యిక యీ Co-operative society debts పై moratorium యివ్వాలి. యీ co-operative marketing society లు Central Co-operative Banks కు ఇవ్వవలసిన అప్పులకు కాలవ్యవధి యివ్వాలనిపిస్తున్నాను. లేకపోతే రైతులు యీ అప్పులను చెల్లించుకోలేకపోతారు N. G. O.లు house building societies లో ఇండ్లుకట్టుకొడానికి loans వాండ్ల insurance policy 90% surrrender value వుంటనే sanction చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగులు loans తీసుకోవాలంటే కనీసము 20 సంవత్సరములైన సర్వీసువుంటేనేగాని వాండ్లకు అప్పు దొరకదు. దీనినిబట్టి క్రొత్తగా ప్రవేశించిన ఉద్యోగులకు యీ loans లభించవు. కనుక ప్రభుత్వ ఉద్యోగులకు వాండ్ల వేతనాలకు ఆరింతలు

Sri P Venkatasubbaiah] [11th March 1954

అప్పుయిచ్చినట్లయితే వాండ్లకు house building societies లో యిండ్లు కట్టుకోడానికి వీలుంటుంది. ఆ అప్పును 72 కంతులలో తీర్చడానికి గడువు యివ్వాలి. Projects విషయంలో రాజంపేట తాలూకా లోని బాదనగాడు ప్రాజెక్టును తీసుకోమ్మని మనవిచేశాము. యీ ప్రాజెక్టుక్రింద 60 లక్షల ఖర్చుతో 80 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. ఉమ్మడిరాష్ట్రము యీ ప్రాజెక్టును మూలపడేసింది. యీ ప్రాజెక్టు కట్టినట్లయితే 30 వేల ఎకరాలు సాగుపౌతుంది. కనుక యీ ప్రాజెక్టులను తీసుకోవాలని మనవిచేస్తున్నాను. యీ రాజంపేటకు యే ప్రాజెక్టు కూడ ఉపయోగపడదు. గండికోట ప్రాజెక్టు కడపవరకు మాత్రమే. తుంగభద్రా హైలెవల్ చానల్ కడపవరకు మాత్రమే. K. C. canal కూడ కడపవరకు మాత్రమేఉపయోగపడుతుంది. హరిజనుల విషయాలో ప్రభుత్వం 10 లక్షలు కేటాయించింది. దానికి మా సంతోషము వెలిబుచ్చుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri P. RAMA RAO:— అధ్యక్షా, మనముందున్న Budget ప్రజల budget కాదు. ఇది నిరంకుశ ప్రభుత్వముయొక్క విధానానికి ఉదాహరణగా వున్నదని మనకు కనబడుతుంది. ఎందుకంటె యీ budget లో ప్రభుత్వం యంత్రానికి పోలీసు సిబ్బందిని పెంచడానికి ప్రతి సంవత్సరానికి ఖర్చు పెరుగుతుంది. ప్రజలకు కావలసిన విద్యా సౌకర్యాలకుగాని agriculture కు గాని చూచినట్లయితే బడ్జటులో ఖర్చు తగ్గిపోతున్నది. ఇది ప్రజల budget కాదు. నిరంకుశ ప్రభుత్వంయొక్క చిహ్నము గావుంది అంటున్నా. ఎప్పుడుచూచిన కొత్త పన్నులు ప్రారంభమౌతూ వుంటాయి. ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వము బడ్జటును కొత్తపన్నులతో ప్రవేశపెట్టినట్లుగనే ఇప్పుడుకూడ కొత్తపన్నులతో ప్రారంభించడమైంది. ఎవరిపైన వేస్తున్నారు పన్నులు? విశ్వనాథంగారు తమ ఉపన్యాసములో పరిస్థితులు బాగున్నాయని పంటలకు ధరలు బాగున్నాయని ప్రజల పరిస్థి బాగుందని అన్నారు. కాని దీనిలో ఆఖరు పేజీలో యిచ్చిన లెక్కలను చూచినట్లయితే ధరలనుగూర్చి index తెల్పుతుంది. పన్నుల వేయదలచిన కొన్ని పంటల ధరలు చూచినట్లయితే వేరుశెనగ index July లో 954 వున్నది. December లో 572 వరకు పడిపోయింది. ప్రత్తియొక్క index మేలో 564

వున్నది డిసెంబర్‌లో 502 వరకు పడిపోయింది. ఆలాగే పొగాకు 607 జూన్‌లో వుంటే 1953 August నాటికి 379 వరకు పడిపోయింది. ఈ విధంగా వ్యాపార పంటలయొక్క ధరలు రోజురోజుకు పడిపోవడము జరుగుతున్నది. రైతులకు పంటలు వచ్చేసరికి ధరలు పడిపోవడము రైతు కొనవలసివచ్చేసరికి గింజల ధరలు పెరగడమువల్ల వాండ్లు అప్పులపాలౌతున్నారు. ఇది గ్రామాలకు వెళ్ళితే కనపడుతుంది. ప్రభుత్వము. ప్రజలను యీ క్లిష్టపరిస్థితులనుండి కాపాడడానికి ఎట్టిప్రయత్నము చేయడము లేదు ధరలు నిలకలడగాయుంచుటకు ఏచర్యలు తీసుకొనుటలేదు. Budget ఉపన్యాసంలో ప్రజలు నష్టపడుతున్నారని కనీసము సానుభూతికూడ తెలియబరచలేదు. ధరలు పడిపోవడమువల్ల రైతులు నష్టపడి అప్పులపాలై దుస్థితిలోవుంటే, ప్రభుత్వము ఈ వ్యాపారపంటలపై పన్నులు వేసే సూచనలు తీసుకొచ్చింది. అసలు కృంగిపోతున్న రైతులమీద పన్నులువేయడానికి కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ ఆమోదించలేదు. రామబ్రహ్మముగారు మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఎప్పుడు చూచిన పన్నులను వ్యతిరేకిస్తుంటారు అన్నారు. మేము బాధపడుతూవున్న బీదప్రజానీకము మీద పన్నులువేయడానికి వ్యతిరేకించుతాము కాని భూస్వాములమీదను, లక్షలు సంపాదించిన కోటీశ్వరులమీద పన్నులువేస్తే కమ్యూనిస్టులు వ్యతిరేకించడము జరుగదు. ఆవిధంగాచేసినపుడు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికి support చేస్తుంది. బడ్జెటులోచూపిన అనేక పెద్దపద్దులు ఖర్చులు అవుతున్నాయనే నమ్మకములేదు. మంత్రిగారి ఉపన్యాసముచూస్తే, వారికే అటువంటి నమ్మకము ఎక్కడ కనబడదు. క్రిందటి బడ్జెటులో క్రిష్ణా రెగులేటరుకు 20 లక్షలు ఖర్చుచూపెట్టారు. అది ఖర్చు అవుతుందన్న నమ్మకంలేదు. జనవరిలో పని ప్రారంభించుతామని సంజీవరెడ్డిగారు చెప్పివారు. పని వెనుకపడింది. మార్చివచ్చినా పనిప్రారంభించలేదు. మే వచ్చేవరకు వర్షాలుపడి కృష్ణవస్తుంది. పని ఆగిపోతుంది. అందుచేత ఆ మొత్తం ఖర్చుకాదు. ఇలాగే అనేక పద్దులున్నవి. కావాలని అనేక పద్దులుచూపించి లోటు చూపించడము జరిగింది. లోటును సృష్టించడానికి ఈ మధ్యపాననిషేధము ఒక కారణము. ప్రజలు వద్దన్నట్టి, ప్రభుత్వకమిటీలు వద్దన్నట్టి ఈ చట్టాన్ని ఎందుకు అమలుజరవాలి. అందుచేత లోటు బడ్జెటు కావడానికి ప్రభుత్వముదే బాధ్యత అవుతుందికాని ప్రజలు బాధ్యులుకారు.

Sri P. Rama Rao] [11th March 1954

ప్రభుత్వ ఆదాయాన్ని నష్టపరుస్తూ, ప్రజలమీద కొత్తపన్నులు రుద్ది నిరంకుశంగా మీ విధానములు అమలుజరుపుటకు ప్రయత్నించుచున్నారు. ప్రజలు ఏమిచెప్పుతున్నా పెడచెవినిబెట్టి మీ విధానము కొనసాగించుకోడానికి ప్రయత్నించుతున్నారు. యిటువంటివాటిని కమ్యూనిస్టుపార్టీ సహించదు. క్రొత్తపన్నులు వేయటమనే మీ విధానాన్ని ఎప్పుడూ సపోర్టు చేయటం వుండదు. మీ నిరంకుశ విధానానికి ప్రజలను బలిచేయుటమనేది ఎప్పుడూ జరుగదు. మీరు ప్రజల ఉపయోగమునకు ఏమిచేశారు ? ప్రజలవిషయం ఏమైనా ఆలోచిస్తున్నారా? 1948 సంవత్సరములో జమీందారీ యెస్టేటు రద్దుబిల్లును ప్రవేశపెట్టారు. ఆ బిల్లువలన ప్రజలు ఆశించినది ఏమి నెరవేరలేదు. ఆ బిల్లులువలన ప్రజలకేమి లాభంజరుగలేదు. కొత్తచిక్కులుకూడా వచ్చినవి. అందుచేత ప్రజలు చాలా బాధపడుచున్నారు ఈ విషయంలో చట్టం లో మార్పులు తీసుకొనిరావాలనీ క్రిందటి శాసనసభలో అనేకమందిసభ్యులు మాట్లాడారు. దీనిమీద cut motion కూడా తీసుకొనిరాబడింది.

కాని ప్రభుత్వం ఆ బిల్లును మార్పులు చేయుటగురించి ఆలోచిస్తున్నట్లు ఏమీకనిపించదు. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ జమీందారీసమస్య మనరాష్ట్రములో చాలా ప్రధానమైన భాగంగా వున్నదనే మాట అందరికి తెలుసును ఈ ఎస్టేటుగ్రామాలలో వెంటనే సర్వేచేయవలసిన అవసరమున్నది. కాని ఈ పని చురుకుగా సాగుటలేదు. ఈమధ్య అసెంబ్లీలో యెంతకాలంలో సర్వేపూర్తిఅగుతుంది అని ప్రశ్నవేస్తే, 10 సంవత్సరాలలో పూర్తి అవుతుందేమో చెప్పలేమన్నారు. రైతులకు పట్టాలు లేనందువల్ల చాలా బాధలు పడుచున్నారు. తక్కావిబుణాలు కావాలన్నా - లాండ్ మార్టుగేజి అప్పు తెచ్చుకోవాలన్నా యితర కోట్ల అప్పులు తీసుకోవాలన్నా, సరియైనపట్టాలు లేకపోవుటచేత, రైతాంగము చాలా బాధపడుతున్నారు. కాబట్టి యీ జమీందారీ భూములను వెంటనే సర్వేచేయించవలసిన అవుసరంవున్నది. ప్రభుత్వం అందుకు తగినచర్యలు తీసుకొనటంలేదు. సర్వేస్టాఫును పెంచి, కనీసం రెండు సంవత్సరములలోనైనా సర్వే సెటిల్ మెంటు పూర్తిచేయించుటకు ప్రభుత్వం కృషిచేయాలి. ప్రజాఅవసరాలను గుర్తించి పనిచేయనంతకాలం యీ ప్రభుత్వం ప్రజల సానుభూతినిగాని, ప్రతిపక్షం సహాయాన్నిగాని

పొందలేదు. యీ బడ్జెటు ప్రజలకు ఉపయోగపడదు కావున దీనిని త్రోసివేయవలసిందిగా కోరుచున్నాను.

* Sri A. NEELADRIRAO REDDI :— అధ్యక్షా, 1954-55 బడ్జెట్ అతిక్లిష్టపరిస్థితులలో మన ఆర్థిక మంత్రిగారు తయారు చేసినందులకు, అభినందిస్తున్నాను. కాని అవకాశాలున్నా బడ్జెటును లోటుచేసినందులకు శోచనీయముగా వున్నది. ఈ బడ్జెటులో ముఖ్యమైనది ఏమంటే, పల్లెగ్రామాలలో వున్నటువంటి ప్రజాసౌకర్యానికి కావలసిన సహాయాలు చాలా తక్కువగా వున్నవి. పట్టణవాస్తవ్యులకు అవకాశాలు ఎక్కువగా యిచ్చినట్లు తోస్తున్నది ముఖ్యముగా వ్యవసాయశాఖలో అనేక ప్రాజెక్టులువున్నమాట నిజమే. మైనర్ యిరిగేషన్ పట్ల ఎక్కువ ప్రాముఖ్యం, శ్రద్ధ చూపినట్లు కనుపించదు. మైనర్ యిరిగేషన్ పట్ల చాలా యెక్కువశ్రద్ధ పడవలసిన అవసరంవుంది ఎంత వరకు సహాయాలు యివ్వవలెనో అట్టి ఏర్పాట్లు బడ్జటులో తక్కువగా వున్నవి. గుడ్డ విషయములో చూస్తే చేనేత పారిశ్రామికులు పడుచున్న కష్టాలు, వారు చేయుచున్న ఆందోళనలు, ప్రతివారికి తెలిసినవే. వారికి చీరలు, దోవతలుపట్ల సహాయములు ఎక్కువచేస్తే ఆ ప్రజలకు చాలమట్టుకు బాధలుతగ్గుతవి. నివేశన స్థలాల గురించి హరిజనులు పడుచున్న అవస్థలు చాలా వున్నాయి. కాబట్టి వారికి తగిన సహాయము వెంటనే కలుగజేస్తే మంచిది అగ్ని ప్రమాదాలకుయిస్తున్న డబ్బుచాలా తక్కువ. అది ఎక్కువ చేయాలి. టింబర్ మొదలుకొని యితర పరికరాలు చాలా ఎక్కువ ధరలుగా వున్నాయి గనుక, యింటికీ 50-0-0 లకు తక్కువ కాకుండగా యివ్వాలి. విద్యా విధానములో పల్లె గ్రామాలలో ప్రాథమిక విద్య యెక్కువగా వున్నది. వారికి నూతన ప్రాథమిక విద్య గొడ్డలి పెట్టుగావున్నది. దానిని సవరించవలసినదిగా సూచిస్తున్నాను. వైద్యం విషయములో ప్రతిచోట వైద్యం వున్నదికాని పల్లెగ్రామాలలో లేదు. రెండువేల జనాభా గల ప్రతి గ్రామములోను వైద్యచికిత్స సౌకర్యం చేయవలసినదని, నా కోరిక. ఈ వైద్య విషయములో ముఖ్యమైనది ప్రసూతి. మాతాశిశువుల జీవితములు కాపాడటం ముఖ్యం కాబట్టి ప్రతి గ్రామంలో మిడ్ వైఫ్ (Mid-wife) సహాయములు తప్పక ఏర్పాటుచేయాలి. చాలాచోట్ల

యిటువంటి సంరక్షణ శెంటర్సు లేవు. పల్లెలలో మంత్రసానుల సౌకర్యం ఏర్పాటు చేయటంచాలా అవసరం. రహదారీలు, కొన్నిచోట్ల రోడ్లువున్నాయి. పల్లెల్లో వారికి మామూలు సౌకర్యాలకు, రవాణా సౌకర్యాలకు రోడ్లులేవు. రహదార్లను ముఖ్యంగా పల్లె గ్రామాలలో ఎక్కువగా వేయాలని కోరుతున్నాను. లోటు Budgetను గురించి కొంచెము చెప్పాలి. ఇదిసులువుగా సవరణ చేయటానికి అవకాశంవున్నది. మద్యపాన నిషేదం పెట్టారు. అది ఎందుకు? రామమూర్తి కమిటీలో ఏదోచెప్పారుగదా? దానిని వెంటనే అమలులో పెట్టితే, ఈ మూడు కోట్లు లోటు పోవటానికి చాలా అవకాశమున్నది. ఇంకో సూచన. మనకు మెడ్యూలు ఆఫ్ రేట్సులో అధిక రేట్లు అనవసరముగా వుండుటవల్ల మనకు 100 కి 25 రూపాయీలు ప్రభుత్వానికి నష్టమువస్తున్నదని చెప్పగలను. అది ప్రతితాలూకాలో సవరణ చేయాలి. నేను వెనుక బడిన శ్రీకాకుళం జిల్లానుండి వచ్చాను. వంశధారా ప్రాజెక్టు గాలిలో ఎగిరిపోయింది. బాహుదా ప్రాజెక్టు ఒకటి, మహేంద్రతనయ, వాడిగాం ప్రాజెక్టులువున్నాయి. వీటకు estimateలు తయారై యున్నవి. వాటిని వెంటనే అమలులోనికి తెస్తే చాలా యకరాలు సాగు అవటానికి అవకాశాలున్నవి. గొణామరి గడ్డ ఉద్దానం ప్రాంతములో వుంది. దానిని బాగుచేయించాలి. దానిని బాగు చేయిస్తే బర్మా కాందిశీకులకు యివ్వవచ్చును. చాలాభూమి, సుమారు 5000 ఎకరములు, సాగు అవుతుంది. నీటి వనరులు, సౌకర్యాలు బాగా కలుగచేయించాలి.

Sri S. KASI REDDI:—అధ్యక్షా, ఈ బడ్జెటు ఆంధ్రజాతికి ఆశాజనకంగా మాత్రం లేదని తప్పక చెప్పవలసియున్నది. ఎందువల్లనంటే గతసారి, మేము అనేక సూచనలు ప్రభుత్వనికి చేయడం జరిగింది. ముఖ్యముగా మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దుచేయాలని, జమీందారుల కిచ్చేటటువంటి నష్ట పరిహారాన్ని వాయిదా వేయాలని, జమీందార్లు ఇవ్వవలసినటువంటి బకాయిలు వసూలు చేయాలని ఈవిధముగా అనేక సూచనలు చేశాము. అంతేకాకుండా, బంజర్లు దాదాపు 35 లక్షల ఎకరాలున్నాయి. వాటిని పేదప్రజానీకానికి పట్టాలు ఇచ్చినట్లయినా, ప్రభుత్వానికి ఎక్కువ డబ్బువస్తుందని చెప్పడం జరిగింది, ఇంతేకాకుండా, భూస్వాములమీద అదనపు పన్ను వేసినట్లయితే, ఎక్కువ డబ్బు రాక

డానికి అవకాశమున్నదని కూడ చెప్పడం జరిగింది. ఈ సూచనలలో ఏ ఒక్కటిగూడ ప్రభుత్వము అనుసరించనందువల్లనే, ఈనాడు ఈ బడ్జెటు తయారైంది. పోనీ, ప్రభుత్వము దీనిని సమర్థించుకోడానికి ఏవైనా అభివృద్ధి ప్రణాళికలు పెట్టారా అంటే ఈ బడ్జెటులో అలాంటి సూచనలు కూడ లేవు, మన రాష్ట్రములో వెనుక బడిన ప్రాంతాలు అనేకము ఉన్నాయి. ఈ ప్రాంతాలలో ముఖ్యంగా చేయవలసిన అలాంటి పనులు ఎన్నో ఉన్నాయి. సాధారణంగా చిన్న చిన్న రోడ్లు, చెరువుల repairs కు గూడ కావలసిన మొత్తం కేటాయించకుండా, కేవలము 8 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. ముఖ్యముగా వెనుకబడిన ప్రాంతాలలో ఎటువంటి అభివృద్ధి ప్రణాళికలు గూడ కనిపించడంలేదు. కేవలం ఉపన్యాసంలోనే వెనుక బడిన ప్రాంతలమీద మాకు చాలా ప్రేముఉన్నదని చెప్పడం జరుగుచున్నది గాని, ఆచరణ రూపములో మాత్రము ఏమి కన్పడడంలేదు. ఉదాహరణకు నెల్లూరు జిల్లా వెనుకబడిన ప్రాంతము. అక్కడ hospitals కు గాని hostels కుగాని, లేక ఏవైనా repairs కు గాని డబ్బు కేటాయించలేదు అంటే, ఈ ప్రభుత్వానికి వెనుకబడిన ప్రాంతాల పైన ప్రేము ఏమాత్రము ఉన్నదో తెలుసుకోవచ్చు. ఆ ప్రేమంతా వట్టిబూటకపు మాటలలో మాత్రమే.

తరువాత ముఖ్యమైన నందికొండలాంటి జాతీయ ప్రాజెక్టులు ప్రారంభించడానికి ఒక స్పష్టమైనటువంటి ప్రణాళిక యీ ప్రభుత్వానికి లేదు అనేది రోజూచేస్తున్నటువంటి ఉపన్యాసాలవల్ల స్పష్టమౌతున్నది. ఈ నందికొండ ప్రాజెక్టు కొన్నిలక్షల ఎకరాలను సాగులోకి తీసుకొని రాగలిగినటువంటిది అయినపుడు, దీనికి సంబంధించిన నివేదికలు త్వరగా పంపకుండా ఈ ప్రభుత్వము ఆలస్యంచేస్తున్నది. నైజాము ప్రభుత్వము సిద్ధముగా ఉండినప్పటికినీ, అక్కడి ఇంజనిర్లు నందికొండ ఆనకట్ట 590 అడుగులు వుండాలని చెబుతున్నాకూడా, ఈ ప్రభుత్వము దాన్ని పట్టించుకోకుండా, ప్రజలు అనుమానించేటటువంటి పద్ధతిలో వ్యవహారం జరుగుతున్నదనేది స్పష్టమగుచున్నది. ప్రజలకు కావలసినటువంటి పనులు మాత్రము చేయలేదు కాని ప్రజలదగ్గరనుండి పన్నులు వసూలుచేయడానికి మాత్రము తయారవుతుంది. వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజల కష్టసుఖాలు గమనించకుండా, నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలైన దర్శి,

Sri S. Kasi Reddi] [11th March 1954

పొదిలి తాలూకాలలో పంటలు లేకుండాపోయినప్పటికిని, ఒక్కొక్క తాలూకానుంచీ 1356 ఫసలీనుంచి 1363 తో సహా పన్నులు 5, 6 లక్షలు వసూలుచేయడానికి ఈ ప్రభుత్వము తయారైంది. ఒక్కొక్క తాలూకానుండి 5, 6 లక్షలు వక్కసారి వసూలుచేయుడానికి పూను కొన్నది. కాని ఆప్రాంతాల అభివృద్ధికిగాక ఏవిధంగాను ఖర్చుచేయడానికి సిద్ధంగాలేరు.

తరువాత ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనము చాలా పెరుగు తున్నది. Forests కు సంబంధించిన భూమి తగాదాలలో పోలీసులు అనవసరముగా జోక్యం కలిగించుకొని లంచాలు తీసుకోవడం చూస్తు న్నాము. ఉదాహరణకు ఈమధ్య దర్శితాలూకా వితలాపురము అనే గ్రామంలో ఒక పెత్తనందారుడుఅక్కడి రైతులపై దాడిచేసి వారిని గండ్ర గొడ్డండ్లతో కొట్టడం జరిగింది. ఆసందర్భమున పోలీసులు దెబ్బలుతిన్నపక్షం వారితోసహా కొంతమంది రైతులనే అరెస్టుచేశారు. ఇది న్యాయము కాదు అని చెప్పినటువంటివారిని కూడా అరెస్టుచేసి, అక్కడికి నాలుగు మైళ్ళ దూరములోనున్న Police Station కు చిన్నబిడ్డతల్లులతో సహా 40 మందిని తీసుకువెళ్ళి ఎండలోవుంచి వారిని నానాయిబ్బందులు పెట్టారు. విచారణ జరపలేదు. విచారణలేదని C. I. చెప్పిపంపలేదు. పోలీసు జులుము ఈరకంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత దర్శి తాలూకా నాయుడుపాలెము గ్రామములో వెయ్యిఎకరాలు forest భూమివుంటే, దానిని అక్కడవున్న కురిచేడు, పొట్లపాడు, బాదాపురం హరిజనులు, బోయలు, లంబాడీలు చేసుకుంటూవుండేవారు. ఆ భూమిని వాళ్ళకు యివ్వలేదు. కాని చౌటపాలెంలో 50, 60 ఎకరాలు భూమిగల వాళ్ళుమాత్రం ఉంచుకొనేటట్లు చేస్తూ వారిని ప్రభుత్వం సమర్థించింది. తరువాత ఇనాములు విషయంలో estates స్వాధీనం చేసుకొన్నవాటికి పట్టాలుయివ్వకుండా, పోలీసులకు ఎవరు లంచాలుయిస్తే, వారు సాగు చేసుకోవచ్చునని తీరులో వ్యవహారం జరుగుచున్నది; అగ్రహారము దారు లకుమాత్రమే యిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇటువంటి విధానాన్ని ప్రజలు ఒప్పుకోరు. మీరు వారికి సమాధానం చెప్పుకోవలసియుంటుంది. కనుక యిప్పటికైనా ప్రభుత్వము తమ దృక్పథాన్ని మార్చుకొని పేదప్రజలకు తోడ్పడవలసిందని విజ్ఞప్తిచేస్తూ విరమిస్తున్నాను.

Sri C. PRABHAKARA CHOUDARY:— అధ్యక్షా, చేనేత పారిశ్రామికులు, వారియొక్క నిరుద్యోగ సమస్యనుండి బయట పడడానికిగాను ఉద్దేశించి రెండు సంవత్సరాలు అయింది. క్రిందట మద్రాసు రాష్ట్రంలో ఉండినపుడు ఈవిషయంలో ఒక తీర్మానం చేశారు. రంగుచీరలు, దోవతులు చేనేత పారిశ్రామికులకు ప్రత్యేకంగా కేటాయించాలి అనే తీర్మానంచేసి కేంద్రప్రభుత్వమునకు recommend చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆంధ్రప్రభుత్వము ఏర్పడిన తరువాతకూడ అదే తీర్మానం pass చేయబడింది. కాని, ఇంతవరకు అది అమలు జరుప బడలేదు. ఇది ఇంతవరకు అమలు జరపబడనప్పుడు మన ప్రభుత్వము మరేమైన చర్య తీసుకొన్నదా? కనీసం మన రాష్ట్రంలో ఆ చేనేతబట్టను ప్రోత్సాహించడానికిన్నీ, మిల్లుబట్టను నిరుత్సాహపరచడానికిని ఏమైనా చర్యతీసుకుంటుందా అంటే ఏమిలేదు. ఆ తీర్మానంకూడ కేవలం వీరి కళ్లనీళ్లు తుడవడానికేనని చెప్పవలసి వస్తున్నది. అసలు ముఖ్యంగా చేనేత బట్టలు అమ్ముడు కావడంలేదు. మూలధనమంతా నిలువ సరుకుపైన వుండి పోయింది. అందుచేతనే ఈ క్లిష్టపరిస్థితి ఏర్పడింది. అసలు విషయమేమి టంటే నూటికి 40 వంతులు ఎక్కువధరకు నూలు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. సాధారణంగా చేనేతపరిశ్రమ మిలుబట్టలతో పోటీచేయడం చాలా కష్టంగా ఉంటుంది. అందులోను నూలుధర మరీ ఎక్కువగా ఉన్నప్పుడు ఇది ఇంకా కష్టంగా యుంటుంది.

ఇక చేతిపరిశ్రమలు అభివృద్ధి గురించి ఆలోచించినట్లయితే, ఈ రాష్ట్రంలో తోళ్లపరిశ్రమ చాలా నష్టపడిపోయింది. చాలాచోట్ల ఈ shops మూసివేశారు. దీని అభివృద్ధికి మన రాష్ట్రములో అవకాశా లున్నాయి. వాటికి ప్రత్యేకంగా పెట్టుబళ్లు లేకపోవడంవల్ల మూలపడి నాయి. దానినిగురించి ప్రభుత్వము కృషిచేయవలసి ఉంటుంది. అంతే కాకుండా మన రాష్ట్రంలో, చాలా పట్టణాలలో metal industries, చాలాచోట్ల ఉంటూ యుండేవి. వీటిని గురించి ప్రభుత్వము ఏవిధమైనటువంటి జాగ్రత్త తీసుకోనడంలేదు. ఈ పరిశ్రమకు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టవలసి యుండుటవల్లను, మాడిసరుకుల ధరలు ఎక్కువగా పెరిగిపోయి తయారైనటువంటి సరుకు ధరలు తగ్గపోవడం చేతను ఈపరిశ్రమకు పోటీవచ్చినందువల్లను, ఈపరిశ్రమ పూర్తిగా వెను

Sri C. Prabhakara Choudary] [11th March 1954

కకు పడిపోయింది. దీనిని కాపాడడానికి ఏవిధమైన చర్య ప్రభుత్వము తీసుకోలేదు. కేవలం ప్రచారంతో మాత్రము, మేము చేతిపరిశ్రమలు అభివృద్ధి పరుస్తున్నాము. స్కూళ్ళలో ఖద్దరు వడికిస్తున్నాము, దీనికిగాను కొన్ని ఆశ్రమములు ఏర్పాటు చేశాము, అదిచేశాము, ఇది చేశాము అని చెప్పడం జరుగుచున్నదేగాని, నిజంగా వీటి అభివృద్ధి ఏమాత్రం కనుపించడం లేదు. ఎక్కడో కొంతమంది ఖద్దరు వడకుచుండినంతమాత్రం చేత, చేతిపరిశ్రమలు వృద్ధిపొందుతున్నాయని చెప్పడం సరియైనదికాదు, వీటి అభివృద్ధికి ప్రభుత్వం నిజంగా ఏమిచేయడంలేదనే చెప్పవలసియున్నది.

అంతే కాకుండా మన దేశములో పట్టణములలో అనేక చోట్ల యీ metal పరిశ్రమ చక్కగా జరుగుచున్నది. రాష్ట్ర ప్రభుత్వం యీ పరిశ్రమను వృద్ధిచేయటానికి తగుశ్రద్ధవహిస్తే, కేంద్రప్రభుత్వము నుంచి కావలసిన సహాయము లభించగలదు. మనరాష్ట్రంలో రాజమండ్రి, కాళహస్తి యింకా అనేకచోట్ల metal పరిశ్రమలు పూర్తిగా వృద్ధిఅగుచున్నవి. రాజమండ్రిలో అల్యూమినయము పరిశ్రమగూడా జరుగుచున్నది. దీనికిగాను అక్కడక్కడ డిపోలుపెట్టించి యీ metal పరిశ్రమను వృద్ధికి తెమ్మని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఈ పరిశ్రమవల్ల ప్రజలకు కావలసిన సామగ్రి లభించగలదు. రాజమండ్రి, ఇంకాయితర కేంద్రాలవారు యీ మెటల్ తెప్పించి యివ్వమని కేంద్రప్రభుత్వాన్ని అడిగితే, యింతవరకు ఖాతరుచేయలేదు. ఈ అల్యూమినం పరిశ్రమ సహకార సంఘాలద్వారా నడిపించినట్లయితే, ప్రభుత్వానికి దీనిమీాద పన్నులద్వారా ఎంతో ఆదాయం రావటానికి అవకాశమువున్నది. కేంద్ర ప్రభుత్వం యీ metal తెప్పించి పెద్దపెద్ద వ్యాపారస్తులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రములో పలుచోట్ల డిపోలుపెట్టించి, యీ పరిశ్రమవృద్ధికి తెమ్మని ప్రభుత్వానికి ఒక memorandum ద్వారా తెలియజేసుకున్నాము. ఈ విషయములో ప్రభుత్వం ఏవిధమైనచర్య తీసుకోలేదు, డిపోలు పెట్టించలేదు. ఇప్పటికైనా యీ పరిశ్రమ పడిపోకుండా ప్రభుత్వం త్వరలో శ్రద్ధవహించి, ప్రజలకు సహాయపడుటకు తగు చర్యతీసుకుంటారని ఆశిస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

11th March 1954]

Sri T. NAGI REDDI :— అధ్యక్షా, ఈ బడ్జెటును సమావేశము ప్రారంభమై యిప్పటికి మూడురోజులైయింది. ఈ 3 రోజులలోను మాట్లాడిన సభ్యులందరు ప్రభుత్వపక్షంవారు కానియ్యండి, ప్రతిపక్షంవారు కానియ్యండి, అందరుకూడ ఒకవిధమైన నిరాశ, నిస్పృహలతో మాట్లాడారే కాని, ఇందులో ఒకరుగూడా ఆశతో మాట్లాడినవారు కనబడలేదు. ముఖ్యంగా ప్రతిపక్షసభ్యులలో ఎక్కువ గానిరాశ చూపినవారుకనబడ్డారు. శ్రీ గున్నయ్యగారు మాట్లాడుతున్నప్పుడైతేనేమి, Subbarayudu గారు, సుందా నారాయణప్పగారు, పెంటన్నాయుడుగారు అయితేనేమి, వీరు మాట్లాడినప్పుడు చెప్పినమాటలవల్ల అంతా స్పష్టపడుతున్నది. వీరు చెప్పినమాటలు అందరము విన్నాము. ఇప్పటి పరిస్థితులు ఏవిధంగా వున్నవో బోధపడ్డవి. ముసలివారైనా ప్రొద్దుననుంచి సాయంకాలము వరకు చాలా ఓపికతో కూర్చుని వింటున్నందులకు మన ప్రకాశంపంతులు గార్ని నేను అభినందించవలసినదే. వారు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు అన్ని విషయాలు వింటూ వేస్తున్నారని అనుకుంటున్నాను. అదేవిధంగా శ్రీ విశ్వనాథంగారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రతిపక్షమునందు వున్నప్పుడు ఏవిధంగా ఎంతఓపికతో కూర్చునియుండేవారో, యిప్పుడు వారు మంత్రిగారు అయినప్పటికిని చాలా ఓపికతోనే కూర్చున్నారు. ఇక తక్కిన మంత్రులందరికి విషయాలన్నియు వారికళ్ళకు కనబడినట్లుగానే వున్నవి. అయినను ఒకమంత్రిగూడా యీ విషయం ఏమియు పట్టించుకున్నట్లు కనపడదు. ఒకరోజున యీ కర్నూలు పట్టణములో మంత్రులుగాని, గవర్నరుగాని, ఎవ్వరూ లేకుండాపోయారని ఒకసారి నేను పత్రికలలో చదివాను. ఈ విషయం ఎంతో హాస్యాస్పదముగా కనబడ్డది. మంత్రులయొక్క ప్రవర్తననుగురించి. రకరకాలుగా విమర్శలువస్తున్నవి. సభ్యులు అన్నివిధములైన సమస్యలు తీసుకొనివచ్చి, వాటికి సంబంధించివున్న విషయాలుఅన్ని చెప్పేది ఈ బడ్జెటు సమావేశములోనే. ఈ సమావేశము గత సమావేశముకన్న అతి ముఖ్యమైన సమావేశమని సభ్యులందరికి తెలుసు. చెప్పేది ఏమిటో తెలుసుకోవాలని ఆతురతలేని మంత్రులు రేపుప్రొద్దున మనము చెప్పేది చేస్తారు అనేటటువంటి ఆశ, నిరాశఅయిపోవచ్చుగదా ! వారు ప్రజా ప్రతినిధులుగావచ్చి మంత్రుల పదవులలో వున్నామనేసంగతి గుర్తించు

కోకపోతే, వారు మున్ముందు చాలా ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందనే విషయం నేను వారిని హెచ్చరిస్తున్నాను. ఈ మూడు రోజుల అసెంబ్లీ సమావేశమును చూచి ఈవిధంగా చెప్పవలసి వచ్చినందులకు నేను చాలా బాధపడుచున్నాను.

ఈ బడ్జెటును చూస్తే, నూతనంగా ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోగలిగాం అనే సంతోషం పోతోంది. ఈ బడ్జెటు ఏపరిస్థితులలో రూపొందింది? ఇప్పుడున్న ఆంధ్రరాష్ట్ర ఆర్థికపరిస్థితులు ఏమిటి? ఆ పరిస్థితులను బాగుపర్చటానికి ప్రభుత్వములోవున్న మంత్రివర్గము తీసుకోవలసిన చర్యలుఏమిటి? అనే విషయము కొంచెము ప్రత్యేకంగా ఆలోచించినట్లయితే, దురదృష్టవశాత్తు శ్రీ విశ్వనాథం గారి బడ్జెటు speech మొదటినుంచి కడపటివరకు చదివినా, అప్పుడు వున్న పరిస్థితులకన్నా, యిప్పటి పరిస్థితులు ప్రజోపకరంగా లేవు. కాబట్టి పరిస్థితులు ఏవిధంగా చక్కబడగలవనే ఆలోచన ముఖ్యమైంది. ఆ పరిస్థితులనుంచి బైటపడటానికి మార్గాలుఏమిటి? ఇది దేశములో యీనాడు ప్రతిఒక్కరిని ఎదుర్కొంటున్న సమస్య. ఈ సమస్యను పరిష్కరించేముందు ఆ సమస్యయేమిటో ముందు అర్థము చేసుకోవలసిన అవసరము వున్నది. నేను యీనాడు ప్రభుత్వముచేత ప్రతిపాదించబడిన ఈ బడ్జెటును అంతా తిరగవేసి చూచాను. అసలు ఈ సమస్యను అర్థము చేసుకొనుటకు ప్రభుత్వం ప్రయత్నించిందా అని నేను సందేహపడుచున్నాను. బడ్జెటును prepare చేయడమే తెలియలేదని నేను అనుకుంటున్నాను. బడ్జెటుఅంటే నాలుగు అంకెలతో కూడినదికాదు. ఒక జమఖర్చులను గురించిన పట్టికకూడా కాదు. ఒక కుటుంబానికి వచ్చే ఆదాయము, దానికి అయ్యేటటువంటి ఖర్చు, ఆ కుటుంబానికి తన పరిస్థితులనుబట్టి ఏవిధంగా ఖర్చుపెట్టాలి, కుటుంబము ఎంతకాలము తగినట్లుగా అభివృద్ధిఅవుతుంది; అనే దూరాలోచనలేని కుటుంబ యజమాని, తన పరిస్థితులను గమనించకుండా యిష్టమువచ్చినట్లు ఖర్చుపెడితే, వచ్చే తేడా గ్రహించగలిగినప్పుడు, అది వ్యక్తిత్వము అనిపించుకుంటుంది. అట్లాగే మన ప్రభుత్వముగూడా తనకున్న పరిస్థితులను అవలోకించటానికి తగిన మార్పులను ఈ బడ్జెటులో సూచించలేదని నా నేరారోపణ. ఇప్పుడున్న పరిస్థితిఏమిటి? ప్రభుత్వానికి డబ్బులేదని

అంటున్నారు. ఎందుకు లేదు ? ప్రజల చేతులలో ఈనాడు డబ్బు లేదు కాబట్టి, అంటే ప్రజల బీదతనం ఎక్కువ అయినకొద్దీ, ప్రభుత్వము యొక్క పేదరికముకూడా ఎక్కువవుతూనే వుంటుంది. ప్రజలయొక్క స్థితులనుబట్టి, ప్రభుత్వంయొక్క పరిస్థితులుకూడా మారిపోయినవనే విషయం దృష్టాంతంగా ఈ బడ్జెటు రుజువుచేస్తున్నది.

Sales Tax వల్ల వచ్చేఆదాయం రాలేదుఅంటే, ప్రజలు కొనగలిగినంత కొనలేకపోతున్నారు. అంటే, ప్రభుత్వానికి రాగలిగిన ఆదాయం రావడంలేదు అని అర్థం. ప్రజలు నిన్న మొన్నటివరకు చూచిన entertainments ఈనాడు చూడలేకుండా పోతున్నారు. ఈనాడు దేశములో వచ్చిన దుర్భరమైన నిరుద్యోగమువల్ల రాను రాను ఆ percentage ఎక్కువ అవుతున్నది. ప్రజలయొక్క కొనుగోలుశక్తి నాశనమయిపోతున్నది. అప్పుడు ప్రభుత్వముయొక్క కొనుగోలుశక్తి కూడా తగ్గుతూవున్నది.

దీన్ని పరిష్కరించటానికి శ్రీ విశ్వనాథంగారు ఒక చిన్నసూత్రము కనుగొన్నారు. అదేమిటంటే. ప్రజలమీద కొత్త పన్నులు వేయడం, దానిద్వారా యీసమస్య పరిష్కారం కాదుకాని, ప్రజల కొనుగోలుశక్తి మరింత క్షీణిస్తుంది. అది మార్గంకాదు. అది ఒక vicious circle, అది అందరినీగొంతు కోస్తుంది. ఇటువంటి దుర్భరమైన పరిస్థితులు యీనాడు వున్నవని సభ్యులలో చాలామంది చెప్పియున్నారు. ముఖ్యంగా schedule caste నుంచి వచ్చిన సభ్యులుగాని, హరిజనులు ఎన్నుకొన్న సభ్యులుగాని ప్రజలయొక్క పరిస్థితులను గురించి చెబుతూ, ప్రజల కొనుగోలుశక్తి దినదినము దిగజారిపోతున్నదని చెప్పారు. మనము ప్రత్యేకముగా ఆలోచించవలసిన అవసరములేకుండా పోతున్నది. మరల వాటిని ఎట్లాచక్కబెట్టుకోవాలి ?

మన ప్రజలు పేదప్రజలు. మన రాష్ట్రము బీదరాష్ట్రము. మనము ఈనాడు ప్రజలసొమ్ము ఎంతోపొదుపుగా వాడుకున్నప్పుడే ఘనకువచ్చే ఆదాయమునకు తగినట్లుగా మన ప్రభుత్వము నడుపోగలము. మనము ఎంత పొదుపుగా ఖర్చుపెట్టుకోగలమో అన్నటువంటి ఆలోచన ప్రభుత్వమునకు వుందా, లేదా అనేటటువంటిది ఈనాటి ప్రధానసమస్య దీన్ని

Sri T. Nagi Reddi] [11th March 1954

గురించి ప్రభుత్వముయొక్క అభిప్రాయమేమిటో బాగా అర్థమవుతున్నది. బడ్జెటులంతా వెదకిచూస్తే అందులో ఏమీ కనబడదు. బడ్జెటుపైన సభ్యులు ఈనాడు ప్రభుత్వం యేవిధంగా ప్రజలసొమ్ము దుర్వినియోగము చేస్తున్నదో, విడివిడిగా చెప్పారు. ఒక కుటుంబముయొక్క యజమాని తన యింటికి ఖర్చు చేస్తున్నప్పుడు కుటుంబముయొక్క అభివృద్ధినిగురించి, ఖర్చునుగురించి తగిన ఏర్పాటు చేసుకోవాలిగాని, యితరత్రా ఖర్చుచేసుకునేడానికి వీలులేదు. మన ప్రభుత్వం చూద్దామంటే ఖర్చులు ఒకేసారిగా తీసుకొని, ముందువెనక అనేది లేకుండా ఖర్చుచేయటానికి తలపెట్టుచున్నది. దీనికి ఒక ఉదాహరణం చెబుతున్నాను. శ్రీ ప్రకాశంపంతులుగారు ఒకదినం ఈ శాసనసభలో మన గవర్నరు తన జీతములో కొంతభాగము తగ్గించుకోటానికి ఒప్పుకున్నందులకు ఎంతో ఉగ్గడించిచెప్పారు. గవర్నరుగారికి కొత్తయిల్లు కట్టడముకాదు. Official Residence of the Governor కు ఖర్చుపెట్టవలసిన సొమ్ముఅంతా 98,03,500 రూపాయలు. ఇంతేకాకుండా, furniture కు, repairs కు ఖర్చుచేసేది నాజీవితములో నేనెన్నడూ వూహించటానికి వీలులేనంతసొమ్ము. కొన్ని లక్షలకు ఖర్చుపెట్టిన తరువాత, యింకా ఖర్చుచేయడమనేది ఎందుకో నాకు అర్థముకావడము లేదు. ఇది ఒకచోట వేసినపద్దు. మరొకచోట చూస్తే యింకొక పద్దు కన్పిస్తున్నది. గవర్నరుగారి భవనానికి మైనరు workes క్రింద కొంత కేటాయించారు. Minor repairs కు 50,000 రూపాయలు అయితే, ఇక వారి ప్రైవేట్ శెక్రటరీకి, వారి staff కు ఎంతోఖర్చుపెట్టుతున్నారు. గవర్నరు residence కు, minor works కు యాభై వేల రూపాయలు, యింటి మరమ్మత్తు పద్దుక్రింద 93,080 రూపాయలు చిల్లర పద్దులక్రింద మరో యాభై వేలు, మరికొంచెము ముందుకుపోయి చూస్తే ఒకలక్ష పదిహేడువేల రూపాయలు సివిల్ వర్క్సుపద్దుక్రింద కేటాయించినట్లు కనబడుతున్నది. అతిథిగృహానికి అయిదులక్షలు విడదీస్తున్నారు. ఈవిధంగా గవర్నరుఖర్చు మనశక్తికి మించినదై కూర్చుంది. మనది పేద రాష్ట్రం. మనం బీదవారం అని తెలిసికూడా పెద్దవాళ్ళకు గవర్నరుకు యిళ్ళుకట్టించియిస్తూ, పేదవాళ్ళకు యిళ్ళుకట్టించటానికి ఒక లక్షరూపాయలుగూడా ఖర్చుచేయజాలమని అంటున్నారు. ఆంధ్ర రాష్ట్రము

లో రాష్ట్రము. మనము ఎన్నో త్యాగాలు చేసి సంపాదించుకున్నాము. మంత్రివర్గములో కూర్చున్నవారు యిప్పుడిదిన్ని గాంధీగారు చెప్పిన రామ రాజ్యమని చెప్పగలరా? ప్రజలకు తిండిలేకుండా అలమటించిపోతున్న ప్పుడు రూరల్ సొసైటీలు పెట్టడానికి ఒకలక్షగూడా కేటాయించడానికి వీలులేని దౌర్భాగ్య సమయములో, ఈనాడు యిక్కడవచ్చి గవర్నరు గారికి లక్షలకొద్ది ఖర్చులు పెట్టడానికి ఈ మంత్రివర్గానికి ఏ విధంగా మనస్సువచ్చిందో? ఈవిధంగా విచ్చలవిడిగా ఖర్చుచేయదలచిన ఈ మంత్రివర్గము యిప్పుడు కొత్తగా వేస్తామనే పన్నులవల్ల వచ్చే ఆదాయ మును సద్వినియోగ పరుస్తారని నమ్మకమేమిటి? ప్రజలు ఏవిధంగా నమ్మగలరు? ఈవిధంగా ప్రజలసొమ్ము దుర్వినియోగము చేయదలచి నప్పుడు మనము రాష్ట్రము ఎందుకు తెచ్చుకున్నాము? ఈలాంటి ఖర్చులు పెట్టుకొనడం ఎవరు సంతోషించటానికి? ప్రజలు ఈ ఖర్చులు సహిస్తారా? ఈ మంత్రివర్గానికి ఎందుకు ఆలోచన లేకపోయింది? ఈనాడు ప్రజలసొమ్ము దుర్వినియోగమవుతున్నదని ప్రజలు గ్రహించక పోలేరు.

House Building Co-operative Societies ప్రభుత్వం పెట్టుతున్నది ఎవరికోసం? మధ్యతరగతి వాళ్ళకొరకా, భాగ్యవంతుల కొరకా? రెండువందలు, మూడువందలు జీతాలు తెచ్చుకునేవాళ్ళకు వుపయోగపడటానికేనా, ఈ సొసైటీలు పెట్టింది?- మద్రాసులో చేసినవి, గుంటూరులో చేసినవి, మా అనంతపురం జిల్లాలో ప్రభుత్వం చేసిన పనులు చెప్పమంటారా? మధ్యతరగతివారందరికి Co-operative House Building Society ద్వారా యిళ్ళుకట్టిస్తామని చెప్పి ఈ కర్నూలుపట్టణములో ధనికవర్గానికి చెందిన షరాబులకొరకు 30 లక్షలు అప్పుయివ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. మద్రాసులో ఇప్పుడు ఇక్కడ మంత్రిగాకూర్చున్న పట్టాభిరామారావుగారికి, పాపము! ఆయన బీదవారని కాబోలు, ఆయన యిల్లుకట్టుకోటానికి డబ్బు అప్పుయిచ్చింది. తరువాత సంజీవరెడ్డిగారికి ఒక అప్పు, గుంటూరులో ధనికులకు అప్పు ఎందుకు యిచ్చింది. వీరంతా బీదవారనా? అసలు వీరికి అప్పు ఎందుకు యివ్వాలి? మొన్న ప్రశ్నోత్తరముల సమయంలో మంత్రి సంజీవయ్య గారిని హరిజనులకు యిండ్లస్థలాలు యిచ్చారా అని అడిగితే, వారి

యిచ్చింది జానెడు భూమి లేక పోగా ఆవిషయం యింకా investigation లో వున్నదని చెప్పారు. ఈ investigation ఎన్నాళ్లు? వారికి భూములు, యిళ్ళస్థలాలు యిచ్చామని లెక్కకు చెప్పటానికి శ్రీకాకుళం జిల్లాలో ఒక గ్రామములో ఒక్కరికే ఒక్కరికి యిచ్చామని చెప్పగలరు అనుకుంటాను. అదీగూడా ప్రభుత్వ స్వశక్తిమీద యిచ్చిందా? సంజీవరెడ్డిగారు అక్కడ పర్యటనకు వెళ్ళినప్పుడు ఎవరో ఒక దానపరుడు యిస్తే, అది యిచ్చాము అని జవాబుయిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా అఘోరిస్తున్న సామాన్య ప్రజానీకానికి యిళ్ళు కట్టించుకోటానికి, భూవసతి కలిగించుకోటానికి సహాయము చేయమని ప్రభుత్వాన్ని అడుగుతుంటే, సంజీవయ్యగారు యీ శ్రీకాకుళం వుదాహరణమాత్రం చెప్పగలుగుతున్నారు.

ఈ 5 సంవత్సరములనుండి లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి, యెవ్వరికి భూవసతి, గృహవసతి కల్పించుచూ, మేలు చేకూర్చుచున్నారో ప్రజలకు అర్థం అవుతుంది. బీదలకు నివేశస్థలాలు చూపలేని ప్రభుత్వం ఈవిధంగా అప్పులు పెట్టడం, యిదిలోటు బడ్జెటు అనా? అందులకని బీదప్రజలపై పన్నులు వేస్తున్నది యీ ప్రభుత్వము! దానికని 30 లక్షల రూపాయలు కేటాయించడం అన్యాయం కాదా? గృహవసతికి ఖర్చుపెట్టడానికి, అందుకుడబ్బు కేటాయించడానికి అని చెప్పిన తరువాత, మీరు వేసే పన్నులను మేము తిరస్కరిస్తూంటే, పన్నులు వేయకుండా యెట్లా ప్రభుత్వము నడుస్తుందని కొంగజపం చేస్తున్న మిత్రులకు నేను యేమి సమాధానం చెప్పగలను? జాగ్రత్తగా ఆలోచించి చూస్తే, యీ ప్రభుత్వము, ఆంధ్రరాష్ట్రము యేర్పడిన తరువాత, లోటు budget అనుకొన్న వారు, లోటు రాష్ట్రం అనుకొన్నవారు, దేశంలో ప్రజలకు కలిగేటటువంటి పరిస్థితుల వల్ల, రానురాను, ప్రజలు బీదలు వుతూంటే, ప్రజోపయోగమనకని పెట్టే ప్రభుత్వ ఖర్చులు చూస్తే ఈ ప్రభుత్వమునకు ఖర్చులు యేలాగువ చేయాలో తెలియని, ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ యెట్లా వుండాలో తెలియని, ఈ ప్రభుత్వమునకు ఒక దమ్మిడీ కూడా యెక్కువ పన్ను యివ్వడం తీరని అన్యాయం అవుతుంది. అందువల్ల ఈ అదనపు పన్నుల ప్రతిపాదనలను మేము సమ్మతించవ జాలము. ఈ ప్రభుత్వము ప్రజలు [illegible]

దుర్వినియోగము చేయదల్చుకున్నదనే విషయమును నేను ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చితీరాలి. శ్రీ విశ్వనాథంగారు పాపం అదీ యిదీ చెప్పి, చెప్పి, మనకు చాలా లోటు వున్నది, ఈ లోటును మనం భర్తీ చేసుకొనుటకు నిజంగా క్రొత్తపన్నులు వేయకుండా యింకొక రీతిగా తీరేది లేదని చెప్పారు. మూడు కోట్ల లోటును పూడ్చడానికి కోటి రూపాయలు ఈ క్రొత్తపన్నుల ద్వారా వస్తుందని చెప్పారు. మిగిలిన Revenue deficit ను మరొక రూపములో భర్తీచేస్తామని అంటున్నారు. దానిని గురించి మీరు ప్రశ్నిస్తారేమో, అది, "The revenue deficit will be covered at least in part by additional taxation and other measures. There are likely to be some lapses in the provision for capital expenditure." ఆ lapses యేమిటో అవి నాకు తెలుసు. భైరవవాని తిప్ప project వారు కట్టలేరని వారికి తెలుసు. ఇంతవరకు మైసూరు ప్రభుత్వంతో యెట్టి అంగీకారమూ కుదరలేదని తెలిసికూడా, ఆ ప్రాజెక్టుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వము కేటాయించినది. అది యేది? ఇదంతా ప్రజలను కేవలమూ మభ్యపెట్టి దానికా? అలాగునే కేప్ కామెరాన్ నుంచి బెనారస్‌కు పోయేరహదారిపై రెండు బ్రిడ్జీలు కట్టుటకు రెండు లక్షల రూపాయలు కేటాయించినది. పామిడి దగ్గర ఒకవంతెన, కర్నూలు దగ్గర తుంగభద్రానదికి ఒక వంతెన. వాటికి యే యేర్పాట్లు కాలేదు. అవి ఈసంవత్సరం యేవిధంగాను కావని నాకు తెలుసును. ఈ సంవత్సరము ప్రారంభించలేరు. ఇక రానున్నది వర్షాకాలము. కాబట్టి, ఒక వేళయిప్పుడు కట్టుటకు ప్రారంభించినా ఒకరాయికూడా లేదు ఈధనము యెందుకు కేటాయించినట్లు? యిప్పుడు ఈ విధముగా కేటాయించిన తరువాత లోటు వచ్చిందని చెప్పి, లోటు తీర్చుటకై, పన్నులను పెంచి, పన్నులు పెంచిన తరువాత, దానిని కట్టలేక పోయామని చెప్పడానికా? ఇట్లు చేయలేని కార్యక్రమము ఎప్పుడు ప్రారంభించగలమనేది అర్థము చేసుకొనుటకు అది కండ్లకు కట్టినట్లు కనబడుతోంది. ఈనాడు capital expenditure పేరు పెట్టి, తక్షణం చేయుటకు కార్యక్రమమునకు లెక్కలకు మించినటువంటి యెక్కువ డబ్బు కేటాయించి, తద్వారా లోటు బడ్జెటును చూపించడం ధర్మనార్థం, అదిచాల ప్రమాదకరమైన విషయము. అదికూడ

Sri T. Nagi Reddi] [11th March 1954

capital expenditure క్రింద సరిదిద్దు-కోవడం శోచనీయమైన విషయము. తక్కువ ఖర్చుపెట్టడానికి గాను, యేగవర్నరు, మంత్రుల పర్యటనల సందర్భాలలోనూ అయ్యేఖర్చులను, తదితర అనవసర ఖర్చులను చేయకుండా మిగల్చుకొన్నట్లయితే, యేనాడు ప్రభుత్వమునకు వున్న డబ్బు ఆయి పోయిందని చెప్పనవసరములేదు. పైగా ప్రజోపయోగ కార్యక్రమములకు కేటాయించిన మొత్తమును అవసరము లేక పోయినదని చెప్పి మిగల్చి, ఆపనులు నిర్వహించకుండా, ఆడబ్బుతో లోటును భర్తీచేయడం చాలఘోరము. నిజంగా యిదిసహించరాని విషయము. "There are likely to be some lapes" అనే బదులు, "There are bound to be lapses" అని మారుస్తే ఆ capital expenditure పద్దు క్రింద, చాలబాగుంటుంది. "ప్రజోపయోగకరమైన కార్యక్రమముల కయ్యే ఖర్చు తగ్గిస్తాము, మీకు యేమీ భయంలేదు. మిగిలిన Revenue deficit ఒక కోటిరూపాయలు పన్నుల రూపలో భర్తీ చేస్తాం" అని చెప్పడం, మిగిలినది ప్రజలకు ఖర్చు పెడతాము అని చెప్పడం చాల గమనార్హం. ఈ budget లోటునుతగ్గించి, సాఫ్‌సీదాగా Revenue and expenditure ను చేస్తామనడం (balances) చాలాఘోరము. ఇది నిజంగా సహించరాని విషయం. ఇది ఒక అపరాధం. ఈ budget లో, ఈ విధంగా ప్రజానీకాన్ని మభ్యపెట్టినట్లయితే, ప్రభుత్వము చేసిన ప్రయత్నమునకు, మేము తప్పకుండా నిరసన తెలియజేయడం అత్యవసరం. Capital expenditure ను అత్యధికముగా ఖర్చు చేయుటకు, అధికారములోనికి వచ్చిన మూడు రోజులలోనే అందరు మంత్రులు Kurnool—Cuddapah canal చూచి వచ్చినవారే. ఆనాడు నిజంగా రాయల సీమవారు కళ్ళు బాగా తెరచి చూచారంటే, వారనుకొన్నట్లుగా, ఆశించినట్లుగా యేదో పదియెకరముల భూమికైనా నీరు పారుతుందేమో అని అనుకొన్నాను. కాని అది యేమైనది? దానికి గత budget లో యెందులకు కొంత మొత్తమును కేటాయించారు? ఆపని జరుగుతుందని ప్రజలు వేయికళ్ళతో చూచారే! దానినిబట్టి గ్రహించవలసినది, ఈవిస్తరణగూడా చేయబోవడం లేదని. అందుచే ఈభైరవవాగు ప్రాజెక్టును రాయలసీమవారిని తృప్తిపరచుటకు ఈ బడ్జెటులో పెట్టారు. ఆపాతసంగతి యేమీలేదుకదా, ఈ క్రొత్తసంగతిని గూర్చి

Sri T. Nagi Reddi] [11th March 1954

ఏమీ పనిజరుగదని మద్యనిషేధంమీద కమిటీని వేసినప్పుడు గత అసెంబ్లీ సమావేశంలో ఒక విషయం చెప్పాను. ఇప్పుడు కమిటీలు లెక్కలేనన్ని వేయడం రిపోర్టులు తయారుచేయడం జరుగుతున్నది. అగ్రేరియన్ రిఫార్మ్స్ కమిటీవాళ్ళు ఒక రిపోర్టు ఇచ్చారు. జె. సి. కుమారప్ప కమిటీ వారు ఒక రిపోర్టును ఇచ్చారు. దాన్ని ఒక షెల్ఫ్‌లో వేశారు. మద్రాసు అసెంబ్లీవారు land reforms గురించికూడా రిపోర్టు తయారు చేశారు. దానినికూడా షెల్ఫ్‌లో పడేశారు. రూరల్ వెల్‌ఫేర్ కమిటీ ఒకటి వేశారు. అది ఇచ్చిన రిపోర్టును మూలపడేశారు. రాయలసీమ డెవలప్‌మెంట్ ఎంక్వైరీ కమిటీ ఒకటి వేశారు. వాళ్ళిచ్చిన లెఖలు సూచనలు ఒక మూల ఉన్నాయి. ఏ సమస్య వచ్చినా తప్పించుకోవడానికి ప్రభుత్వానికి అది ఒక మార్గం. Land reforms గురించి విశ్వనాథంగారితో మాట్లాడాను. We are appointing an expert ...రు. ఎందుకంటే నలుగురూ కూర్చుని చేసిన విచారణ నాకు ...గాలేదు. మేము ఒక expert ను వేస్తాం. ఎవర్ని వేస్తే ఆయన ...rt అనుకోవాలి. ఆయనచెప్పింది ఆచరణలో పెడతారు అనుకో...లేదు. Assignment of waste lands గురించి ఒక Cabinet ...చేస్తాం ...శారు. వాళ్ళు ఆలోచించిందేమిటని నా ప్రశ్న? చెప్పడం చాల గ... ప్రవేశపెడితే ఎంతో చర్చించి ప్రభుత్వం ... and ex... ...వాలని చెప్పా... బంజరుభూములను శివాయి ...దని ... ...లో Bill తెస్తాం అని చెపుతు ... budget లో, ఈ విధి ... ...ఇట్లయితే, ప్రభుత్వము చేసిన ప...యత్నసైన పెనాలిటీలను ...తెలియజేయడం ...అవసరం. Capi... సదుద్దేశంతో ... తెచ్చి ... మీరుపెద ...ll ...రమ. పేదలకు ...వ్వారు. ... చేయడానికి ... అది తాత్కాలికంగా ... కాంగ్రెస్ ...నిలుపుదల ... ఉన్నప్పుడు అని ... ఉంటుంది. అటువంటి ...పలగ్గ తగా ప్రభుత్వ... పంచుతాం ... చేయడానికి అంగీకరించ... ఆ ప్రకాశం భూములు ... తీర్మానం తెచ్చి... చెప్పిన తరువాత ... కమిటీ ఒక ... ప్రకాశం ... అది ... ఆ తీర్మానంలో ఏమిఉన్నదీ జా... పరిశీలించమని ... ఇక... ...ంగారితో చెప్పాం. దాన్ని పంతులుగారు ... కొంత ... హిందూపురంనుం... వేయి... ...ంచిన విషయంకూడా మనం ... మహానుభావుల్లాగు ... ...నబడిన కాంగ్రెస్‌సభ్యుడు ఇప్పుడ... ...న్న లేనివాళ్ళకు, ... స్థరణగూడ... ... రా... ...టకుని చేయవద్దని చెప్పాడు. సాహుకార... ఆపాతసం... ధితులకు, పేదవాళ్ళకు ... ...తసంగ ...వారు ఇవ్వవలసిన ...వాళ్ళకి,

వాళ్ళకు ఇవ్వవలసిఉంటె ఇవ్వండి. ఆ తరవాత ప్రజలే లాకుంటారు. వాళ్లకు తెలుసు ఎలా లాక్కోవాలో. ఆ తీర్మానం ప్రభుత్వం అంగీకరించిన తరవాత కాంగ్రెస్ కమిటీచేసిన ఈ తీర్మానం ప్రభుత్వాధినేత అయిన ప్రకాశంపంతులుగారి దృష్టికి తెచ్చాము. రాజకీయ బాధితులకు assign చేసిన lands 5, 10, 20 సంవత్సరాలుగా బీదలు సాగుచేసుకొంటున్న భూములు. ఆ తీర్మానాన్ని ప్రజల కళ్లను తుడువడానికి psss చేసి ఉంటారు. కాని లేకపోతే pass చేసిఉండరు. మనంమాస్తూనే ఉన్నాం. ఇటువంటివి ఎన్ని చూడంలేదు. రాజకీయ బాధితులు అనేపేరుతో భూము assign చేశారు. ఆభూములు ఎవరివి ? ఏ 5, 6 సంవత్సరాలనుంచో సాగు చేసుకొంటున్న వాళ్ళ దగ్గరనుంచి లాక్కొని ఇచ్చారు. భూములనుంచి రైతులను వెళ్ళకొట్టడానికి ప్రయత్నించేస్తున్నారు. ఎవరైనా పేదవాడు అడిగితే నీకు చేతనైతే High Court కు పోయి దాన్ని తెచ్చుకోమని చెపుతున్నారు. అదికూడ ఈ నాడు డబ్బున్న వాళ్ళకు సాధ్యం అవుతుంది కాని, నిరుపేదఅయిన వాడికి ఎలాసాధ్యం అవుతుంది ? అందుచేత ఇదిప్రజాస్వామ్య ప్రభుత్వమా లేక భూస్వాముల ప్రభుత్వమా ? ఈ నాడు pass చేసిన తీర్మానం తాత్కాలికంగా ప్రజలయొక్క కళ్ళను తుడవడానికి మాత్రమే ఉపయోగ పడుతుంది. ప్రభుత్వ పక్షంమీద ప్రతిపక్షం గెలుస్తుందేమో అనే భయంకొద్దీ ఆతీర్మానం మీరు అంగీకరించారు. ఏకగ్రీవంగా ఆమోదించారు. మీరు సదుద్దేశాలను ప్రజలు తెలుసుకోవాలని మాత్రమే మేము ఒప్పుకున్నాం. Land reforms చేస్తాం అని tenants కు ఏదో లాభం కలుగుతుందని చెప్పారు. ఆనాడు విశ్వనాథంగారు మంత్రివర్గంలోకి ...గానే మేము land reforms కు గాను ఒక బిల్లు తెస్తాం. దాన్ని చర్చిసు... అతిత్వరలోనే వస్తుందని చెప్పారు.

అప్పుడు భూస్వాము... ...పడ్డారు. కాని తెలియదా ఈ మంత్రివర్గం త్వరగా తీసుకురాదని ? అందుచేత భూముల్లో ఉన్నటువంటి వాళ్ళను భూములనుండి తొలగించడం మొదలుపెట్టారు. resid... ఈనాడు appointing an expert అని వచ్చింది. తిరిగి భూస్వా... అవకాశందొరికింది. తిరిగి మీకు time యిచ్చాం.

ఎవరెవరైతే భూములలో వున్నారో వాళ్ళదగ్గరనుంచి భూములను లాక్కోనుని చెప్పడమే ! ఏ మాస్వామీ, ఏకౌలుదారునుంచీ కూడా భూమిలాక్కోడానికి వీలులేదని ఒక చిన్నబిల్లును ప్రభుత్వం రేపు ఇక్కడ పెట్టి పాసు చేస్తుందా ? అలాచేస్తే ప్రతిపక్షం బలపరచడానికి సిద్ధంగా వుంది. అది అలాచేయదు. నాకు తెలుసు. అలాచేయడానికి మేము ప్రయత్నంచేస్తే మేము expert committee ని appoint చేస్తాం అని చెప్పుతున్నారు. అసలు ఈనాడు experts అనే ఒకజాతి తయారు అయింది. ఈ కుర్చీ యిక్కడున్నది అక్కడ వేయాలంటే దానికి ఒక కమిటీ. Experts తయారుచేసిన మంచాలు కాబట్టే కూర్చునేటప్పటికే విరిగిపోతున్నాయి. ఈ కాలంలో experts సంగతి తెలియదా ? సామాన్యంగా వున్నటువంటి బుద్ధికుశలత తెలియదా ? ఈ సామాన్య మైనటువంటి కార్యక్రమం చేయలేదు కాని, ముఖ్యమైన కార్యక్రమం మాత్రం చేయకలుగుతుంది. సామాన్యప్రజానికానికి అందుబాటులో వుండేట్టు Prohibition విషయంలో ఈ బడ్జెట్ ఉపన్యాసంలో ప్రభుత్వం చెప్పుతుందను కున్నాము. కాని ఏదీ? ప్రభుత్వోద్దేశ్యాలను దాచిపెట్టి వుంచారా లేక వాళ్ళల్లో వాళ్ళకు గ్రుద్దులాట పూర్తి కాలేదా ? ఒకవేళ ఇంకా పూర్తి కాకపోతే చెప్పండి. దానిని పూర్తిచెయ్యడానికి ప్రతి పక్షం మీకు తోడ్పడడానికి సిద్ధంగా వుంది. కాని ఆనాడు మీరు చెప్పిన మాట ఏమిటి? కొంచెం ఓపిక పట్టండి. ఎంక్వైరీ కమిటీ రిపోర్టు వస్తుంది కదా అన్నారు. ఓపిక పట్టాము. కమిటీ రిపోర్టు వచ్చింది. ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియబరిచారు. ప్రభుత్వం మాత్రం తన అభిప్రా యాన్ని తెలియపర్చలేదు. ప్రభుత్వానికి ఒక అధైర్యం వుంది. దాని నిర్ణయం ఆ నిమిషంలో తప్ప ముందుగా చెప్పదు. ఈ సంగతి రాజధాని సమయంలోనే చూచాము. హైకోర్టు విషయంలో చూచాము. ఇదంతా చూస్తే నాకొక సంగతి జ్ఞాపకం వస్తోంది. చిన్నతనంలో ఒక మంత్రగాణ్ణి చూచాను, ఒక బుట్టమీద మరొకబుట్ట మూతవేసి ఒకసారి తెరిస్తే ఒక కోడిగ్రుడ్డు వచ్చేది. దానిని మూసి మళ్లా తెరిస్తే దాంట్లో కోడిపిల్ల వుండేది. అట్లాగే వుంది వారి సంగతికూడా. ఇప్పుడు కమిటీ రిపోర్టు వచ్చింది. దానిమీద మీ అభిప్రాయం ఏమిటి, ఏమిచర్య [illegible]రవవా, తున్నారు. ప్రజలమీద పన్నులు వెయ్యడానికి వీలులేదు [illegible] ఈ బడ్జెటులో ఈ క్రొత్తసంగతిని గూర్చి

మద్యనిషేధ చట్టాన్ని రద్దు చెయ్యాలని, అవినీతికి లంచకొండితనానికి భూస్వాముల దౌర్జన్యానికి దేశాన్ని గురిచెయ్యవద్దని చెపుతున్నాము. దానిని గురించి మీరు చెప్పిందేమిటంటే The question of its retention or otherwise is now under the consideration of the Government. "Under the consideration of the Government" అంటే నాకు భయం. నేను ప్రభుత్వానికి జాబు వ్రాస్తే, "The Government is seriously considering the question అని వ్రాస్తారు. ఇటువంటి సమాధానాలు నాదగ్గర చాలాకట్టలున్నాయి. ఫలానాచోట పోలీసుల దౌర్జన్యం సంగతేమిటి అంటే దానికి "It is under the consideration of the Government." అంటారు. పెన్నా కుముద్వతీ రిజర్వాయరు సంగతేమిటంటే "It is being enquired into" ఈ ప్రభుత్వం అలా consider చేస్తూనే వుంటుంది. కాని అది ఎప్పుడు పూర్తిచేస్తుందో వారికే తెలియను. మేము ఇక్కడ cut motion పెట్టి తీర్మానంపెట్టి డివిజనుకు వెల్ యిస్తే ప్రభుత్వం దానిమీద తప్పనిసరిగా విధిలేక నిర్ణయానికి వస్తుంది. రాయలసీమ అభివృద్ధికిగాను ఒక యూనివర్సిటీ వుండాలి అంటే, బాగానేవుంది దానిని తిరుపతిలో పెట్టండి అన్నాము. అక్కడ ఎటువంటి యూనివర్శిటీ వుండాలనే దానిని గురించి ఆలోచించడానికి రాయలసీమ శాసన సభ్యులను పిలిచి వారితో సంప్రతించడంగాని, ఆంధ్రశాసన సభాభిప్రాయాన్ని తెలుసుకోవడంగాని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా చెయ్యడంగాని జరిగిందా? ఒకనాడు తటాలున ఒక నిర్ణయంవచ్చింది తిరుపతిలో యూనివర్శిటీ పెడుతున్నామనీ. అది ఎటువంటిదట. రెసడెన్షియలేకాదు, అఫిలియేటింగ్ కూడాఅట. అంతేకాదు. టీచింగ్, రీసెర్చికూడా వుంటాయట. దీనికి ఒక కమిటీ వేశారట. ఆ కమిటీ ఎప్పుడువచ్చిందో, దాని రూపురేఖ లెట్లాయున్నాయో మనకు తెలియదు. అదొక నిర్ణయంచేసిందట. వారే అన్ని చేసేస్తే ఇక శాసనసభ ఎందుకు? ఏమిటా నిర్ణయం? ఎందుచేత ఆవిధమైన నిర్ణయం చెయ్యబడింది? ఆ యూనివర్శిటీ ఎట్లావుంటుందట, కొంతమంది residential గా వుండాలంటే సరే అట్లాగే నన్నారట. మరికొంతమంది affiliating గా వుండాలంటే దానికీ సరేనన్నారట. ఇంకా కొంతమంది research teaching గా కూడా వుండాలంటే దానికీ వప్పుకున్నారట. So the university shoule be a residential, teaching, research and affiliating one.

Sri T. Nagi Reddi] [11th March 1954

అసలు రాయలసీమలో విద్యాభివృద్ధికి ఒక ప్రణాళిక తయారుచేసి ఆ ప్రణాళికను ఆచరణలో పెడితే ఎన్ని సంవత్సరాలలో అభివృద్ధి అవుతుందో ఆలోచించేందుకు దానిని ప్రజలముందు, మాముందు పెట్టి మామా అభిప్రాయాలనుకూడా తీసుకుని అందరి తెలివితేటలు ఉపయోగించి ఒక నిర్దుష్టమైన ప్రణాళికను ఆమోదిస్తే అది రాయలసీమ సర్కార్ల ఐక్యతకు ఆంధ్రదేశ ఐక్యతకు దారితీస్తుంది. ఇది affiliating university గా ఎందుకుండాలో నాకు తెలియదు. దీనికి నెల్లూరు జిల్లాను తోకగా యెందుకు చేర్చారని అడుగుతున్నాను. దానివల్ల రాయలసీమకుగాని, రాయలసీమ యూనివర్సిటీకిగాని వచ్చే సౌకర్యమేమిటి? ప్రభుత్వం దీనికెంత ఖర్చుపెడితే అది వారు అనుకున్నట్లుగా develop అవుతుంది? Scientific గా అభివృద్ధికావడం తాత్కాలికంగా అవుతుందా? రాయలసీమలోవుండే విద్యార్థులు scienceలో అభివృద్ధి చెందాలంటే ముందుగా యే అనంతపురంలోనో post-graduate courses పెట్టాలి. ఇప్పటికి అభివృద్ధి అయిన science department తో రాయలసీమ యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు తెరవడానికి ఒక సంవత్సరం కంటె ఎక్కువకాలం పడుతుంది. ఇప్పుడు తాత్కాలికంగా యూనివర్సిటీ పెట్టి దానిని affiliating గాను residential గాను చేసి మద్రాసు యూనివర్సిటీలోగాని, ఆంధ్రాయూనివర్సిటీలోగాని వుండే సౌకర్యాలను పొందకుండాచేసి మమ్మల్ని వేరుపర్చి అదివరకున్న అవకాశాలు లేకుండా చేయాలని చూస్తున్నారు. వచ్చే జూన్‌లోనే పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు పెడదామనుకుంటున్నారు. అది సాధ్యమా? ఇది మానవులతో కూడుకున్న ప్రభుత్వమా, లేక మానవాతీతమైనదా? ఆనాడు శ్రీకృష్ణ భగవానుడు బ్రహ్మాండమైన స్వరూపాన్ని చూపించాట్ట. మాకు యూనివర్సిటీని ఏ కృష్ణుడు తన స్వరూపాన్ని చూపించి నిర్మిస్తాడో తెలియదు. ఇది సాధ్యమైన కార్యక్రమమా? ఇది ఆచరణయోగ్యమైనా పరిస్థితి కాదు. మన కిప్పుడు డబ్బు వున్నంతవరకు అభివృద్ధిచేసుకుంటాము, రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని ముందుగా residential విశ్వవిద్యాలయంగా వుంచి అది develop అయి ఆంధ్ర విశ్వవిద్యాలయంపై [illegible] ఆధారపడకుండా వీలయినప్పుడు దానిని affiliating విశ్వవిద్యాలయంగా మార్చుకుంటే బాగుంటుందికదా. అదికాకుండా [illegible] వర్సిటీ పెట్టి [illegible] మలోను నెల్లూరులోను [illegible] విద్యా [illegible]

ఏకముచేసి ఆంధ్రదేశాన్ని రెండు ఖండాలుగా విడదీసి రాయలసీమ విద్యాలయాల అభివృద్ధికి అడ్డుగోడ్డు కడుతున్నారు. మీరు జాగ్రత్తగా ఆలోచించండి. మీరు ఆలోచించక ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి, వేసిన పథకాన్ని నిలపడానికి ఈ వాతావరణాన్ని కల్పించి, రాయలసీమకు చేయబోయే మహాపరాధంవల్ల విద్యార్థులు మీరు పెట్టబోయే కడగండ్లకు ఆహుతి అయినప్పటికీ వాళ్ళకోపానికి తిరిగి మీరు ఆహుతి అవుతారని నా హెచ్చరిక. ఇది చాలా ప్రమాదకరము. మాటలు రకరకాలుగా వినబడుతున్నాయి. ఎందుకు నెల్లూరును రాయలసీమ కళాశాలలో కలుపుతున్నారు? ఇక్కడవున్న రెడ్లను ఇందులో కలిపి, సర్కార్లలో కమ్మవారి ఆదిపత్యానికి, రాయలసీమలో రెడ్లఅధిపత్యానికి దోహదమిచ్చి ఆవిధంగా రాజ్యం ఏలుదామనా?

ఇక ప్రాజెక్టుల విషయానికి వస్తాను. రాయలసీమకు ఒకపెద్ద ప్రాజెక్టుకూడా లేదు. తుంగభద్రా నదినీరు సరిగా రాయలసీమకే మాత్రం ఉపయోగ పడడంలేదు. ఈ తుంగభద్రానది నీరును ఇక్కడ వినియోగించడానికి అవకాశం ఉన్నాకూడా, ప్రభుత్వం ఆనీటిని యిక్కడ వినియోగించడానికి ఏర్పాటుచేయలేదు. తుంగభద్రానది ఇక్కడ వినియోగింపబడకుండా ఇంకొక చోటికి పోతుంది. ఇక్కడ వినియోగింపబడకపోతే పోయింది. కృష్ణానదిలోకి పోతుంది. అదిమంచిదే. సముద్రంలో పడిపోకుండా ఇంకొకచోట సద్వినియోగం అవుతుంది.

ఈప్రభుత్వంలో ఒక Department కి ఇంకొక Department కి పొత్తుకుదరకుండా ఉంటున్నది. దీనికి కారణం మంత్రివర్గంలోవున్న సంఘర్షణ మాత్రమే. Departments లో co-ordination ఏమాత్రం లేదు. ఆ coordination లేనంతకాలం ప్రభుత్వం ఏకార్యక్రమం సక్రమంగా నిర్వహించలేదని ఒక హెచ్చరిక చేస్తున్నా. P. W. D., అంటే Development Department కి, Development Department అంటే Co-operative Department కు కుదరదు. ఏదైనా కాగితం P. W. D. నుంచి వెడితే కొన్నిమాసాలు పోయి, Development Department లో ఉంటుంది. అది తరువాత Co-operative Department కి వెళితే అది ఇంకా కొన్ని మాసాలపాటు [illegible] [illegible] ప్రతివిషయంలోను [illegible] ప్రభుత్వం Depart-

Sri T. Nagi Reddi] [11th March 1954

ments లో co-ordination బొత్తిగా లేకుండా ఉండడమే దీనికి కారణం. యథారాజా తథాప్రజా అన్నట్లుగా ఈప్రభుత్వాన్ని అనుసరించే ప్రజలు కూడా వున్నారు. తుంగభద్రా నీటిని ఇక్కడ ఉన్న వారు వినియోగించడానికి ఏమాత్రం అవకాశం లేకుండా పోతోంది. అనేక్ప్య వ్యర్థంకాకుండా ఇంకొక చోట వున్నవాడు వాటితో పంటలు పండించుకుంటున్నారు. అదేమంచిదే. తుంగభద్రా నీటిని యిక్కడ వుపయోగపడేటట్లు చేయాలి అనేది ఈ ప్రభుత్వానికి తెలుసా? తెలుసుకుంటే ఎందుకు ఈ విషయంలో తగుచర్యలు తీసుకోలేదు? ఈ తుంగభద్రా ప్రాజెక్టు, తుంగభద్రా నీటిపంపకం కార్యక్రమం ప్రారంభమై దాదాపు రెండు సంవత్సరములైనది. ఆ తుంగభద్రా నీటిపంపకం సమస్య యింతవరకు పరిష్కారంకాలేదు. తుంగభద్రానీటిని మనం సక్రమంగా పంచుకొంటామని నాకు నమ్మకం లేదు. ప్రభుత్వం యీ విషయంలోనేకాదు. ప్రతీవిషయంలో కూడా చాలా అశ్రద్ధగా, నిర్లక్ష్యంగా వుంటున్నది. ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరించడంవల్ల చాలా ప్రమాదకరమైన పరిస్థితులు యేర్పడతాయని ఒక చిన్న హెచ్చరిక చేస్తున్నాను. ఇందాకా నందా నారాయణప్ప "ప్రభుత్వంలో నేనుచెప్పినది ఎవరూ వినిపించుకోరు, నాగోడు ఎవరూ వినిపించుకోరు. నాగోడు ఎవరితో చెప్పుకొనేది?" అని చెప్పారు. ఎలా వినిపించుకొంటుంది. ఎవడు వింటాడు? ఎంతో పలుకుబడిగలవాడై, సంజీవరెడ్డిగారికికాని, మంత్రివర్గంలో ఎవరికైనాగాని సన్నిహితులుంటే వారిమాటలు ఎవరైనా వింటారుగాని, నామాటా, నారాయణప్పగోడు ఎవడు వింటాడు? నారాయణప్పగోడు ఎవడూవినడు కాని, కొంచెం ప్రభుత్వంలో వున్నవారికి సన్నిహితులైనవారిమాట, రాజకీయ చైతన్యం ఉన్నటువంటివారిమాట ఈప్రభుత్వం వింటుంది. ఇకపోతే నరసాపురంలో బస్ యజమానులమధ్య, బస్ కార్మికులమధ్య ఉన్నతగాదా తీవ్రరూపం దాల్చింది. కాని ఆ విషయంగురించి ఆలోచించడానికి, పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోలేదు. ఈ విషయంలోఎన్ని రిపోర్టులువచ్చినా, యెంత రభసజరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగావుంటోంది. పైగా ఈ విషయంలో ప్రభుత్వం యజమానులపక్షం వహించుతోంది. Labour Officer, జిల్లాకలెక్టరు మధ్యవర్తిత్వంవహించి చేసిన సూచనలను యజమానులు యెందుకు నిరాకరించారు? Labour Officer, జిల్లాకలెక్టరు,

యున్నదా న్యాయమన్న [illegible] 144 వ సెక్షను [illegible] 144 వ సెక్షనుకు [illegible] ప్పుడే. వారికి అనుకూలంగానే [illegible] 144 వ సెక్షను అమలుజరుగుతుంది [illegible] వరంలోను 144 వ సెక్షను అమలుజరిగింది. అక్కడ [illegible] కమ్యూనిస్టులని, కమ్యూనిస్టు సానుభూతిపరులని. కొంతమంది రోడ్డు మీదు పోయేవాళ్ళని, [illegible] 60 మందిని arrest చేయడం జరిగింది. ప్రజాస్వామికమైన పద్ధతిలో, ఈ రాష్ట్ర పరిపాలన సాగించుతూ, ఈ పరిస్థితులనుచూస్తూ ఊరుకోవడం మంచిది కాదని శ్రీ ప్రకాశంపంతులుగారిని హెచ్చరిస్తున్నాను. ఈ తీవ్ర పరిస్థితులు ఏర్పడడంవల్ల ఆ ప్రాంతంలోని బస్ కార్మికులు యిప్పుడు నిరుద్యోగులైపోతున్నారు. ఈవిధంగా వ్యవహరించినట్లయితే, ఈలాంటి విషయములను సమగ్రంగా పరిశీలించి న్యాయదృష్టితో పరిష్కారం చేయకపోతే, ఈ ప్రభుత్వం అధికారంలో వుండడానికి ఏమాత్రం హక్కులేదని చెప్తున్నాను. ప్రజలు ఏనాటికైనా సరియైనతీర్పు యివ్వక మానరు అని నేను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ప్రతివిషయంలోను S. A. Police వారిని ఉపయోగించడం జరుగుతోంది. ఇదంతా చూస్తుంటే యిది పోలీసురాజ్యమా అనిపిస్తోంది. Special Armed Police కు గాను ఈబడ్జెట్‌లో 25 లక్షల రూపాయలు కేటాయించబడింది. అదంతా అనవసరమైన ఖర్చు అని చెప్పవలసి వస్తున్నది. ప్రజావసరమైన పనులకు కాకుండా ఈ విధంగా అనవసరంగా డబ్బును ఈ ప్రభుత్వము ఖర్చుపెడుతోంది. S. A. P. అంత ఎక్కువగా ఉండవలసిన అవసరం ఏముంది.

Sri T. Nagi Reddi] [11th March 1954

ఏమైనా పోలీసుశాఖక్రింద ఎక్కువ ఖర్చు పెడుతున్నారు అంటే, మన కమ్యూనిస్టు మిత్రులకోసమే పోలీసుశాఖ అవసరంఅని సంజీవరెడ్డిగారు అంటారు. అంతేకాని ఏ కార్యక్రమాన్ని ఆచరణలో పెడితే, ప్రజా సీకానికి ఉపయోగంగావుండి, సౌకర్యంగా ఉంటుంది అనే ఆలోచన లేకుండా పనులుచేస్తోంది ఈ ప్రభుత్వం. ఈ నాడు ఆంధ్రప్రభుత్వం దినదిన administration లో అనవసరమైన జోక్యం కల్గించుకుంటున్న దని చెప్పకతప్పదు. ఉదాహరణకు Bezwada Municipal Chairman కు ప్రభుత్వం మద్దత్తుయిస్తున్నది. రెండవది నందికొట్కూర్ తాలూకాలో ఒక Sub-Inspector కేసువిషయంలో కూడా ఈ ప్రభుత్వం కల్పించుకున్నది. సాధారణంగా యీనాడు అన్ని దినచర్యల లోను ప్రభుత్వం జోక్యం కల్పించుకుంటున్నది. ఈ S. A. P. లకు ఖర్చు పెట్టే 25 లక్షల ధనాన్ని ప్రజావసరములైన కార్యక్రమములకు వినియోగించవచ్చునే. ఈ 25 లక్షల రూపాయలతోను, ఇళ్ళులేనివారికి, గృహ వసతి కల్పించవచ్చుగదా ? అలాచేయకుండా యీ 25 లక్షలను S.A.P కొరకై అనవసరంగా ఖర్చుచేస్తున్నారు. ఏదో Capital పెట్టాం, కర్నూలును అభివృద్ధిచేయాలన్నారు. ఏవిధంగా అభివృద్ధిచేస్తున్నారు ? డబ్బు అనవసరంగా ఖర్చవుతోంది. కర్నూలుపట్టణం ఏమీ అభివృద్ధి సరిగాకాలేదు. కనీసం యీకర్నూలును అభివృద్ధిచేయటానికికూడా యీ ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తోంది. కొండారెడ్డి బురుజునుంచి, Assembly Hall కు వచ్చేరోడ్డు ఎంత అసహ్యంగా ఉండాలో అంత అసహ్యంగా ఉంది. దానిని ఏమాత్రం బాగుచేయలేదు. ఆ రోడ్డు సరిగాలేదు. ఆ రోడ్డుప్రక్క sanitary condition ఏమీ బాగుగాలేదు. ఆ రోడ్డు ప్రక్కన, పొడుగునా drainage ఎంత దుర్వాసనగావుందో ? అంటే కర్నూలు అంతటా ఒకరోజులోనే underground drainage system పెట్టించాలని నేనడంలేదు. కనీసం క్రమక్రమంగా అభివృద్ధిపనులు చేయడానికి పూనుకోవాలి. ఆ రోడ్డు ఎంత ప్రధానమైంది? చాలా రస్తా వున్నరోడ్డు, Hostel నుంచి Assembly Hall కు M. L. A's వస్తూ పోతూ వుండేరోడ్డు. అది ఎంతో ప్రధానమైనరోడ్డు వారివారికి అవసర మైనచోట, ఏవో అభివృద్ధిపనులు శుభ్రంగా చేసుకున్నారు. అంతేగాని, కర్నూలు పట్టణాన్ని అభివృద్ధిచేద్దామనే దృష్టి ఎవరికీలేదు అని నేను చెప్తున్నాను.

ఈ రాజధాని నగరంలో చేయవలసిన తాత్కాలిక ఏర్పాట్లు చేయడానికి చేతకాదా? మాకు హాస్టల్సుకు ఏదో ఖర్చుపెట్టినాము అంటున్నారు. కనీసం నేను కోరుతున్నాను. రాజధానినగరం అని పేరు పెట్టినారు. తాత్కాలిక రాజధానిఅయినా, మట్టిరోడ్లకు బదులు, సిమెంటురోడ్లు లేకపోయినా, తారురోడ్లయినా వేయించలేరా? పేరుకు మాత్రం రాజధాని అని యిక్కడపెట్టి, దానిని చూసినవారందరికి కంపు కొట్టేటు చేస్తే అది ఆంధ్రదేశానికి గౌరవమా? దీనిని తయారుచేసిన ప్రభుత్వం, తనకుతానై రాజధానిని యిక్కడపెట్టిన ప్రభుత్వం. చేయ కూడదా యీపని. తాత్కాలిక మయితేమాత్రం పనిచేయకూడదా? ఒక్క విషయంచెప్పి పూర్తిచేస్తాను. ఉద్యోగుల్లోవుండే ఒక చిన్నవిష యం చెప్పి ముగిస్తాను. ఉద్యోగాల పంపిణీలోకాని, ఉద్యోగులను పైకి ఎక్కించడంలోకాని ఏ విధమైన సంఘర్షణ జరుగుచున్నది ప్రతివారికి తెలుస్తూనేవున్నది. ఆనాడు అడిగినదానికి ఈనాటికి సమాధానం లేదు. D. P. H. ఏమి అయినాడు? ఎవరికి తెలియదూ? ఈ దినం ప్రభుత్వం మీదనే నమ్మకంవుండవలసిన ఉద్యోగస్తుల్లోనే ప్రభుత్వంమీద నమ్మకం పోయింది. ఉద్యోగస్థుల నమ్మకం పోగొట్టు[illegible] తరువాత ప్రభుత్వం యేపని నిర్వహించలేదు. ప్రభుత్వం ఒక re[illegible]కు, rules కు నిల బడివుంటుంది అనే నమ్మకం ఉద్యోగస్తుల్లోనే [illegible] తరువాత ప్రభుత్వం నిర్వహించేది యేమీలేదు. ఉద్యోగస్థులు తనుధర్మం నిర్వహించ లేరు. ఈ బ్రహ్మాండమైన ఆందోళనలతో నిరాశ, నిస్పృహాలు ఒకసారి ప్రజ్వరిల్లిన తరువాత ఎంత అష్టపెట్టాలన్నా అసాధ్యం అవుతుంది. అపుడు కమ్యూనిస్టులను నిందించి ప్రయోజనం లేదని, ఈ విషయాలను గమ నించి తగుచర్యలు తీసుకోవాలి అని తెలియచేస్తున్నాను.

The Hon. Sri T. PRAKASAM :— నేను ఇప్పుడుమాట్లాడ దలచుకోలేదు. కాని Finance Minister గారి reply అయిన తరు వాత నాకు కొంత అవకాశం యివ్వాలి. ఎందుకు అంటే నాగిరెడ్డిగారు మాట్లాడిన తరువాత కొన్నిసంగతులకు నేను జవాబుచెప్పాల్సిన అవ సరం వున్నది.

The Hon. Sri T. VISWANATHAM:— అధ్యక్షా, ఈ చర్చలో 50 మంది సభ్యులు పాల్గొన్నారు. చాలా విశేషాలు

మాట్లాడారు అయితే ముఖ్యంగా వారు చెప్పింది ఏమిటంటే. ఇప్పుడు మీరు పనులు చేస్తున్నా ప్రత్యేకమైన వ్యక్తులమీద వున్న అభిమానం చేతకాని ప్రజలమీద అభిమానం చేతకాదు అని; రెండవది, ఇప్పుడు మీరు పన్నులు వేస్తున్నారంటే అందరిమీదా పన్నులు వేస్తున్నట్లు అని, అది తప్పని చెప్పారు. ఈ రెండుకూడా విషయసంగ్రహణం లేకపోవడంవల్ల వారు చెప్పారు కాని కేవలం తప్పు ఉద్దేశంతో చెప్పారు అని భావించను. సరిలెండి. చాలామంది మేము చేసిన దానిలో తప్పు వున్నది అనితోస్తే మాట్లాడడంలో తప్పులేదు. ఇంగ్లీషులో maliu అని అంటారు. దీనితోకూడా చాలా మాట్లాడారు. అదికూడా మరిచిపోతాను. నాకు కావలసింది ఇప్పుడు ప్రభుత్వపక్షాన నేను శాసనసభముందు పెట్టిన ఈబడ్జెటులోవున్న ఈలోటుపాట్లువేమి? ఈపరిస్థితుల్లో ఎవరైనా ఇంతకన్న హెచ్చుగా ఏమైనాచేసే అవకాశంవున్నదా, లేదా అనే విషయంగురించి నేను మనవిచేస్తాను. ఇన్ని బ్రహ్మాండమైన ఉపన్యాసాల్లో వ్యధికరణ, నిందారోపణ తీసివేస్తే మూడు రోజుల్లో అయిన ఉపన్యాసాలు మూడు గంటలలో అయిపోయేవి. ఎంతసేపు వ్యధికరణతోనే వుంటే రాజ్యాం నడవదు. ఇతరులకు ఈ అధికారంవున్నా, వారు అధికారం పూర్తిగా వినియోగించుకొన్నా, నేను మట్టుకు ఆ అధికారం ఉపయోగించుకో దలుచుకోలేదు. అసలు మొదట్లో ఒక చిన్న పొరపాటుగా అర్థం చేసుకున్నారు. బడ్జెటు speech చదవడంలోనే ఇది చాలామట్టుకు అంకెలయొక్క jugglery అని ఒక పత్రికవారుకూడా వ్రాసారని కృష్ణారావుగారు చెప్పారు. ఆయన మరొకమాటకూడా వాడారు. చాలా fishy గా వుంది అన్నారు. ఆయన చాలా పెద్దవాడు. వయస్సువచ్చినవాడు. అటువంటి మాటలు శాసన సభలో వాడకూడదు.

Sri K. KRISHNA RAO:—ఆమాట unparliamentary కాదు.

The Hon: T. VISWANATHAM;— మీ ముందు అన్ని పార్లమెంటరీయే. మీరు చెప్పింది ఏమీ బడ్జెటు speech లో లేదు. Revenue deficit వున్నది అన్నాము. Revenue deficit అనేది లేకుండా ఎక్కడైనా ఇండియా దేశంలో వీలు అవుతుందా? ఇప్పుడువున్న

ప్రపంచపరిస్థితుల్లో అనేక రాజ్యాలు ప్రపంచం ఎవరిది, ఎవరిదని ఎవరికి వారు ఆయుధ సేకరణకోసం ఎక్కడెక్కడా హెచ్చుగావున్న ధనం ఖర్చు పెడుతున్న సమయంలో, మామూలుగా వచ్చే ఆదాయం అంతా సాధారణంగా వుండే వ్యయాలకు సరిపోకుండా రాజ్యాలు రాజ్యాలకు మధ్య అనేకమైన barriers వున్న ఈ రోజుల్లో మనకు deficit budget తప్ప మరొకటికాదు. Deficit budget వద్దు అన్నారు. మూడు నిముషాలపని. ఖర్చులు మానేస్తే పని అయిపోతుంది. ఏ ఖర్చులు మానేయాలి? మీరు చెప్పేటటువంటి అనవసర ఖర్చులు ఏవి? అక్టోబరు, తరువాత అనవసరం ఖర్చు ఈ గవర్నమెంటు ఏమి పెట్టింది? ఎందులో పెట్టిన డబ్బు అయినా కొందరికి అనవసరంగా కనించిన అందరికి అలా కనిపిస్తుందా? అయినా మొత్తం ఖర్చులో దాని ప్రమాణం ఎంత? దాని ప్రమాణానికి తగిన ఉపన్యాసాలే చేసారా? గోరంతలు కొండంతలుగా చెప్పినట్లు పరిశీలిస్తే తెలుస్తుంది. Central Parliament లో బడ్జెటు ప్రవేశపెడుతూ దేశముఖ్ గారి ఉపన్యాసం మీరు చదివే వుంటారు. వారు ఎప్పుడూ party affairs తో కలిసి వ్యక్తులకోసం ఖర్చులుపెట్టి certificate తెచ్చుకున్న మహనీయుడు కాదుకదా?

Sri M. VEERABHADRAM:— అక్కడ ఇంతకన్న పెద్ద scandals వున్నాయి.

The Hon. Sri T. VISWANATHAM:—మాటల్లో జోరుతగ్గించాలి. నేను దేశముఖ్ గారి ఉపన్యాసం సంగతి చెబుతుంటే scandals వున్నాయనడం చాలా సరసంగావుంది. ఆయన ఏమిచెప్పారంటే

"The bulk of the deficit finance this year and the coming year will be more than accounted for by the Central assistance given to the States for their development schemes. The experience of the last three years had been that, while development schemes are more or less going forward according to the plan, the States have not shown the same readiness to augment their resources to the extent envisaged in the plan ....

తీసుకొన్నామో ఆ రోజునుంచీ మనం revenues నుంచి 40 లక్షల రూపాయలు వడ్డీ యిచ్చుకోవాలి. 10 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి schemes పైన సిబ్బంది వేయవలసివస్తుంది. రెవెన్యూపద్దులో expenditure కూడా హెచ్చుతుంది. ఆ విధంగా Centre దగ్గరనుంచి తెచ్చిన డబ్బుకు వడ్డీ యిచ్చుకుంటూ వున్నందువల్ల వాటికి revenue expenditure లో 3 కోట్ల 60 లక్షల రూపాయలు లోటువచ్చింది. ఇది development expenditure లక్షణం. అకస్మాత్తుగా గవర్నరుకు 90 వేల రూపాయలు అయిపోయిందని సూచన ప్రాయంగా చెప్పవచ్చు. గవర్నరు లేకపోతే అదివేరే సంగతి. అసలు constitution వ్రాసేటప్పుడు నేనందులో వుంటే యీ గవర్నరు పదవులు వుండకుండాచేసేవాడను. గవర్నరు కయిన ఖర్చు 10 లక్షలు అని కొందరన్నారు; 18 లక్షలన్నారు మరికొందరు, 11 లక్షలని యింకాకొందరు అన్నారు. అసలు మాలెక్కల ప్రకారం 6 లక్షలకన్నా యెక్కువ కాలేదు. మిగిలినది buildings విషయమై, ఖర్చయినది. గవర్నరు వెళ్ళిపోయిన తరువాత ఆ బిల్డింగులన్నీ మనకు మిగిలిపోయేవే. ఆ బిల్డింగ్సులో గవర్నరు బంధువులు యెవరూలేరు. అందులోవున్నవారు మన వుద్యోగస్తులే. మన unemployment solve చేసే మనుష్యులే. ఆ work కోసం మీరేమీ అడ్డుపెట్టకూడదు. చెప్పేదేదో సవ్యముగా వుండాలి. రోజురోజుకు ధరలు పెరిగిపోతున్నాయి. మాటవరుసకు మీరు కూర్చున్న తలగడా ఒక్కొక్కటి 14 రూపాయలు అయినది. మీరు నిల్చుని మాట్లాడే మైక్రాఫోనులు మరొక 4 పెడదాం అంటే ఒక వెయ్యిరూపాయలు అవుతుంది. ఈ రకంగా ఖరీదులు పెరిగిపోతున్నాయి. రెండుయుద్ధాల తరువాత cost of living బాగా హెచ్చు అయి stabilize అయిపోయింది. 400 points కు index పెరిగింది. Pre-war index 100 points తో start అయితే యిప్పుడు 400 points కు పెరిగింది. అక్కడ stabilize అయింది. అందువల్ల ప్రతి item యెక్కువ ఖర్చయిందనీ దుబారా అయిందనీ చెప్పడం న్యాయమైనది కాదని చెప్పి మనవి చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం వారు యేమిటి చెప్పారు? Tax క్రింద వసూలు చేసుకోమన్నారు.

Sri T. Viswanatham] [11th March 1954

ఒకప్రక్క వడ్డీ యిచ్చుకోవాలి అన్నది గుర్తించుకోవాలి. రైతులపైన పన్నులు వేస్తున్నాం అన్నారు. అకస్మాత్తుగా betterment tax యీ రోజు ఎలా వేశారు అన్నారు. Betterment levy కి Select Committee లో అన్నిపార్టీలు యే points లో ఒప్పుకున్నాం అని అనుకున్నామో, ఆ points లోనే యీ betterment levy పెడుతున్నాం. దాని వివరాలు మీముందు రాబోయే బిల్లులో వుంటాయి. అది కాస్త మరచిపోయినట్టుంది. మనం అంగీకరించిన land surcharge యిది. భూస్వాములమీద land surcharge వేసినట్లయితే, ఆంధ్రా area లో లక్ష రూపాయలకంటె హెచ్చురాదు. దానివల్ల యేమీ లాభంలేదు. వాళ్ళమీద కూడా పన్ను వెయ్యమని జనరలు అభిప్రాయం అయితే అరనిముషంపని. Water rates revision వల్ల రైతులకు అదనపుపన్ను పడింది అన్నారు. General cost of living హెచ్చాయి, general maintenence కు గవర్నమెంటుకు అయ్యే ఖర్చుకూడా దీనివల్లరానేరాదు. అందుచేతనే తుంగభద్ర వాటరురేటు పెంచాలని పూర్వకాలంలోనే అన్నారు. Water rates పెంచామంటే, అదిగతంలో services rendered కు మాత్రమేగాని tax యేమీకాదు. Revision of water rates గాని tax కాదు. ప్రతిది ప్రజలమీదే వేస్తారు అన్నారు. ప్రజలుకాదు దేవతలు యిస్తారు! ప్రజలు యివ్వకపోతే యెవరిస్తారు? మేము, మీరు అంతా ప్రజలమే. మమ్మల్నికూడా ప్రజల్లో కలుపుకోండి. వాళ్ళనే అంతా పంచుకుందాం అని మనవిచేస్తున్నాను. అందుచేత యెవరిమీదా వెయ్యడంలేదు. Water rates revision bill వచ్చినపుడు వివరాలు చూస్తారు. Water scarcity హెచ్చుగావున్న కొన్నిస్థలాల్లో water rate హెచ్చుగావుంది. Water rate ను systametize, చేయాలని చూస్తున్నాం. రైతులకు మేలు చేకూర్చాలనే మా అభిప్రాయం. ఖర్చుపరిమితి హెచ్చయినపుడు తప్పకుండా పన్నువేయవలసిన అవసరంవుందని ఆర్థిక శాస్త్రవేత్తలు అంటూనే వున్నారు. International monetary fund సంగతి మీకందరకు తెలుసు. వారు taxation గురించి ఏమిచెప్పారు? ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే World Bank నుండి Central

Sri T. Viswanatham] [11th March 1945

యిచ్చేటపుడు మీ resources ఏమి, వాటిని మీరు ఏలా హెచ్చు చేసుకుంటారని అడుగుతారు. 3 కోట్లు resources హెచ్చుచేసుకోడానికి 3 కోట్ల పన్నులు వేయాలి. కాని మీరు చెప్పిన directive మీదనే వెళ్ళుతున్నామని చెప్పాము. లేకపోతే 3 కోట్ల పన్నులు వేయవలసియున్నది. కాని వేయలేదు. ఒక కోటి రూపాయలకు resource చూపలేకపోతే 10 కోట్ల రూపాయలు యివ్వడానికి వారు ఏలా అంగీకరించుతారు. వాండ్లు ప్రతి budget లోను మనకు యీ అప్పు యివ్వడానికి ఒప్పుదలచేసేముందు వాండ్ల ఉద్యోగస్థులతో మన ఉద్యోగులు సుమారు 5 ఘంటలు చర్చచేసి దుబారాఖర్చులు లేవని, ఇదివరకున్న ఖర్చులుమాత్రమే వున్నాయని వాండ్లను సమాధానపరచిన తర్వాత యిచ్చారు. ఊరికే దుబారుగా ఖర్చుపెట్టినట్లయితే, వాండ్లు కూడ యివ్వరు. అప్పు అడిగినంతమాత్రాన Central Government అప్పు యివ్వదు. ఇవ్వకముందు అప్పు యెలాతీరుస్తారని ఆలోచించుతారు. వాండ్లు మార్వాడీలుకాదు, అడిగినప్పుడల్లా అప్పుయివ్వడానికి. దీనిని తిరిగి రాబట్టుకోడనికి వీలువున్నదా అని ఆలోచిస్తారు. మన రాష్ట్రంలో 162 minor irrigation schemes వున్నాయి. ఈస్కీములకు 14 కోట్ల రూపాయలు కేటాయించబడింది. ఈస్కీముల వల్ల employment హెచ్చుఔతుంది. కొంచెము దానికి taxation చేయవలసివుంటుంది. Deficitలో 33%కు మాత్రమే పన్నులు వేస్తున్నాము. పొరపాటులేదు. ఇది ఆర్థికశాస్త్రిలు తెలిసినవారు ఆమోదించిన పద్ధతినే జరుగుతున్నది. మరొకవిధముగ చేయడములేదని విశ్వసనీయముగా మనవి చేస్తున్నాను. మరొకటి చెప్పాలి. యీ ప్రాజెక్టులను ఎంచుకోవడములో ప్రాంతీయ అభిమానములతో చేస్తున్నారని అన్నారు. శ్రీకాకుళంలో నారాయణపురం scheme sanction చేశారన్నారు. దీనికి 35లక్షల రూపాయాలు ఖర్చుపెట్టినట్లైతే చీపురుపల్లి తాలూకాలోని 8వేల యెకరాలు సాగుక్రిందకువస్తుంది. ఈస్కీముపైన 7.5% return వస్తుంది. దీనికి regulator మాత్రమే కట్టబడుతుంది. పెద్ద reservoir అక్కరలేదు. ఈ scheme వల్ల ఎక్కువ లాభముంది. కాబట్టి దానిని తీసుకోవడమైందికాని ప్రాంతీయ అభిమానమునుబట్టి తీసుకున్నదికాదు. ఏది మంచిది, ఏది చెడ్డది అని ఆలోచించి తీసుకోబడును. నిపుణులు

11th March 1954] [Sri T. Viswanatham

అనుభవజ్ఞులైన ఇంజనీర్ల సలహాలను అనుసరించే యీ స్కీములు తీసికోబడినవి. ఇక budget లో K. C. Canal కనిపించడము లేదన్నారు. ఈ K. C. Canal అభివృద్ధి scheme కు Central Government ఆమోదం మొన్ననే మాకు చేరింది. వెంటనే work ఆరంభమవుతుంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు 5 కోట్ల రూపాయల schemes లను కేంద్రప్రభుత్వ ఆమోదానికి పంపించాము. ఇదికాక 2 కోట్ల రూపాయల స్కీములు శ్రీకాకుళంలో నైతేనేమి మరి యితర జిల్లాలలో నైతేనేమి వున్నాయి. ఈ 5 కోట్లు సరిపోవని, ఇదికాక యింక 2 కోట్లు యివ్వకతీరదని చెప్పడానికి యీ budget చర్చ కాగానే తిరిగి ఢిల్లీ వెళ్లదలచుకున్నాను.

సప్లిమెంటరీ budget వస్తుంది. ఏ స్కీముఅయినా final కానిదే, మేము budget లో పెట్టటానికి వీలులేదు. వివరాలన్ని పూర్తిగా యివ్వకుండా, ఆ స్కీముక్రింద 2 కోట్ల రూపాయలు ఖర్చుఅవుతుందని మేము వేసిపంపితే, దానిని పైవారు ఒప్పుకోరు. పూర్తిఅయిన స్కీములనే మేము తీసుకొని వచ్చాము. ఇప్పుడు పూర్తికాని స్కీములు సప్లిమెంటరీ budget లో తప్పకుండా వస్తవి. వేగంగా పనులుజరుగుతవి. ప్రతివారు ప్రభుత్వంపూర్తివివరాలు తెలుపుటలేదని అంటున్నారు. మేము వీట్లనుగురించి చెబుతూనే వున్నాము. శ్రీ కోటిరెడ్డిగారు, ప్రతిరోజు అన్నీ పూర్తిగా చెబుతూనేవుంటారు. జరుగుచున్న విషయాలన్నీ అన్నింటినీ క్రోడీకరించుకున్నట్లయితే, మన రాష్ట్రముసంగతి మనకు తెలుస్తుంది. మనం ఇక్కడ శాంక్షన్ చేసినవాటినే పైవారు తీసుకుంటారు. మనం శిఫార్సుచేసి పంపటమే మనవంతు. దానిని వారు సామాన్యంగా కాదనరు Scar-city area లో return వున్నా, లేకపోయినా ఆ schemesనుగూడా వేస్తున్నాము. అదిఅంతా అప్పేఅవుతుంది. మనకు రివిన్యూలో వడ్డీ పెరిగిపోతుంది. ప్రిన్సిపల్ తోబాటు వడ్డీగూడా పెరిగిపోతుంది. అది కొంచెము చిక్కు అనేతప్ప, వారు యిచ్చే పరిమితి మన దాహానికి చాలదు. వారు ఎంతయిస్తే అంతా ఖర్చుపెట్టుతాము.

Sri C. SUBBARAYUDU:— K. C. canal కు 4 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతున్నాము. తుంగభద్ర నీరు వున్నది. ఈ

నీరుగూడా K, C, canal గుండా వెళ్ళేటట్లు improve చేయ్యటం న్యాయంగా వుంటుంది గనుక, దానికి పర్మనెంటు ఏర్పాటు చేయటానికి నిలుస్తుది. అక్కడ నీళ్ళను మిగిల్చి యీ కాలువను అభివృద్ధిచేయటం చాలా మంచిదని, అభివృద్ధిగా అవుతుందని మాకు వున్నది.

The Hon. SriT. VISWANATHAM:—Public Works Demand వచ్చినప్పుడు దీనినిగురించి పూర్తిగా చెప్పండి. ఈ K. C. canal యొక్క water 2000 cusecs వుండేది. ఇప్పుడు అది 1500 cusecs లోకి తగ్గింది. ఈ సంగతి మీకు తెలిసినదే. కొన్నిచోట్ల మెరక వేసినది. వెడల్పు చెయ్యాలి. అలా చేస్తే యిప్పుడు వస్తున్న 70 వేల యెకరాలకేగాక యింకా మూడు లక్షల యెకరాలకు నీరు సప్లయి కావటానికి అవకాశముంది. కనుక, దీనిని వెంటనే బాగుచేయిస్తేచాలా benefit గా వుంటుంది. ఇప్పుడు యీ కాలువను బాగుచేయుటకు, యిది scarcity area క్రింద తీసుకొని immediate scheme క్రింద వెంటనే అనుమతి కొరకు ప్రభుత్వం కోరింది. ఇప్పుడే India Finance Ministry వారు దీనిని శిఫార్సు చేసినట్లు తాఖీదు వచ్చింది. మైనర్ యిరిగేషను పనులు చాలా చేయాలని అందరికి తెలిసినదే. వీటను గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. మైనర్ యిరిగేషన్ స్కీములలో, 182 స్కీములను తయారుచేసి Planning Commission వారికి పంపాము. ఇంకాఅక్కడనుండి అవిరాలేదు. అందుచేత 12జిల్లాలమీద 182 స్కీములు వెళ్లినప్పుడు చాలాచోట్ల మీయొక్క యిబ్బందులు తగ్గుతాయని, మీతోబాటు మేముగూడ ఆశించుచున్నాము. ఇదిగాక, electricity విషయములో అచ్చటచ్చట extensions చేయలేదని మిత్రులు చెప్పారు. ఎవరెవరు ఏఏ points మీద చెప్పారో, ఇక్కడ వాటి తాలూకు పూర్తి వివరములు వున్నవి. ఆ files అన్ని తీసుకొని చదవటం మొదలుపెట్టితే రెండు రోజులు అవుతుంది. కాని దీనికి సంబంధించిన శాఖను జనవరిలో తీసివేయటమువల్ల కొంత ఆలస్యమైనది. పనులు ఆలస్యమైనవి. దీనిని గురించి ఎంతడబ్బు అయినా ఖర్చుపెట్టదలచాము. స్కీములుఅన్ని pass అయివున్నవి. కోటిరూపాయీలు ఆదాయం హెచ్చు

సేకరించి, high power కమీషన్ ముందు పెడతారు మన అందరి తరఫున మన ముఖ్యమంత్రిగారే, స్వయంగా ఆకమిషనువారికి, యీ వివరాలను ప్రజలు చేస్తారని నేను మీకు మనవిచేస్తున్నాను. కనుక, boder areas లో ఉండేటటువంటి ప్రజలు, బళ్లారిలో ఉండే వారు గాని, ఒరిస్సా ప్రాంతములో ఉన్నవారుగాని, హోసూరులో ఉండే వారుగాని ఆందోళన పడనక్కరలేదని వారికి నేను మనవిచేయుచున్నాను. మనకు ప్రత్యేక రాష్ట్రమువచ్చిన తరువాత మన తోడి ఆంధ్రులు రాజకీయ కారణాలవల్ల ఇతర రాష్ట్రాలలో ఉండిపోయినారు. వారందరిని మనతో కలుపుకోడానికి చేయవలసిందంతా చేస్తున్నాము. మేముచేసే ప్రతి చర్య, ప్రతి విషయము పత్రికలకు ఇవ్వడం కష్టముగా యుంటుంది. అంత మాత్రాన border areas లో ఉన్న ఆంధ్రులు నిరాశ చెందకూడదు. వారందరు ఉత్సాహంగా, ధైర్యంగా ఉండవలసిందనిన్నీ, ఇక్కడ ఆంధ్రప్రభుత్వము ఉన్నంతకాలము, వారియొక్క హక్కులకు భంగము కలగకుండా కాపాడగలదనిన్నీ, ఈ శాసనసభ, సభ్యులు అందరూ కూడా వారికి సహాయ భూతముగా, వారికి అండగా ఉండగలరని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఇంతేకాక, అనేకమైనటువంటి చిన్న చిన్న విషయాలు individual గా చాలా చెప్పారు. జి. రామారావుగారు ఒక విషయము గురించి చెప్పారు. ఎవరికో 5 వందల ఎకరాల భూమి అక్రమంగా ఇచ్చారని చెప్పారు. ఇది చాలా important case. చాలానుండి ఇది నిజమని చెప్పారు. అయితే ఇది ఎందుకు నా నోటీసుకు రాలేదని అనుకొంటూ యుంటిని. తరువాత దీనిని విషయం విచారిస్తే ఇది ఈ ప్రభుత్వము చేసినది కాదని తెలిసింది. ఈ సర్వాన్ని తెలుసుకోకముందు ఏమిరా ఇటువంటిది మనము చేశామా అని ఆశ్చర్యపడుచుంటిని. తరువాత ఇదెదో పాతకథ అని తెలిసింది. ఇది 1950వ సంవత్సరములో జరిగినటువంటి విషయము. ఈ భూమి ఎం. సత్యనారాయణగారికి ఎకరానికి 15 రూపాయల చొప్పున ఇచ్చారు. ఇది ఎప్పుడో రాజుల హయాములో జరిగింది.

Sri T. NAGI REDDI.— ఆరాజులకు సంబంధించిన రాజులు ఈనాడుకూడ ఉంటున్నారు కదా?

11th March 1954]

The Hon. Sri T. VISWANATHAM: ఈవ్యవహారం 1949 లో ప్రారంభమైంది, 1950వ సంవత్సరంలో ఇచ్చారు. కనుక ఇది ఈ ప్రభుత్వానికి సంబంధించిన విషయముకాదని మనవి చేస్తున్నాను. కనుక దీని మీద ఎక్కువ వివరంగా చర్చ చేయడానికి అవకాశములేదు. ఈ విషయంగురించి నిన్న చెప్పితే కాగితాలు తెప్పించి చూచాను. అందులో ఎకరా ఒకటికి 15-0-0 రూపాయలచొప్పున ఆభూమి విలువకట్టి ఇవ్వబడిందని చెప్పబడింది. ఇది 1950వ సంవత్సరములో జరిగినటువంటిది. ఈ ప్రభుత్వమునకు సంబంధించింది కాదనిమాత్రం మనవిచేస్తున్నాను. దాన్ని సంపూర్ణమైన రిపోర్టు అనుకొని దీనిపైన ఎక్కువ వివరంగా చర్చచేయుటకు వీలులేదు. అప్పుడున్న ఆర్డరునుబట్టి చెప్పుతున్నాను. ఇది ఎందుకు ఈ విధంగా జరిగిందని, ఈభూమిని reclaim చేయడానికి కూడ ఆలోచించాము. కాని, ఈ భూమి పనికిరానిదని, తోడలోతు నీరు నిల్వగలదిగా ఉండేటటువంటిదని వదలుకొన్నాము.

Sri G. RAMA RAO:—అసలు జరిగింది ఏమిటంటే, ఈభూమిని ఒక సొసైటీవాళ్లు అడిగారు, వాళ్ళ కివ్వలేదు. దీనిని ఎం. సత్యనారాయణ అనే ఆయనకు ఇచ్చారని చెప్పారు, కాని ఇది ఇచ్చేటప్పుడు, ఆ వ్యక్తి చనిపోయి ఉండినాడు. కనుక ఆయన sons కు ఇచ్చారు. అది కూడా ఎవరో ఆయన sons పేరట డబ్బుకట్టి తీసుకొన్నారని తెలిసింది. అసలు ఆ భూమి dry land గా ఉండడానికి వీలున్నది.

The Hon. Sri T. VISWANATHAM:-అది dry land కావచ్చును. కాని వర్షము వచ్చినపుడు submerge కావచ్చును. తరువాత ఈ విషయంగురించి ఇంకెవరో పిటిషను పెట్టి పేచీ చేశారని చెప్పారు. కాని ఇక్కడున్న రిపోర్టునుబట్టి ఏమి తెలియదు. అయితే, ఈ విధంగా పెద్దపెద్ద బ్లాకులు ఇవ్వడం అనేది ఇకముందు జరగదని చెప్పుచున్నాను.

Sri S. VEMIAH:— అయ్యా, misrepresent చేసి తీసుకొన్నటువంటి order ను cancel చేయవచ్చునని Board Standing Orders లో ఉన్నది. ఆ విధంగా చేయవచ్చుగదా.

The Hon. Sri T. VISWANATHAM:-Misrepresentation క్రింద frandulent area అని చెప్పి కేసుపెట్టవచ్చుగాని, తెలివిగల

Sri T. Viswanatham] [11th March 1954

వాళ్ళదగ్గర ఆ విధంగా చేయడానికి అది అంత సులభమైన వ్యవహారం కాదు.

తరువాత రామారావుగారు, N. G. Os ఎంతమంది ఉన్నారు. వాళ్ళ salaries ఏమిటి, వాళ్ళకుగాను ఎంత ఖర్చవుతుందని అడిగినారు. మొత్తముమీద ఈ non-gazetted officers అందరికి, excluding village establishments, 417 లక్షలు ఇస్తున్నాము. రైత్వారీ village establishment కు 73 లక్షలు ఇస్తున్నాము. మొత్తముమీద అందరికి కలసి 490 లక్షలు అవుతుంది. ఇక ఈ ఉద్యోగస్తుల సంఖ్య కొద్ది లక్షలు ఉంటుంది. పెద్దపెద్ద ఉద్యోగస్తులు చాలా తక్కువగానే ఉంటారు. వాళ్ళకు జీతాలు ఎక్కువ ఉండినప్పటికి, వారు చాలా తక్కువమంది ఉంటారు.

తరువాత, రామారావుగారు, భద్రాచలంతాలూకాలో village officers మీద ఏవో complaints ఇస్తే, వాటిమీద ఏమి action తీసుకొనడం లేదని చెప్పారు. ఈ విషయాలలో ఎప్పటికప్పుడు report చేస్తే బాగుంటుంది. విచారించడానికి అనుకూలంగా యుంటుంది. ఏవైనా అక్రమాలు జరుగుతూయుంటే, అట్టేచూస్తూయుండి కొన్నాళ్లు ఊరుకొని అకస్మాత్తుగా ఒకమారి complaint చేసినట్లయితే, ఈలోపల చాలా వ్యవహారం జరిగుంటెంది. కక్షలు పెరిగిపోతాయి. ఆ తగాదాలన్నీ తీర్చడానికి కష్టమౌతుంది. కనుక అప్పటికప్పుడు, ఏదైన అక్రమంగాని తప్పుగాని జరిగినవెంటనే, report చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

తరువాత నరసాపురం విషయమై కొందరు విపరీతంగా చెప్పారు. ఇందులో serious case ఉన్నట్లు కన్పిస్తున్నది. కాని దీన్నిగురించి details కు వెళ్ళడానికి వీలులేదు. ఈ సంఘటన ఆగస్టు 52 లో ప్రారంభమై డిసంబరులో పూర్తి ఆయిందన్నారు. తిరిగి ఈ డిసెంబరులో ఆరంభమైన దన్నారు.

Sri T. NAGI REDDI:—కలెక్టరు రిపోర్టు, లేబరు ఆఫీసరు report వచ్చాయి. కాని యాజమానులు దాన్ని ఒప్పుకోలేదు.

The Hon. Sri T. VISWANATHAM :— ఒక పక్షము పూర్తి అయింది. రెండవవాళ్లు ఒప్పుకోక పోవడంవల్లనే మళ్లీ తగాదా వచ్చింది ఇందులో details చెప్పడానికి ఇష్టంలేదు. మిగిలిన విషయాలన్నీ news papersలో వచ్చి ఉంటాయి.

తరువాత వెంకటేశ్వరులుగారు ఒక హరిజన స్త్రీని పోలీసులు torture చేశారని చెప్పారు. ఈ విషయం గురించి చెప్పుటకు ఇంకా information రాలేదు. ఆ విషయం; తెలుసుకొన్నతరువాత చెప్పగలను.

కనిగిరిలో ట్రెయినింగుస్కూలు ప్రైవేటు బిల్డింగులో వున్నదనిన్నీ దాన్ని బాగుచేయలేదనిన్నీ Sri G. Yellamanda Reddi గారు చెప్పారు. అది ప్రైవేటుబిల్డింగు కావడమువల్ల, ప్రభుత్వం యేపనులు చేయించలేదు. ఇప్పుడు ఈ new education policy ని evolve చేసినట్లయితే, గవర్నమెంటు యీ education అంతాగూడా తన చేతులలోకి తీసుకొన్నప్పుడు అటువంటి పనులు అన్నిగూడా చేయవలసిన అవకాశములు వుంటవి. Director of Public Instruction ను కూడా consult చేయడం జరిగింది. వారు కావలసినచర్య తీసుకుంటారు.

సి. పుల్లారెడ్డిగారు ఒక Circle Inspector ను transfer చేశారని చెప్పారు. Transfer చేసినమాట నిజమే. ఆయనమీద 7, 8 complaints రావడమువల్ల, ఆయనను అక్కడినుంచి transfer చేశారు. అంతేకాకుండా, ఆయనమీదవచ్చిన complaints విషయములో ఆయనను అక్కడినుంచి transfer చేస్తేగాని సులభముగా చేయటానికి వీలుండదని ఆయనను transfer చేయవలసి వచ్చింది.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Transfer చేయబడిన వారెవరండి ?

The Hon. Sri T. VISWANATHAM :— ఎవరో S. Nagappa గారట. నేను ఆరంభం చేసినప్పటినుంచి మీరు ఏదోవిధంగా ప్రశ్నలు వేస్తూవుంటే, వాటికి యిప్పుడు జవాబుచెప్పుటకు నాకు తగి

టుగా వెళ్ళి అడిగితే అది ప్రైవేటు information మాత్రమే అవుతుంది. ఉద్యోగస్థులు వెళ్ళినట్లయితే అక్కడ ఉద్యోగస్థులు చెప్పినట్లువి, నాకు చెప్పినదే మనము బోధపరచుకోవలసి వస్తుంది. అందుచేత యీ విషయము మనము జాగ్రత్తగా పరిశీలించి, వారుయిచ్చిన agreement కు వ్యతిరేకంగా నడుచుకున్నారా అనే విషయము చూడవలసివుంటుంది.

పాలార్ బేసిన్ క్రింద మనకున్నది 50, 60 వేల యకరాలు. అవి సాగుచేయబడుతున్నది. దక్షిణాత్యులకు మూడులక్షల యకరాలు మాత్రం వున్నది మైసూరు వారికి 54 వేల యకరాల భూమివున్నదని వ్రాశారు. అందుచేత వారు నీరుకొంచెము హెచ్చుగా వాడుకుంటున్నారని నాకు తెలుసు ఇక్కడ రాష్ట్రప్రభుత్వము పక్షమునవుండిన కమిటీ నిర్ణయించినప్పటికీ మనకు చాలా అనుమానాలు వున్నవని చెప్పడం చాలాకష్టం. ఈ పాలారు బేసిన్ రూల్సు relax చేయటానికి ప్రభుత్వంవారు త్వరలోనే ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడు మనకు కావలసిన ప్రకారం రూల్సు relax చేస్తామని అంటున్నాను. కాని ఒక విషయంమాత్రం చెబుతున్నాను. ఇంజనీర్ల సలహాను పాటించకుండా మనము యెప్పుడైతే వ్యతిరేకంగా extension చేస్తూ వుంటామో, అప్పుడు రైతులకు యిబ్బంది కలుగుతూ వుంటుంది అని యీమాన్యులైన సభ్యులకు హెచ్చరిక చేస్తున్నాను. ఈ విషయంమాత్రం వారు జ్ఞాపకముంచుకోవాలి మిగిలిన డెల్టా యేరియాలలో extend చేస్తే, రెండుమూడుయేండ్లు అయినతర్వాత ఏవిధంగా యిబ్బంది కలుగుతున్నదో చూచి, ఆవిధంగానే పాలార్ బేసిన్‌లోకూడా extend చేయకూడదు అని రూల్సు ప్యాసుచేయడం జరిగింది. కాని restrictions తీసుకోవాలని చెబుతున్నప్పటికి, యికముందైనా యింజనీర్ల సలహా పాటించి రూల్సును యెంతవరకు relax చేయటానికి అవసరముంటుందో, అంతవరకు చేస్తామని యిదివరకే చెప్పాను.

అంతేకాకుండా, సభ్యులలో చాలామంది చాలా చిన్నచిన్న వ్యవహారాలను గురించి మాట్లాడారు. ఇప్పుడు టైము చాలనందున అవన్నీ వివరించి చెప్పలేనందుకు క్షమించాలి. ఎవరైనా యేదైనా ప్రత్యేకంగా విషయము అడగవలసివుంటే, నాకు ఒక note పూర్వకముగా వ్రాస్తే, నేను ఆ విషయములో జవాబు వేసటనే తెలియ

చూచాను. Enquiry కూడా చేసివచ్చారు. దాన్ని Gannon Dunkerley కంపెనికి కంట్రాక్టుకు యిచ్చారు. దానిలో కొన్ని cracks కనబడుతున్నాయి. అని అన్నారు. ఈ విషయంగూడా విచారించాను. ఇప్పుడు మెట్టూరుడాము చూస్తే, అది ఒక పెద్దడాముక్రింద ఒక చిన్న సొరంగముగా కన్పిస్తుంది. అందులో ఒక small hole చేసిచూస్తే అంతాగూడా ఒక marbleగా కన్పిస్తుంది. దానిలో ఒక ప్రత్యేకతవుంది. అక్కడక్కడ సిమెంటుమధ్య ఖాళీలువున్నవి. ఈ ఖాళీలు పగుళ్ళక్రిందకురావు. అట్లా అనుకోవడం పొరబాటు. ఈ పగుళ్ళు మధ్యభాగము lime క్రింద convert అయి, తరువాత ఒక సంవత్సరానికి, అది బిగిసిపోయి ఆ cracks గా కనబడే జాగా అంతా గూడా గట్టిపడుతోంది, అంతేకాని, దానికి defect వేరే ఏమికాదు. కొంతకాలమునకు ఆ పగుళ్ళు కనబడకుండాపోతవి. ఇది మాచ్ ఖండ్ దగ్గరున్నందువల్ల ఆ విధంగా కనబడడము కాదు. మనము tropical climate లో కట్టినతరువాత అది ఆవిధంగా కనబడటానికి అవకాశాలు వుంటవి. అంతేగాని contractors యొక్క తప్పు యెంతమాత్రం కాదు. అటువంటి యిబ్బందియేమైనా వచ్చి, దానివల్ల నష్టము కలిగేటట్లు అయితే, ఆ నష్టమంతయు కంపెనీ భరిస్తుంది. గనుక ఆ విషయంలో అనుమానం అక్కరలేదు. ఇప్పుడు తగాదా చేయవలసింది యేమివుండదు. లేదా నష్టంవస్తే, ఆ కంపెనీవద్దనుంచి ప్రభుత్వం ముజరా తీసుకోవచ్చు.

ఇప్పుడు యింకను ఏవోకొన్ని విషయాలు మిత్రులుచెప్పారు. అవి నేను చెప్పటానికి మరచిపోయివుంటాను. హరిజనులకు, చేనేత వారికి, తరువాత బంజరుభూముల సమస్య, యీ విషయాలన్నియు వారు చెప్పారు. అవన్నియు నేను ఆలోచిస్తానంటే తప్పు. ఆలోచించకపోతే తప్పుపడుతున్నారు.ఆలోచించవద్దనేవారు యిక్కడవున్నారు. వారు మమ్ములను ఆలోచించవద్దని అన్నప్పటికిగూడా, మేము ఆలోచిస్తాము.

Sri KAVALI NARAYANA— అధ్యక్షా, ఆలోచిస్తామనిచెప్పి యిప్పటికి 8 సంవత్సరాలయింది. అటువంటప్పుడు వారుఇచ్చిన వాగ్దానాలన్నియు విఫలమయిపోయినవని మా భయము.

The Hon. Sri T. VISWANATHAM :— ఇది కేవలమూ వాగ్దానముకాదు. మీరు ఆమోస్తరుగా అనుకోకూడదు. వాగ్దానాలు చేయడమువల్ల మాకు వచ్చే హెచ్చు యేమీలేదు. ఇక్కడ యేవో బూటకమైన వాగ్దానాలుచేసి, మేము కిరీటాలు పెట్టుకొని పోదామని యేమీరాలేదు. మేము చేయగల్గినదంతా చేస్తాము. మేము చేయగల్గినది ముఖ్యంగా ముందుగా చెప్పెదము. బంజరువిషయంలో మేము ఆలస్యం చేసినది యేమీలేదు. మొట్టమొదట ప్రత్యేకంగా కొంత పని జరిగింది. మీ సలహాలు మాసలహాలు అక్కడవున్నవి. రెండు మూడు నెలలలో సమగ్రమైన పరిశీలన పూర్తి అయిపోతుంది. Caution కోసం కొంతవ్యవధి కావలసివుంటుంది. Occupation లోలేనివి, unobjectionable lands గా వున్నవి గ్రామాలలో చాలా వున్నవి. వాటికి యెవ్వరి ఆక్షేపణలేదు. కాని కొన్నిచోట్ల గ్రామాలలో కొంత సుంది బలవంతంగా o c c u p y చేసినవి, occupany rights లేకుండా unauthorisedగా occupyచేసినవి యిటువంటిభూములుకొన్నివున్నవి. ఈ బంజరులను పంపకము చేయడంలో యేమాత్రం ఒడుదుడుకులతో తొందరగా పరిష్కారంచేసిన, వాటి విషయంలో గ్రామాలలో వాళ్లు వాళ్లకు యెన్నో jealousies వస్తాయి. దానివల్ల యీ సమస్యా పరిష్కారంలో అప్పుడు యెంతో ఆలస్యం జరగడము, ప్రతిష్టంభన యేర్పడడము జరుగుతుంది. అందుచేత అన్ని విషయములు సమగ్రంగా , ఆలోచించి, దానిని త్వరలోపరిష్కరిస్తామని నేను హామీ యిస్తున్నాను.

Sri R. SIDDANNA GOWD:— తిరుపతి విశ్వవిద్యాలయము విషయంలో దానికి అయ్యే ఖర్చుల విషయంలో financial implications లేని కొన్ని సలహాలను యిచ్చినాను. దానిని గురించి గౌరవనీయులగు ఆర్థికశాఖామంత్రిగారు వారి అభిప్రాయాలను యివ్వలేదు.

The Hon. Sri T. VISWANATHAM:—శ్రీ సిద్ధన్న గౌడు గారు వారు పెద్దవారు కాబట్టి, వారికి నా క్షమార్పణలను చెపున్నాను. అనేకమంది సభ్యులు అనేక ముఖ్యమైన విషయాలలో విమర్శనలు చేశారు. అందుచేత. శ్రీ సిద్ధన్నగారు యేమి చెప్పారోకాని నేను మరచి పోయాను. వారు బహుశః మడకశిరను మైసూరులో కలపమని

చెప్పారనుకుంటాను. వారు చెప్పినది నిజమే. దాని విషయంలో నిన్న ప్రశ్నోత్తర కాలములో శ్రీ ప్రకాశం పంతులుగారు వాటిని దానికి సంబంధించిన వివరములతో ఒక దరఖాస్తును ఫజల్ ఆలీ కమిషను వారికి నివేదించమని చెప్పారు.

Sri R. SIDDANNA GOWD:— Revenue Board office మొదలైన కొన్ని offices abolish చేసి మిగిలిన గవర్నమెంటు ఆఫీసులను జాగ్రత్తగా organise చేసినట్లయితే కొంతవరకు corruption తగ్గుతుందని చెప్తున్నాను.

The Hon. Sri T. VISWANATHAM:— మనము యీ విధంగా వాగ్వివాదాలు చేసుకుంటే, అధ్యక్షులవారు యేమైనా objection చెప్పవచ్చు. అనవసరంగా time waste చేయడం యెందుకు? మీకు చేతనైతే చేయవచ్చు. తమరు పంపించినటువంటి, తదితరులు పెట్టుకొనే అర్జీలు applications కట్టలు కట్టలుగావస్తే, వాటికి acknowledgment లేకుండా పోలేదు. నేను మనవిచేసేది వీలున్నంత వరకు acknowledgment యిస్తారు. ఆవిధంగా వారుచేస్తే, వెంటనే మీరు యీ correspondence క్రింద యెంతో postage అంతా తగలబెడుతున్నారే అని అంటారు. మంచికవర్లు వుపయోగిస్తే పేరాఫెన్ కవర్లు యెందుకు? అని అంటారు. మంచి కాగితము యెందుకు? అని అడుగుతారు. మంచి పేపరుమీద వ్రాసిపంపుతే, అది పదికాలాలపాటు నిలిచి, దానివల్ల ముద్రుందు, అది గవర్నమెంటువారు వ్రాసినది కాబట్టి, కొంత హక్కు యేర్పడుతుంది. కాబట్టి యిందుకు వారు వుపయోగించవలసి వస్తోందని చెప్పవలసి ఉన్నది.

Sri R. SIDDANNA GOWD.— ఆఫీసులకువెళ్లే రైతులను గౌరవంగా చూడటం లేదు.

The Hon. Sri T. VISWANATHAM:— వీలున్నంతవరకు, తాలూకా కచ్చేరీలలోను, Magistrate Courts, Munsif Courts లోను, తదితర offices లోను, రైతులకే కాదు, మిగిలినవారు యెవ్వరైతో ఆ పనులకు వెళ్లుతారో వారందరకూ seating accommoda-

Sri T. Viswanatham] [11th March 1954

tion యివ్వడం కాబట్టి ఆ విధంగాచేసే యేర్పాట్లు, యీ సంవత్సరం లోపుగానే **1954-55** మార్చి లోపల సిద్ధన్న గౌడుగారు సూచివచ్చి, తప్పకుండా వారు మంచిపని చేశారని, తిరిగి యీ అసెంబ్లీలోనే వారు speech యిస్తారు. అప్పుడు మీరూ మాలోవుంటారని అనుకొంటు న్నాను. మిగిలిన విషయాలను గురించి నేను యేమీ ప్రత్యేకంగా చెప్ప లేదంటే, దానికి కారణము, వాటిని గురించి ప్రశ్నోత్తర కాలంలో చాల కాలంపాటు సుదీర్ఘమైన చర్చలు జరపటం జరిగింది. బంజరు భూములను గురించి, తిరుపతిలో విశ్వవిద్యాలయ స్థాపనగురించి యిప్పటికే యిక్కడ మనం, ప్రభుత్వపక్షంవారు, ప్రతిపక్షంవారు, వుపన్యాసములుచేసి వున్నాము. ఇంకా అవుతూనే వున్నాయి. తిరిగి వాటినిగురించి చెప్పమంటే మరొకసారి చర్చించటం తప్ప వేరొక వుపయోగంలేదు. శృతికి తగి నట్లుగా జవాబులనుకూడా వుపన్యాసాలుగానే budget debate లో కారణం లేకుండా సాగిస్తున్నాము. ఈ విషయాల్లో దాచుకొన్నది యేమీ లేదు.

తిరుపతిలో విశ్వవిద్యాలయం యేర్పాటు చేయటంలో యే ప్రత్యేక ప్రాంతంపట్ల అభిమానంతో ప్రభుత్వము వ్యవహరించడములేదని సభవారికి గట్టిగా చెప్పుతున్నాను. ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి ప్రయత్నించడము అనేది అనుమానించదగ్గ పనికాదు. రాయలసీమ కాలేజీలను తిరుపతి విశ్వవిద్యాలయములో affiliate చేసి, ఆ విశ్వ విద్యాలయమును Residential University గా చేయడమా అనే విషయం కొందరిని సంతృప్తిపర్చడం కోసము చేసేరంటే, అది సత్య దూరము. అది experts' opinion పైన వుంటుంది. అందులో యేమీ తప్పులేదు. ఆ experts ను మేము యేమీ కోరలేదు. ఈ సందర్భంలో ఆంధ్రవిశ్వకళా పరిషత్తు Vice-Chancellor యొక్క సహాయమును, రంగనాధ రామారావుగారి సలహాను కోరివున్నాము. కాని "కాశీకివెళ్లినా రామా, అంటే వెళ్లలేదు రామా" అన్నట్లుగా చేయడం కాదు. గాబు గభాలున తీశివేస్తే నీరు ప్రవహించినమోస్తరుగా యెవరు తొందరపడి విమర్శలుచేసినా జరిగే విషయంకాదు అందుచేత యావన్మందీ సహాయంపడాలని కోరుతున్నాను. అందులోవుండే technical **implications** కూడా వారు శ్రద్ధతో ఆలోచించిన తరువాతే, మేము

వారుచెప్పిన ప్రకారము యీ వ్యవహారం నడిపిస్తాము. ఈ Government, కావలసిన డబ్బు యెక్కడో అక్కడ ఒకచోట నుంచి డబ్బు తెచ్చి యీ రెండు విశ్వవిద్యాలయములనూ అభివృద్ధి పరుస్తారని నమ్మి చెప్తున్నాను. ఒకమిత్రుడు ప్రభుత్వం యింతగా విశ్వవిద్యాలయమునకు అప్పుచేస్తున్నదని పల్లెటూళ్లకు యేమీ చేయటం లేదని అంటున్నారు. ఈ విషయంలో మాకు ప్రాంతీయాభిమానాలేమీ లేదని నేను చెబుతున్న మాట మీరు నమ్మాలని కోరుతున్నాను. విశ్వవిద్యాలయం ప్రారంభించడమనేది ప్రాంతీయాభిమానాలకు సంబంధించిన విషయంకాదు. ఒక కోటి రూపాయలు యెవ్వరికోసం ఖర్చు పెడుతున్నాం? అక్కడ ఖర్చుఅయ్యే ఒకకోటి రూపాయలు కేవలమూ బస్తీలలో వుండే ప్రజలకోసమేకాదని గుర్తించాలి.

ఇక irrigation, electricity works క్రింద కేంద్ర ప్రభుత్వము యిచ్చే అయిదుకోట్ల రూపాయలూ scarcity areas లో ఖర్చుచేస్తున్నా, రెండుకోట్ల రూపాయలు minor irrigation పనులకు చేస్తున్నా, అవిరెండూ గ్రామస్థులకొరకే జరుగుతున్నవి. అందుచేత అందరూకూడా గ్రామాలను neglect చేస్తున్నామనడం సబబుకాదు. ఈ ప్రణాళికలమీద రెండేండ్లలో పధ్నాలుగుకోట్ల రూపాయలు ఖర్చుచేయడానికి సిద్ధంగావున్నా, అందునిమిత్తం మొత్తంమీద 50, 30 లక్షల రూపాయలు ఖర్చుఅవుతోందనే తప్ప, అంతకన్న హెచ్చుగా ఖర్చువుండదని చెప్పడం యేలాగున వుందంటే, "పేల గింజను పెద్దదిగా చేయడము" కేవలం వైషమ్య భావమును తెలియజేస్తున్నదని, అందువల్ల అటువంటి అభిప్రాయమును పెట్టుకోవద్దని నేను కోరుతున్నాను.

కొంతమంది సభ్యులు పక్షపాతబుద్ధితో యీ projects నుమేము నిర్ణయించామని అన్నారు. ఇది ప్రాంతీయ వ్యవహారాలతో కూడుకొని వున్నదని యెవ్వరూ అనుకోనవసరములేదు. మా మనస్సులలో అటువంటి వుద్దేశ్యములు లేవు. అటువంటి బేధబుద్ధితో మేము చర్చ ప్రారంభింపలేదు. మేము యీ మాట చెప్పినప్పుడు మీరు విశ్వసిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు యీ building ను చూచి, composition వ్రాయమంటే, 140 మంది 140 essays వ్రాయవచ్చు. ఈ

Sri T. Viswanatham] [11th March 1954

architecture ను గురించి, 140 మందికి 140 ఉద్దేశ్యములువుంటాయి. 140 మంది కవులుగా రచించవచ్చు, వాదించవచ్చు, కట్టించవచ్చు. సత్సంకల్పంవుంటే, అసలువస్తువు మారదు. నూరు వచనాలు చెప్పినా, అసలువస్తువు మారదు. ప్రాంతీయ దురభిమానముగాని, అభిమానం గాని వస్తే, దానిలో యేమీలేదు. మేము మంత్రి position లో కూర్చున్నాంగాని, అందుచేత అటువంటివుద్దేశ్యము లేదని, యిక్కడ వుండతగదని నేను మిత్రులకు సవినయంగా తెలియజేస్తున్నాను.

ఆంధ్రరాష్ట్రం అందరికష్టంపైన వచ్చింది. అందుచేత యీ ఆంధ్రరాష్ట్రం యేపార్టీవారి సొత్తుకాదు. ప్రభుత్వములో వున్నాము కాబట్టి యిది మాసొత్తుఅని అనుకోవడంలేదు. కొంతకాలంపాటు కొన్ని అసౌకర్యాలకు మనం సర్దుకుపోవాలి. పరస్పర సహకారభావంతో మనం వ్యవహరించాలి. మన అందరి సహకారమును, సహాయమును కేంద్రీకరించి, మనం యావన్మంది నడచినట్లయితే, మనరాష్ట్రం, మనం పురోగమిస్తాము. కాని, మనలోమనం ఒకరినొకరు నేరారోపణలు విమర్శలు చేసుకొన్నట్లయితే, మనకు నష్టంవస్తుంది కాబట్టి ఆ విధంగా పరస్పరారోపణలకు స్వస్తిచెప్పవలెనని కోరుతున్నాను. పత్రికలలో యింతా పడుతుంది. పై రాష్ట్రాలవారు యిది చదువుకొని పరిహసిస్తారు. ఎల్లప్పుడూ మనం విభేదాలనుగురించే మాట్లాడుతూవుంటే, వారు కేవలం పోట్లాడుతున్నామనుకుంటారు ఎవరెవరికై మన ఆంధ్రరాష్ట్రం సిద్ధంగావున్నదో, అట్టి యావన్మంది యిక్కడ బేదాభిప్రాయములను మాని, యెటువంటి వ్యవహారాన్నైనా సుహృద్భావంతో పరిష్కరించుకొని, వారిలోవారు పరస్పర సహాయము చేసుకొంటూ వుండాలి. ఎవరు యెవ్వరి సహాయంతోవున్నా, యితరులకు, దేశంఅంతటికీ, ఆంధ్ర రాష్ట్రంలో 140 మంది శాసనసభ్యులు ఒకటి అని వారికి కనిపించాలి. లేక 140 మంది శాసనసభ్యులు పార్టీవిభేదాలతో భాగవిభాగాలై, ఖండ ఖండాలుగా, చిన్నాభిన్నంగా కనుపించినట్లయితే, మన ఆంధ్ర రాష్ట్రం ముందుకువెళ్ళదని నేను చెప్పనవసరంలేదు. దేశంలో రాజకీయ రంగంలో మనమందరము యెన్నోత్యాగాలు చేసినవారమే. దేశంయొక్క, ప్రజలయొక్క అభివృద్ధిని నిజంగా కోరినట్లయితే, మనయొక్క వ్యవహారములను సహనంతో పరిష్కరించుకోవటము మంచిది.

ఇకపైనన్నా నిశితవిమర్శనలు చేసుకోకుండా, జీవితంయొక్క అన్ని శాఖలలోకూడాకూడా సహకరించవలెనని నేను ప్రార్థిస్తున్నాను.

The Hon. Sri T. PRAKASAM: ఆర్థికమంత్రి విశ్వనాథంగారు అన్ని విషయాలూకూడా చెప్పారు. నేను చెప్పదలచిన అంశాలమీద కూడ సంజాయిషీలు తెప్పించుకొని వాటిమీదకూడా చెప్పారు. అయినప్పటికి నేను కొన్ని సంగతులు ఈ నాగిరెడ్డిగారి ఉపన్యాసం అయిన తరవాత చెప్పవలసి ఉంది. కాబట్టి దానికి అనుమతి ఇవ్వవలసిందని చెప్పాను. అనేక విధాలుగా టార్చరున్ను జరుగుతున్నాయని, ఆడవాళ్లను, మగవాళ్ళనుకూడా హింస పెడుతున్నారని చెప్పితే మాట్లాడుతున్నవారికి అక్కెంవెళ్లి ఇది నిజంకాదని చెపితే ఈ చర్చ ఇక్కడ పూర్తికాదు. అందుచేత వాళ్లు మాట్లాడిన తరవాత నేను లేచి కొంచం చివర చెప్పవలసిన రెండు మాటలూ చెప్పవచ్చని ఊరుకున్నాను. అన్ని విషయాలూ కూడా విశ్వనాథంగారు చెప్పారు. నేను ఇదివరకు చేసిన అప్పీలే ఆయన కూడ చేశారు. ఈ సభలో నరసాపురం మార్టేరు వైపుకు నేను వెళ్లినప్పుడు నాకు ఏవో కొన్ని సంగతులు స్వయంగా చెప్పారని ఈవేళ కాకుండా ఇదివరకుకూడా ఈ నాగిరెడ్డిగారు చెపుతూ వచ్చారు. ఎప్పుడూకూడా నేను మాట్లాడలేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అంతను ఒకసారిచూచి రావాలని పోయాను. ఎక్కడాకూడా నేను public meeting పెట్టుకోలేదు. నేను చెప్పవలసిన మాటలు చెప్పడానికి అవకాశం కల్పించుకొని అప్పుడు మార్టేరు దగ్గరకు వచ్చినప్పుడు వీరూ వారూ కూడా కొన్ని సంగతులు చెప్పారు. అవన్నీ విన్నాను. తరవాత చేయవలసిన దాన్నిగురించి అక్కడ కలెకరు డి. ఎస్. పి ని పిలచి కూర్చోబెట్టి మాట్లాడినమీదట వాళ్లకు ఎలా సంజాయిషీ ఇవ్వవలసి ఉందో ఇచ్చాను. నేను మీటింగ్‌లో ప్రత్యేకంగా మాట్లాడుతుంటే వీళ్లలో కొంతమందివచ్చి ఈ విషయం ఎంతో విపరీతంగా ఉన్నట్లు చెప్పారు. వాళ్లకు నేను జవాబు చెప్పవలసి వచ్చింది. నేను Chief Minister గా ఈ రాష్ట్రంలోఉన్నప్పుడు, నాకు దిక్కు లేకుండా ఉందని చెప్పి నాముందుకు వచ్చినప్పుడు నేను మామూలుగా చెప్పవలసిన మాటలు చెప్పాను. అప్పుడు చెప్పాను, ఇప్పుడు చెపుతున్నాను. ఇక ముందుకూడా చెపుతూతాను. ఏ మనిషి

నైనా సరే ఇంకో మనిషి వచ్చి పట్టుకొని కృగంతీసి, క్రిందపడేసి. గొంతుకమీద కూర్చుంటానంటే నీశక్తి ఉండా లేదా? నీమీద దౌర్జన్యం చేసిన వాడిని ఎదుర్కోడానికి నీకు జన్మహక్కు ఉందికదా అనిచెప్పాను. మీరు అనుకునే పద్ధతిలోనే నేనూ మాట్లాడాను. ఏ పూటకు ఆపూట, ఏ గంటకు, ఆగంట వార్తలు మాకు తెలుస్తున్నాయి.

Sri T. NAGI REDDI:— కలెక్టరు చెప్పినదాన్ని కొంచం అయినా ఆచరణలో పెట్టకుండా యజమానులు కార్మికులమీద పెట్టిన నిర్బంధాలను మానుకొని ఆ కలెక్టరు ఆర్డరును ఆచరణలో పెట్టమని మీరు చెప్పారా?

The Hon. Sri T. PRAKASAM:— నేను కాదుకదా నన్ను పుట్టించిన దేవుడుకూడా దీనికి జవాబు చెప్పలేడు. ఈయనగారు అసలు ఇప్పుడు గవర్నమెంట్ జరగకుండా చేయడానికి ఇక్కడ కూర్చున్నప్పుడు ఇక్కడ జవాబు చెప్పడానికి ఎవరికి వీలౌతుంది? అక్కడ జరిగిన సంగతంతాకూడా చెప్తాను. మీరంతా వినండి. ప్రతినిమిషం ఏమి జరుగుతున్నది నేను చూస్తున్నాను. కొట్టక్కరలేదు, తిట్టక్కరలేదు. మాటకుమాట తీస్కొనే వాడు ఒక్కడు ఉంటే, అటువంటి పరిస్థితుల్లోకి వస్తుంది. ఇంత దూరం చెప్పవలసిన కారణం ఏమిటంటే నిన్న నాగిరెడ్డిగారు లేచి చెప్పారు.

Sri. T. NAGI REDDI:—అది ఆంధ్రపత్రికలోకూడా పడిందే.

The Hon. SriT. PRAKASAM:—ఆంధ్రపత్రికలో పడింది, ఆంధ్రప్రభలో పడింది. విశాలాంధ్రలో పడలేదు. మీరు స్పీకరుగా ఉండే టైములో ఇటువంటి సంగతులు రావలసిందికాదు. పరిస్థితులు ఇప్పుడు ఏస్థితికి వచ్చాయో మనవిచేస్తున్నాను. ఆఖరికి ఎవరు తప్పుచేసినా ఎవరు నేరంచేసినా అన్నీకూడా కనిపెట్టి వాటిని నివారణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని నేను ఒప్పుకుంటాను. ఆ జవాబుదారీమీద నేను బైటకుపోయి ఇవతలకు వచ్చినప్పుడు చేస్తుంటాను. మీరు చెప్పిన చరిత్ర అంతాకూడా చూచి ఏ విధంగా ప్రజలు ఉన్నారనే సంగతిమీద నేను ఆలోచించుకుంటే ఈయనచెప్పిన కొన్ని పరిస్థితులు కొన్ని ప్రాంతా

లలో ఉన్నాయి. Bus owners కు, కార్మికులకు మధ్య తగాదాలు వస్తే, పాలకొల్లునుంచి మార్టేరుకు వస్తున్న bus అనుకుంటాను, ఆ బస్ తోలుతున్న డ్రైవరు ముఖంమీద ఆసిడ్ బాటిల్ కొడితే ఆ డ్రైవరుకి రెండు కళ్ళూ పోయాయి. ఇది ఎప్పుడు ఎవరు చేశారనేది విచారణ జరుగుతోంది. నేను ఇది వదలిపెట్టేవాడిని కాదు. ఇటువంటి కష్టాలు ఎవరికి వచ్చినా విడిచిపెట్టేవాళ్లం కాదు.

నేను బెజవాడ పోతూవుంటే వినుకొండలో ఒకమనిషిమీద చెప్పులు విసిరికొట్టినట్లు నాకు సమాచారం వచ్చినది. ఒక కాఫీ హోటలు దగ్గర మేము ఆగగా ఆ సంగతి తీసుకువచ్చిన వారిని ఒక కాగితం వ్రాసి యివ్వమన్నాను. ఆకాగితం ఆయన ఇచ్చేలోగా మాకారు ముందుకు సాగిపోయింది. అప్పుడు నేనొక చీటీవ్రాసి నాతోవున్న కలెక్టరుకిచ్చి ఆ రిపోర్టుమీద విచారణచేసి పంపించమని చెప్పాను. రిపోర్టు నాకు నిన్ననే వచ్చింది. నేను వూరుకునేవాణ్ణికాను. నేను డ్యూటీలో వున్నంతవరకు మీరు, వారు అనే భేదములేకుండా చూస్తాను.

అధ్యక్షా, నాకు సంతోషకరమైన విషయం ఏమంటే మనం బ్రహ్మాండంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకుని మంత్రివర్గాన్ని అసెంబ్లీని ఏర్పాటు చేసుకుని అనేక తగవులతో, భేదాభిప్రాయాలతో దానిని నడుపుతూవుంటే మీరు చాలా చాకచక్యంతో ఈ వ్యవహారాన్ని నడుపుకుంటూ వస్తున్నారని దానికి, నా ధన్యవాదాలు ఇదివరకే సమర్పించుకున్నాను. అటువంటి సంతోష సమయంలో మేమంతా పనిచేస్తూవుంటే నిన్నటిదినం వచ్చిన వ్యవహారాన్ని మీరు చాలా జాగ్రత్తగా పూర్తి చేశారు. నాగిరెడ్డిగారుకూడా ఎట్లాగోపూర్తిచేశారు. నిన్నటికి విపరీతమైన పరిస్థితులు రాకుండా మీరు పరిష్కారం చేశారు. ఈపరిపాలనాభారంతో కూడుకున్న నావను కమ్యూనిస్టులు అందరుకూడా నడపాలి. మీరు అనవసరంగా తీవ్రంగా వాదోపవాదాలు చేసినంతమాత్రంచేత నేనేమీ తలక్రిందులయ్యేవాణ్ణికాదు, (నవ్వు). అవన్నీ తాత్కాలికంగా వస్తాయి, పోతాయి. ఏపార్టీ వాళ్లు కానివ్వండి. అందరూకూడా బహుజాగ్రత్తగా పనిచేసుకుని దానిని నడుపుకుని వచ్చారు. కాబట్టి నాకు చాలా సంతోషం అయింది. ఈ బడ్జెట్ సందర్భంలో రెండు మాటలు చెప్పాలని వచ్చాను. కళ్ళుపోయినవాడి విషయంలోగాని ఇతర కష్టాలు వచ్చినవాళ్ల

COPIES OF GOVERNMENT ORDERS TO BE PLACED ON THE TABLE OF THE HOUSE.

[*VIDE* ANSWER TO THE STARRED QUESTION NO. 279 PUT BY SRI KOLLA VENKAYYA, AT THE MEETING OF THE ASSEMBLY HELD ON 11-3-54]

I

GOVERNMENT OF MADRAS.

G. O. No. 615. Revenue, dated 28th February 1953.

[Land-Grant to political sufferers—Revised instructions—Certain points—Clarified.]

Order—No. 615, Revenue, dated 28th February 1953.

With reference to paragraph 1 (i) of the Government Memorandum No. 21923-F/53-16. Revenue, dated 16th June 1952, certain parties have requested clarification of some points which are set out hereunder.

2. The Government have examined the points and pass the following orders :—

(i) Assignment in which possession of land has been given and patta issued.—These assignments will stand subject to powers of revision under B. S. O. 15—18.

(ii) Assignment in which posssession has been given but patta has not been issued.—These are treated as pending cases and the provisional assignments are subject to cancellation under the present policy relating to political sufferers' applications for assignment of land.

(iii) Assignments in which patta has been given but possession has not been given.—The Government leave it to the assignee to obtain possession of the land where any other is in unauthorized possession.

These assignments are also subject to the power of revision under B. S. O. 15—18.

(iv) Temporary Assignments with possession where no permanent assignment has been made and no patta issued:—These are treated as pending cases and the provisional assignments are subject to cancellation under the present policy,

(v) Cases in which official enquiries have been completed but no orders have been passed.—These are, of course, pending cases and will be dealt with according to the revised policy.

3. The Government have decided that all valuable lands should be sold in public auction or assigned on collection of market value whichever is advantageous to the Government: The fact that some political sufferers have already obtained land without paying market value according to the old policy cannot be any ground for not enforcing the new policy. Collectors have been given powers to assign valuable lands other than those in the proximity of towns to landless poor persons by private sale on collection of market value. These orders apply to the assignment of all valuable lands, whoever the applicant may be, and no distinction has been made on the ground of what class the applicants belong to.

(By order of the Governor)

S. K. CHETTUR,
Secretary to Government.
